సంపుటి : 78 సంచిక : 22 పుటలు : 52

జాగృతి

కలి 5127 - శ్రీ విశ్వావసు ఫాల్గుణ బహుళ ద్వాదశి
16-22 మార్చి 2026
వెల : ₹20/-

అనంత సింధువులో మరో బిందువు 24లో..

శ్రీ పరాభవ నామ సంవత్సర రాశిఫలాలు 46లో..

ఆ క'వన'నాలలో కనిపించేది మా జీ'వన'మే! 26లో..

కష్టాల కౌమారం, స్వేచ్ఛకై సమరం

ఉగాది ప్రత్యేక సంచిక

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

Golden Mukha Kamala
Donated by Sri Krishna Devaraya
Hampi Raja Gopuram
16 Carners
Sri Vidyaranya Swamyji Blessing to
Harihara Bukkarayalu (1336)
SRI ADI SHANKARACHARYA
SRI BHUVANESHWARI DEVI
SALIGRAMAS
SRI CHAKRA
SRI VIRUPAKSHA SWAMY (SWAYAMBHU). HAMPI
SRI VIDYARANYA SWAMYJI PADUKA


హిందూ బంధువులకు...
శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది మరియు శ్రీరామనవమి
శుభాకాంక్షలు
A. NARASIMHA REDDY
Chairman Bar Council of Telangana.
Adviser, Telangana BJP State Law & Legal Affairs Committee,

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

కాలమనే మహావృక్షం వత్సరమనే మరో ఒక ఆకు రాల్చింది. ఇంకో చిగురాకు విచ్చుకుంటోంది. ఆరు పదుల తెలుగు వత్సర చక్రంలోని శ్రీ విశ్వావసు సెలవు తీసుకుంటుండగా, శ్రీ పరాభవ నామ సంవత్సరం నలభయ్యవదిగా కొలువు తీరుతోంది. కాలపురుషుడు తన పని తాను చేసుకుంటూ పోతాడు. 'కంటికి కనిపించని కాలస్వరూపం తానే ('కాలం కాలయితా మహం) అన్నాడు గీతాచార్యుడు. 'కలయతి ఇతి కాలః'... అని నిఘంటు అర్థం. అన్నింటిని తనలో లీనం చేసుకొనేది కాలం. అది ఎవరి కోసం ఆగక అనంతంగా సాగుతూనే ఉంటుంది. కాలచక్రం నేటి నుంచి రేపటిలోకి దూసుకు పోతూంటుంది. సంవత్సరాల లెక్కింపులో అంకెలు మారుతూనే ఏటా ఉగాది తళుక్కుమంటూనే ఉంటుంది. అదే సమయంలో మనిషి రేపటి నుంచి కొత్తదనాన్ని ఆశిస్తాడు. 'రేపు' అనే మాటలో ఏదో అపూర్వశక్తి దాగి ఉంది. ఎంతటి విషాదంలో ఉన్న వారికైనా, అది మిణుకుమిణుకుమనే దీపంలా గోచరిస్తుంటుంది. మనిషిని ముందుకు నడిపే శక్తి 'రేపు, కొత్త' అనే వాటికే ఉంది. అలాంటప్పుడు రాబోయే 'రేపు'ను ఎంత పదిలంగా చూచుకోవాలి? కాలాన్ని ఎంత సద్వినియోగం చేసుకోవాలి? వేగంగా సాగిపోయే కాలంలో ప్రతి క్షణం అమూల్య సంపదే. ఒక ఆలోచన జీవితాన్ని మారుస్తుందన్నట్లు ఒక క్షణం ఎన్ని పరిణామాలకైనా దారితీయవచ్చు. ప్రతి క్షణాన్ని అమూల్య సంపదగా వాడాలి. కాలం వ్యర్థమైతే అమూల్య సంపద చేజారక తప్పదు. ఉదాహరణకు, ఒక ప్రాజెక్టు ప్రారంభ అంచనా వ్యయం.. ప్రణాళికరహితం, నిర్లిప్తత, నిర్లక్ష్యం కారణంగా ఏళ్లు పైబడిన కొద్దీ ఎన్నో రెట్లు పెరగవచ్చు. ఇది కాలహరణంతో పాటు ఆర్థిక భారానికి దారితీస్తుంది.

'బుద్ధిః నవ నవోన్మేషశాలినీ ప్రతిభా' అన్నట్లు.... ప్రతి క్షణం కొత్తగా ఆలోచించడం, విలక్షణత ప్రదర్శన ప్రతిభావంతుల లక్షణం. పాత రాతి యుగం నుంచి బయలుదేరిన మనిషి ఇతర గ్రహాలలో విహరించడం కొత్తదనం కోసం

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు ఫాల్గుణ బహుళ ద్వాదశి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

కష్టాల కొమారం, స్వేచ్ఛకై సమరం

ధారావాహిక నవల

27 **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

20లో

జాగృతి పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు శ్రేయోభిలాషులకు **ఉగాది** శుభాకాంక్షలు

జాగృతి

సంపాదకీయం

తపించిన మానవ మేధాశక్తి ఫలితమే కదా? ఆ మేధాశక్తి సామాజిక సమరసత విషయంలోనూ కొనసాగాలి. ప్రగతితో పాటు సమతా భావనా పెరగాలి. అది అన్ని వర్గాల బాధ్యత కావాలి. 'ఒక్కని కోసం అందరు కలసి.. అందరి కోసం ఒక్కడు నిలిచి...' అన్నట్లు సర్వులకూ మేలు కలిగేలా ప్రవర్తిల్లినప్పుడే నిజమైన నిత్యపండుగ అనే భావన కలగాలి. అలాంటి వాతావరణం పరిఢవిల్లాలి. సింహావలోకనం చేసుకుంటే, మన పూర్వులు దానినే పాటించారని తెలుస్తోంది. భౌతికసుఖాలకు అంత (ఏ మాత్రం)

ఉగాది ఊసులు

ప్రాధాన్యం ఇచ్చినట్లు కనబడదు. ధర్మబద్ధమైన నడవడిని, సంతృప్తితో కూడిన జీవన సరళిని ఉన్నతమైనవిగా భావించారు. కాలానుగుణంగా జీవన విధానంలో భౌతికమైన ఎన్నో సౌలభ్యాలు లభిస్తున్నాయి. వసతులు, వనరులూ పెరుగుతున్నాయి. సాంకేతికత ఇబ్బడిముబ్బడిగా అందుబాటులోకి వచ్చింది. ఈ పరిణామం అభినందనీయం, హర్షణీయం. అయితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వికసిస్తున్న కొద్దీ దానవతత్వం పెరుగుతూ, మానవత్వం మటు మాయమవుతోంది. సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ శీలహననానికి పాల్పడుతున్నారు.

'సమాజంలో శాంతి నిండాలి. అందరూ సుఖంగా ఉండాలి. ఏ ఒక్కడూ దుఃఖించకూడదు' అనే సనాతన ధర్మ ఆకాంక్ష సాకారం కావడానికి చిత్తశుద్ధి, కార్యదీక్ష, దృఢనిశ్చయం కావాలి. అనుపభజ్ఞుల సలహాలు, త్యాగబుద్ధితో నిష్కామకర్మగా పనిచేసే అనుయాయులు, అనుచరులు అవసరం. 'సొంతలాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడాలి' అనే భావన పెరిగి, అలాంటి సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి. అందుకు ముందుకు నడిపించే నాయకత్వాన్ని ఎంచుకొని, బలపరచాలి. వర్తమానంలో ఆ పరిస్థితి ఉందా? అని ప్రశ్నించుకుంటే... చట్టసభల్లోని ప్రజా ప్రతినిధులు, రాజకీయనేతలు, జాతికి మార్గదర్శనం చేస్తూ హిందూమతానికి, సంస్కృతీ సంప్రదాయాలకు కాపు కాయవలసిన వారే వ్యక్తిత్వ హననంతో, మతవివాద వాదప్రతివాదాలతో ప్రజను గందరగోళ పరచడం శోచనీయం. వీటి వల్ల కలిగే ప్రయోజనం మాటెలావున్నా కలివిడిగా మనుగడ సాగిస్తున్న జనం మధ్య అంతరాలు పెరిగే ప్రమాదం లేకపోలేదు.

ఇక, వీడ్కోలు తీసుకుంటున్న శ్రీ విశ్వావసు అన్ని రంగాల్లో ఆశాజనక ఫలితాలను ఇచ్చిందనే చెప్పాలి. విశ్వావసు అంటే ధనం సమృద్ధిగా లభించడమని శాస్త్రకారుల మాట చాలా వరకు నిజమైంది. దేశం ఆర్థిక పరంగా బలం పుంజుకొంటూ అంతర్జాతీయంగా మూడవశక్తిగా పురోగమిస్తూ, సాంకేతికంగా ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్-ఏఐ)ను అందుకు ఉదాహరణంగా చెప్పవచ్చు. జాతీయ నాయకత్వం అనుసరించిన ప్రణాళికాబద్ధ సమయపాలన ఈ పురోగమనానికి కారణంగా భావించాలి. వాకిట నిలిచిన కొత్త సంవత్సరం (శ్రీ పరాభవ) పేరును బట్టి ఓటములు ఎదురవుతాయని పంచాంగకర్తలు అభిప్రాయపడుతున్నా, ఆ పేరుకు అతీతంగా దేశానికి సర్వ శ్రేయస్సును ప్రసాదిస్తుందని, 'సత్పురుషుల వర్తనం వసంతంలా శోభిస్తుంది' అన్న ఆచార్యత్రయం అభిభాషణ నిత్యసత్యం కావాలని అభిలషిద్దాం. ★

32లో

కథ

డిటెక్టివ్ వెంకాయమ్మ @ డిజిటల్ అరెస్ట్ ..

- విజయార్కె



అదిగో కందకుర్తి! (ముఖపత్ర కథనం) - 08
మత స్వేచ్ఛను వెతుక్కుంటూ.. (ముఖపత్ర కథనం) - 12
తల్లి దాస్యంలో ఉంటే.. (ముఖపత్ర కథనం) - 14
పల్లె ఎగరేసిన పతాకం (ముఖపత్ర కథనం) - 16
తెలుగు లిపికి వెలుగునిచ్చిన కాలం (ముఖపత్ర కథనం) - 19
అనంత సింధువులో మరో బిందువు (ప్రత్యేక వ్యాసం) - 24
ఆ క'వన'నాలలో కనిపించేది మా జీ'వన'మే! (ముఖాముఖి) - 26
జానపద రామాయణాలలో చమత్కార బాణాలు (గళమెత్తిన గతం) - 30
సొంతగడ్డపై భారత్ సరికొత్త చరిత్ర! (క్రీడ) - 37
బాలజాగృతి - 42

కష్టాల కౌమారం,

ఇంగ్లిష్ చదువులు, విదేశాలలో విద్య తరువాత పాశ్చాత్య రాజకీయ, ఉదారవాద సిద్ధాంతాల ఆధారంగా భారతదేశ పరాధీనతను అర్థం చేసుకున్నవారు కనిపిస్తారు. వీరితో పాటు భారతీయ పురాణాలు, ఆర్ష విజ్ఞానం, గత చరిత్ర ఇచ్చిన ఉత్తేజాల కారణంగా ఈ నేలను ప్రేమిస్తూ స్వేచ్ఛ కోసం తపించిన వారు కూడా కనిపిస్తారు. ఇద్దరి లక్ష్యం ఒకటే. దేశాన్ని పరాయి పాలన నుంచి విముక్తం చేయడమే.

కేశవరావ్ రెండో తరహాకు చెందినవారని చెప్పుకోవచ్చు. ఆయన ఏ దేశాలకు వెళ్లకుండానే, పైతరగతులలో కూర్చొనక ముందే స్వేచ్ఛా ప్రియ త్వాన్ని పుణికి పుచ్చుకున్నారు. కేశవరావ్‌లో ఎనిమిదో ఏటనే (ఆయన ఏప్రిల్ 1, 1889న పుట్టారు) ఇలాంటి లక్షణం కనిపిస్తుంది. స్వాతంత్ర్య భావాలు అంకురిస్తున్న లక్షణాలు వేరుగా ఉంటాయి. ఆ కాలంలో జన్మించిన వారి లక్షణాలు కూడా భిన్నంగా ఉంటాయి. భారతదేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తం చేయాలన్న ఆకాంక్ష అంకురించినప్పుడు, అందుకు ఉద్యుక్తులైన వారంతా సాధారణ భారతీయులు. వారి పేదరికం వారిని అలాంటి మహోన్నత దీక్ష నుంచి వైదొలగేటట్టు చేయలేక పోయింది. భారత స్వరాజ్య సమర సారథులు ఎక్కువ మంది సాధారణ లేదా నిరుపేద భారతీయులు. అలాంటి కుటుంబాలలో హెడ్గెవార్ కుటుంబం ఒకటి. ఇందూరు జిల్లా, కందకుర్తి నుంచి వీరి పూర్వీకుడు నరహరశాస్త్రి నాగ్‌పూర్ సంస్థానానికి వలస వచ్చారు. కానీ 1853లో ఈ సంస్థానం కూడా ఈస్టిండియా కంపెనీ వశమైన తరువాత, నాగ్‌పూర్‌ను ప్లేగ్ తుడిచిపెట్టిన తరువాత హెడ్గేవార్ కుటుంబ పరిస్థితి దిగజారిపోయింది. కేశవరావ్ హెడ్గెవార్ తండ్రి బలీరాంపంత్, తల్లి రేవతీబాయి ఒకే రోజు ప్లేగు వ్యాధికి బలయ్యారు. తరువాత కేశవరావ్ అన్న మహాదేవశాస్త్రి సంరక్షణలో ఉన్నారు. కానీ అది ఆయనకు పెద్ద చేదు జ్ఞాపకంగానే ఉండి పోయింది. ఆ పరిస్థితిలో, కౌమార్యంలో కూడా దేశం పట్ల తనకున్న బాధ్యతను కేశవరావ్ నిరంతరం గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. కేశవరావ్ బాల్యానికి రెండే కోణాలు– ఒకటి దారిద్ర్యం. రెండు దేశ కాల పరిస్థితులకు స్పందించడం.

తొలి నిరసన

జూన్ 22, 1897వ సంవత్సరంలో విక్టోరియా మహారాణి పాలన వజ్రోత్సవాలు నిర్వహించారు. అంటే సింహాసనం అధిష్ఠించి అరవయ్యేళ్లు అయిన సందర్భం. ఇంగ్లండ్‌కు వలస రాజ్యమే కాబట్టి ఇక్కడ కూడా అట్టహాసంగా ఉత్సవాలు ఏర్పాటు చేశారు. పేదలకి అన్నదానం చేశారు. పాఠశాల పిల్లలకు తాయిలాలు పంచారు. నాగ్‌పూర్‌లోని నీల్‌సిటీ పాఠశాలలో చదువుకునేవారు కేశవరావ్. అక్కడ కూడా మిఠాయిలు పంచారు. ఉత్సవం ముగిశాక కేశవరావ్ ఇంటికి వచ్చారు. ముఖమంతా విచారం. పెద్దన్నయ్య మహాదేవశాస్త్రి అడిగాడు, 'నీకు మిఠాయిలు రాలేదా? ముఖం అలా పెట్టుకున్నావ్?' అని. ఎప్పుడూ భయం భయంగా అన్నతో మాట్లాడే కేశవరావ్, 'ఎవరి కోసం ఆ మిఠాయిలు? అసలు విక్టోరియా రాణి వజ్రోత్సవాలు ఇక్కడ ఎందుకు జరపాలి? భోంస్లేల అధికారమంతా లాక్కున్నది ఈ మహారాణీ కాదా!' అని అడిగాడు. పాఠశాలలో ఇచ్చిన మిఠాయిలను విసిరేసిన తరువాత ఇంటికి వచ్చారు. ఇలాంటి మాట ఆయన నోటి నుంచి ఆ వయసులో రావడానికి తగిన నేపథ్యమే ఉంది.

అప్పటికే బాలగంగాధర తిలక్ మరాఠా ప్రజలకు జాతీయత సిద్ధాంత ప్రవక్తలా కనిపిస్తున్నారు. ఆయన పిలుపు మేరకు సామూహిక గణేశ్ ఉత్సవాలు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలు జరుగుతున్నాయి. చిట్నవీస్ పార్క్‌లో జరిగే ఆ కార్యక్రమాలలో జాతీయతను ప్రబోధిస్తూ డాక్టర్ ఖాన్‌ఖోజే, రాంలాల్ వాజపేయి వంటి వారి ఉపన్యాసాలు ప్రతిధ్వనించేవి. దీనికితోడు బాల కేశవరావ్ వక్కింటికి వచ్చే 'కేసరి' (తిలక్ సంపాదత్వంలో వెలువడేది) పత్రిక చదివే అలవాటు చేసుకున్నారు. నాగ్‌పూర్ సంస్థానాధీశుడు రఘూజీ భోంస్లే దుస్థితికి కారణం ఆంగ్లేయులేనని ఆయన విన్నారు. ఈ ఉదంతం కేశవరావ్ భావి చింతనా ధారకు బీజం వలె కనిపిస్తుంది.

ధ్వజం కోసం

బాల కేశవరావ్ నాగ్‌పూర్‌లోనే సీతాబర్డి కోటను చూస్తూ ఉండేవారు. లోగడ దాని బురుజు మీద భారతీయులంతా భగవాధ్వజంగా భావించే కాషాయ పతాకం ఎగురుతూ కనిపించేది. అప్పటికి బ్రిటన్ జాతీయ పతాకం యూనియన్ జాక్ ఎగురుతోంది. తిరిగి ఆ స్థానంలో భగవాధ్వజం ఎగురవేయాలని ఆయన సంకల్పించారు. కోటకు సమీపంలో ఉన్న వర్ఖులవార్ అనే తన ఉపాధ్యాయుడి ఇల్లును అందుకు ఉపయోగించుకోవాలని అనుకున్నారు. వారి తనయుడి సాయంతో రాత్రి వేళ ఆ ఇంటిలో చదువుకోవడానికి అనుమతి పొందారు. తన మిత్రులతో కలసి కోటలోకి సొరంగమార్గం తవ్వడం ఆరంభించారు. కానీ తవ్విన మట్టి, శబ్దాల కారణంగా పిల్లల ఆలోచన ఆ ఉపాధ్యాయుడికి తెలిసిపోయింది. మన పతాకం ఎగరవేయడానికి మార్గం ఇది కాదని ఆయన నచ్చ చెప్పి పంపించేశారు. ఇది మట్టి వాసన వేసే స్వేచ్ఛాకాంక్ష వైపు వేసిన తొలి అడుగుగా భావించవచ్చు.

విస్తరించిన జాతీయ భావన

కేశవరావ్ మనసా వాచా తిలక్ రాజకీయ చింతనను నమ్మారు. అదే బాటలో సాగారు. ఇక, భారత స్వరాజ్య సమరంలో దేశీయమైన చింతనతో సాగి, విజయం సాధించిన తొలి రాజకీయోద్యమం బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమమే. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించినవారు బాలగంగాధర తిలక్. ఇంకా బిపిన్ చంద్రపాల్, లాలా లాజ్‌పతిరాయ్, అరవింద్ ఘోష్, రవీంద్రనాథ్ టాగూర్.. ఎందరో మహనీయులు ఆ ఉద్యమ వేళ భుజం భుజం కలిపి కదిలారు. వీరందరిదీ ప్రధానంగా జాతీయతను ప్రబోధించే తత్వమే. ఆ జాతీయత వేళ్లు మన గతంలోనివి. అక్టోబర్ 16, 1905న విభజనకు వ్యతిరేకంగా బెంగాల్ అంతటా నిరసన దినం పాటించారు. నాగ్‌పూర్‌లో కూడా పాటించారు. అప్పటికే ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర కారణాలతో వచ్చిన బెంగాలీలు కొందరు ఉండేవారు. ప్రభుత్వం చట్టబద్ధంగా చేసిన విన్నపాలను స్వీకరించకుంటే, సాయుధ మార్గంలో అయినా ఉద్యమించాలన్న భావన ఉండేది. ఇలాంటి భావనే కేశవ్‌రావ్ వంటి యువకులలోను రూపుదిద్దుకోవడం ఆరంభించింది. నాగ్‌పూర్‌లోని శుక్రవారం చెరువు అనే ప్రాంతంలోనే ఒక గుట్ట ఉండేది. దానినే

స్వచ్ఛకై సమరం



ఉగాది డాక్టర్ జీ జయంతి

వందేమాతరం ఉద్యమ ప్రణాళికలో భాగంగా స్వదేశీ వస్తువుల గురించి ప్రచారం చేయడానికీ, అందుబాటులోకి తేవడానికీ నాగ్‌పూర్‌లో స్వదేశ్ బాంధవ్ అన్న సంస్థ ఆరంభమైంది. డాక్టర్ ఖాన్‌ఖోజె ప్రోద్బలంతో గణపత్‌రావ్ జోషి, మోరోపంత్ అభ్యంకర్, ఖరే, సప్రే, కేశవ్ హెడ్గేవార్ దీని నిర్వాహకులు.

సీతాబర్డి కోటగా భావించి కేశవరావ్ బృందం భగవాధ్వజాన్ని ఎగరవేయడం ఆరంభించింది.

బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం లేదా వందేమాతరం ఉద్యమం కేవలం రాజకీయోద్యమం కాదు. జాతిని పునర్ నిర్మాణం చేయడం కూడా దాని ఉద్దేశం. జాతీయ కళాశాలలు, విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం వంటి జాతీయత పునాదిగా కలిగిన ప్రణాళిక ఆ ఉద్యమానికి ఉంది. దేశీయ పరిశ్రమల ప్రోత్సాహానికి తిలక్ 'పైసా నిధి' అనే ఉద్యమాన్ని ఆరంభించారు. తన పత్రిక కేసరి ద్వారా దీనిని నిర్వహించారు. కేశవరావ్ నాలుగు అణాలు (అంటే 24 పైసలు) పైసా నిధిని సమర్పించారు. పైసా నిధి ఉద్యమాన్ని భుజాన వేసుకుని తిరిగినవారే డాక్టర్ బాలకృష్ణ శివరాం మూంజే. ఈయన కూడా మహారాష్ట్ర జాతీయవాదే. ఆఫ్రికాలో బోయర్ యుద్ధం ముగిసిన తరువాత స్వదేశానికి తిరిగి వచ్చారు. కటిక పేదరికంలో మగ్గుతున్న కేశవరావ్ నాలుగు అణాలు పైసా నిధికి సమర్పించడం విశేషమే. ఇంటి పరిస్థితులను బట్టి కేశవరావ్ ట్యూషన్స్ చెప్పేవారు.

వందేమాతరం ఉద్యమ ప్రణాళికలో భాగంగా స్వదేశీ వస్తువుల గురించి ప్రచారం చేయడానికీ, అందుబాటులోకి తేవడానికీ నాగ్‌పూర్‌లో స్వదేశ్ బాంధవ్ అన్న సంస్థ ఆరంభమైంది. డాక్టర్ ఖాన్‌ఖోజె ప్రోద్బలంతో గణపత్‌రావ్ జోషి, మోరోపంత్ అభ్యంకర్, ఖరే, సప్రే, కేశవ్ హెడ్గేవార్ దీని నిర్వాహకులు. మహల్ ప్రాంతంలో ఆర్య బాంధవ వాటికా అనే స్వదేశీ వస్తువుల దుకాణం కూడా తెరిచారు. ఇందులో కేశవరావ్ కూర్చునేవారు.

కానీ ఇవన్నీ పెద్దన్నయ్య మహదేవశాస్త్రికి రుచించలేదు. తమ్ముడిని ఆపడానికి గట్టిగానే ప్రయత్నించాడు. ఫలితం–నాగ్‌పూర్‌కు 75 మైళ్ల దూరంలో ఉన్న రామ్‌పాయిలీ అనే చోటికి కేశవరావ్ వెళ్లిపోయారు. అక్కడ కేశవరావ్ పినతండ్రి మోరేశ్వర్ శ్రీధర్ హెడ్గేవార్ ఉండేవారు. ఆయన రెవెన్యూ శాఖ ఉద్యోగి. ఈయనకే ఆబాజీ అనే పేరు కూడా ఉంది. ఇదంతా ఉత్తరప్రత్యుత్తరాలతో జరిగిపోయింది. కానీ ఆబాజీ ప్రభుత్వోద్యోగి అయినా కేశవరావ్‌ను నిరోధించలేదు. పైగా ఠాకూర్, భగురే, డబీర్ వంటి మరికొందరు కూడా కేశవరావ్ అభిప్రాయాలతోనే ఉండేవారు. ఆ సంవత్సరం జరిగిన దసరా వేడుకలను వందేమాతర ఉద్యమ ప్రచారానికి వినియోగించారాయన. ఆ గీతం పాడించి అధికారుల ఆగ్రహానికి కూడా గురయ్యారు. ఫలితం ఆబాజీ ఉద్యోగం పోయింది. మనకి కొంత పాడి ఉంది, దానితోనే బతుకుతానని కేశవరావ్‌కు చెప్పారాయన. కేశవరావ్ తిరిగి నాగ్‌పూర్ చేరుకున్నారు. బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం పట్ల ఆంగ్లేయుల వైఖరి రోజురోజుకూ కఠినంగా మారిపోయింది.

రిస్లే సర్క్యులర్

నీల్‌సిటీ ఉన్నత పాఠశాలలో రిస్లే సర్క్యులర్ సిద్ధంగా ఉంది. సభలు, సమావేశాల నుంచి విద్యార్థులను వేరు చేయడమే దీని ఉద్దేశం. ఆ పాఠశాల కార్యదర్శి విపిన్ కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ ఓక్. వీరితో పాటు ఇతర ఉపాధ్యాయులకు కూడా స్వదేశీ ఉద్యమం పట్ల, వందేమాతరం ఉద్యమం పట్ల సానుభూతి ఉంది. కానీ పైకి అనలేరు. అందుకే ఈ సర్క్యులర్ గురించి విద్యార్థులకు ఎలా చెప్పాలో వారికి అర్థం కాలేదు. దీనికి వ్యతిరేకంగా కూడా కేశవరావ్ విద్యార్థుల చేత నిరసన కార్యక్రమం నిర్వహింప చేశారు. దాదాపు అదే సమయంలో, అంటే 1908లో లోకమాన్య తిలక్ నాగ్‌పూర్ సందర్శించారు. స్కూళ్ల ఇన్‌స్పెక్టర్ నీట్‌సిటీ పాఠశాల తనిఖీ కోసం వచ్చాడు. ఏ తరగతికి వెళ్లినా పిల్లలు వందేమాతరం అంటూ నినదించేవారు. దీని గురించి హిందూ పత్రిక కూడా వార్త వెలువరించింది. అయితే కేశవరావ్‌కు ఆ పాఠశాలను వదలక తప్పలేదు. ఆ స్కూలు నుంచి పంపించివేయడంతో యవత్‌మల్ అనే చోట ఏర్పాటు చేసిన జాతీయ పాఠశాల 'విద్యా గృహ'లో ఆయన చేరారు. స్వదేశీ ఉద్యమం ఫలితంగా అప్పటికే దేశంలో చాలా చోట్ల ఇలాంటి జాతీయ విద్యతో కూడా పాఠశాలలు నెలకొల్పారు. యవత్‌మల్ పాఠశాలలో తపస్వి బాబాసాహెబ్ పరాంజపే, లోకమాన్య బాపూజీ ఆణే వంటివారు పాఠాలు చెప్పేవారు. కేసరి పత్రికతో పాటు కాల్, బాలా, దేశసేవక్ వంటి పత్రికలను కూడా చదివే అవకాశం ఇక్కడ వచ్చింది. ఇక్కడే కేశవరావ్ మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ఒక్క ప్రయత్నంతోనే మెట్రిక్ ఉత్తీర్ణులైనవారు ఆ కాలంలో చాలా తక్కువ. ఒక పక్క జాతీయోద్యమంలో విద్యార్థుల వైపు నుంచి చురుకుగా ఉంటూనే కేశవరావ్ విద్యా విషయకంగా కూడా ముందంజలో ఉండేవారు. బెంగాల్ జాతీయ విద్యామండలి అధ్యక్షుడు రాస్ బిహారీ ఘోష్ సంతకంతో మెట్రిక్‌లో ఉత్తీర్ణుడైనట్టు కేశవ్‌రావ్‌కు డిసెంబర్ 1, 1909న పట్టా అందింది. తరువాత జీవితం మరొక మలుపు తిరిగింది. ★



అదిగో కందకుర్తి!

ఆ కుగ్రామానికి వెళ్లిన కొందరు స్వయంసేవకులు అక్కడి మట్టిని తీసి నుదుట అద్దుకున్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్‌రావ్ బలీరామ్ హెడ్గెవార్ పూర్వీకులు నడిచిన నేల అదే.

తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దులో, ఇందూరు (నిజామాబాద్) జిల్లాలో మారుమూల, పవిత్ర గోదావరీ తీరంలో కనిపిస్తుందా అందాల పల్లె. పేరు కందకుర్తి. పల్లెకు ఆ చివర కందకుర్తి–నాందేడ్ వంతెన (1992లో కట్టారు) మీద నిలబడి, ఎడం పక్కకి చూస్తే కనిపిస్తుంది రమణీయ దృశ్యం. కొంచెం దూరంలో చిన్న కొండ. దాని మీద సంగమేశ్వరాలయం. ఆ కొండను ఒరుసుకుంటూ మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి మందగమనంతో ప్రవేశిస్తున్న గోదావరి దర్శనమిస్తుంది. నిజానికి గోదావరి తెలుగు నేలను తాకే ప్రదేశం ఇదే. కొండకు ఈవలి పక్కనుంచి మంజీర (అసలు పేరు వంజర. ఇది సంస్కృతం. మంజీర ముస్లింలు పెట్టిన పేరనీ, కన్నడ పేరనీ అంటారు. ఇది గోదావరికి ఉపనది) వచ్చి గోదావరితో అక్కడే సంగమిస్తున్న దృశ్యం తరువాత కనిపిస్తుంది. కందకుర్తిని ఒరుసుకుంటూ ప్రవహిస్తూ, చిన్న వంపుతో ఆ రెండు నదుల సంగమాన్ని చేరుకుంటూ ఉంటుంది హరిద్ర నది. అదే పసుపు వాగు. మంజీర, హరిద్రలను వేరు చేస్తూ ద్వీపంలా కనిపిస్తూ ఉంటుంది పొడవాటి పచ్చని భూఖండం.

ఈ మూడు స్రవంతులూ కలసే చోటే ఉంది రాణీ అహల్యాబాయి హోల్కర్ (ఇందోర్) కట్టించిన శివాలయం. ఇది కూడా సంగమేశ్వరుని ఆలయమే. నీటి అడుగున కొంతకాలం, ప్రవాహం సన్నబడితే ఇసుక తిన్నెల మీద కొద్దికాలం కనిపిస్తూ ఉంటుంది.

దాదాపు ఫర్లాంగు దూరం ఉండే వంతెనకు ఆ కొసన ఉన్నదే మహారాష్ట్ర భూభాగం, తొలి పల్లె బెల్లూర్. తరువాత కుడివైపు చూస్తే ఆ మూడు స్రవంతుల విశాల జలవేదిక కంటికి నిండుగా దర్శనమిస్తుంది. దిగువన పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న బాసర (అసలు పేరు వాసర) పుణ్యక్షేత్రానికి సాగిపోతూ ఉంటుంది.

సీతారామలక్ష్మణులు వనవాసానికి దండకారణ్యం వచ్చినప్పుడు ఇక్కడి గోదావరి తీరానికి వచ్చారని స్థానికుల ప్రగాఢ విశ్వాసం. ఇక అహల్యాబాయి కట్టించిన శివాలయం లేదా అహల్యాదేవీ మందిర్ మొదలు, గ్రామంలో కనిపించే స్కంధ మందిరం, ఈ ఆలయానికి సమాంతరంగా కొన్ని గజాల దూరంలోనే కనిపించే రామాలయం, ఊరికి ఇటు చివర ఉన్న విశేషమైన ముస్లిం శ్మశానవాటిక దాదాపు ఏడు వందల ఏళ్ల చరిత్రకు సాక్ష్యాలు.

ఆ రామాలయానికి విశిష్టమైన స్థల పురాణం, చరిత్ర ఉన్నాయి. ఛత్రపతి శివాజీ మహారాజ్, ఆయన ఆధ్యాత్మిక గురువు సమర్థ రామదాసు కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు. పీష్వా పారసనీస్ దండయాత్ర చేస్తూ 1785లో ఇక్కడికి వచ్చాడు. అహల్యాబాయి సైన్యం కూడా ఇక్కడ రెండు నెలలు విడిది చేసింది. అప్పుడే సైనికుల కోరిక మేరకు ఆమె సంగమేశ్వరాలయం కట్టించారు. మొగల్ పాదుషా

ఛత్రపతి శివాజీ మహారాజ్, ఆయన ఆధ్యాత్మిక గురువు సమర్థ రామదాసు కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు. పీష్వా పారసనీస్ దండయాత్ర చేస్తూ 1785లో ఇక్కడికి వచ్చాడు. అహల్యాబాయి సైన్యం కూడా ఇక్కడ రెండు నెలలు విడిది చేసింది. అప్పుడే సైనికుల కోరిక మేరకు ఆమె సంగమేశ్వరాలయం కట్టించారు.

యాదవరావ్ కందకుర్తి

ఔరంగజేబ్ దక్కన్‌కు వచ్చినప్పుడు బోధన్ (బహు ధాన్యపురం అన్న చక్కని పేరుతో పాటు ఏకచక్రపురం అన్న మరొక నామం కూడా ఈ పట్టణానికి ఉంది)లో బసచేయగా, అతడి సేనలో కొంత భాగం కంద కుర్తిలో విడిది చేసింది. ఇక్కడే మరాఠా సైన్యానికీ, మొగల్ సైన్యానికీ యుద్ధం జరిగింది. అప్పుడు మరణించిన మొగలాయి సైనికుల కోసమే ఆ చిన్న గ్రామంలో అంత శ్మశానవాటికను విస్తరించవలసి వచ్చింది. గ్రామం మధ్యలో ఒక గుట్ట కనిపిస్తుంది. దీని చుట్టూ గ్రామం పెరిగింది. ఇందులో ఒక వైపు అంతా ముస్లిం శ్మశానవాటికే.

కందకుర్తి దగ్గర ప్రవహించే మూడు నదుల సంగమం వలెనే, ఇక్కడ భాషా సాంస్కృతిక సముచ్ఛయం కనిపిస్తుంది. ఈ ఊరు ఏడువందల ఏళ్ల క్రితం అవతరించిందని చెబుతారు. మొదట కందకుర్తిలో జనావాసాలు లేవు. ఇక్కడకి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండే నీల అనే గ్రామం కేంద్రంగా ఉండేది. కానీ నదుల సంగమ స్థలి కాబట్టి జనం వచ్చి వెళుతూ ఉండేవారు. ఆదిలో ఇదొక జాలర్ల గ్రామం. అంతా అటవీ ప్రాంతం కాబట్టి దప్పులతో జనం వచ్చి వెళ్లేవారు. క్రూర జంతువుల నుంచి రక్షణకు అదొక మార్గం. ఆ విధంగా మాదిగలకు స్థానం వచ్చింది. ఆ కాలంలో వంజర సంగమం అనే దీనికి పేరు. ఆపై స్కంద కూడతి అన్న పేరు వచ్చింది. స్కంధుడు అంటే కుమారస్వామి. స్కంద కూడతి అంటే కుమారస్వామి నివాసం. కూడతి అంటే అర్థం నివాసం. తరువాత స్కంద కూడలి అన్న పేరుతో పిలిచారు. అక్కడ ఉన్నది స్కంద మందిరమే.

ఇంతకీ ఇది మరాఠా పదం కాదు. కన్నడ జనితం. ఇక్కడ స్థలాలకి చాలావరకు కన్నడ భాషా నామాలు ఉంటాయి. నిజామాబాద్ జిల్లాలో దొరికిన 60 శాసనాలు ఈ భాషలోనే ఉన్నాయి. తూర్పు చాళుక్యులు పాలనకు చిహ్నమిది. కానీ ఎక్కువమంది హిందువులు ఇక్కడ మాట్లాడేది మరాఠీ. భౌగోళికంగా దీని స్థానం తెలుగు ప్రాంతంలో. కాబట్టి వినిపించేవి కన్నడ పదాలు. ప్రజలు మాట్లాడేది మరాఠీ. చిరునామా తెలుగునాడు. అవతల నాందేడ్‌కు చెందినవాడు భవభూతి. ఆయన ఉదుంబర నామ్నా (తన స్వస్థలం) అని చెప్పుకున్నాడు. దీనిని ఇప్పుడు ఉమ్రి అంటున్నారు. పంప కవి కూడా ఈ పరిసరా లకు చెందినవారే. ఇందులో వంజీర, స్కందమూర్తి మందిరం, హిందూ వ్యతిరేక ముస్లిం పాలన ఒక చారిత్రక నేపథ్యానికి సంబంధించినవే.

ఔరంగజేబ్ సైన్యం రెండువందల మంది ఈ గ్రామంలోనే ఉండేవారు. తరువాత నిజాంలు కూడా ఇదే కొనసాగిస్తూ, తమ సేనల శిబిరం ఏర్పాటు చేసుకున్నారు. తరువాత ఈ సైనికులను శాశ్వత ప్రాతిపదికన ఉంచేందుకు కందకుర్తి, ఆ చుట్టు పక్కల ఈనాములు ఇచ్చారు. దీని ఫలితమే కందకుర్తితో పాటు సమీప గ్రామాలు హంగర్గా, కొప్పర్గాలలో నేటికీ ముస్లిం జనాభా 70 శాతం వరకు కనిపిస్తుంది. రైలు మార్గం నిర్మించే వరకు ఔరంగాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే కందకుర్తి మీదుగానే వెళ్లాల్సి వచ్చేది. ★

హిందూ బంధువులందరికి...
శ్రీ పరాభవ నామ ఉగాది,
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
బండారి భరద్వాజ్
ఓం
అత్యుత్తమ వస్త్రశ్రేణి
THE Raymond SHOP
Exclusive Showroom
SREE RAJARAJESHWARA TEXTILES
Hastinapuram, BN Reddy Nagar,
Near Vishalmart, Hyderabad
Mobile : 8977780601
Scan for the location
అభినందనలతో...
బండారి రమేశ్
విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్
శ్రీ వాసవి చిట్‌ఫండ్ & ఫైనాన్స్, షాద్‌నగర్

హిందూ బంధువులందరికి...శ్రీ పరాభవ నామ
ఉగాది, శ్రీరామనవమి
శుభాకాంక్షలు
పద్మజారెడ్డి
జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, భాజపా, తెలంగాణ

శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది, శ్రీరామనవమి
శుభాకాంక్షలు
పరకీయపాలన నాటి పరాభవాలను తుడిచివేసి
భరతధాత్రి విశ్వగురుపీఠాన్ని అధిరోహించే
శుభ సూచికలకు పీఠిక ఈ "పరాభవ" నామ ఉగాది
యం.డి.వి. జోగయ్య శర్మ
న్యాయవాది, కర్నూలు

వందేమాతరం
వందేమాతరం

సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందేమాతరం

శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం, వరదాం మాతరం
వందేమాతరం వందేమాతరం

కోటి కోటి కంఠ కలకల నినాద కరాలే,
కోటి కోటి భుజైర్ ధృత ఖర కరవాలే,
అబలా కేయనో మా! ఎతో బలే!
బహుబల ధారిణీం నమామి తారిణీం,
రిపుదళ వారిణీం మాతరం!
వందేమాతరం వందేమాతరం

బంకించంద్ర చటర్జీ

తుమి విద్యా, తుమి ధర్మ
తుమి హృది తుమి మర్మ
త్వం హి ప్రాణాః శరీరే!
బహుతే తుమి మా శక్తి
హృదయే తుమి మా భక్తి
తో మారయి ప్రతిమాగడి మందిరే మందిరే
వందేమాతరం వందేమాతరం

త్వంహి దుర్గా దశప్రహరణ ధారిణీ
కమలా కమలదళ విహారిణీ
వాణీ విద్యాదాయినీ నమామిత్వాం,
నమామి కమలాం అమలాం అతులాం
సుజలాం సుఫలాం మాతరం
వందేమాతరం

శ్యామలాం సరళాం సుస్మితాం భూషితాం
ధరణీం భరణీం మాతరం॥

వందేమాతరం వందేమాతరం

('ఆరు' చరణాల జాతీయ యుగోదయం)

మత స్వేచ్ఛను వెతుక్కుంటూ...

రఘూజీ రాజే భోంస్లే (రెండో రఘూజీ) నాగ్‌పూర్ సంస్థానాధీశుడు. ఈయనకు కందకుర్తితో చిత్రంగా పరిచయం కలిగింది. అది కూడా పిండారీల కారణంగా జరగడమే వింత. ఈయన కాలంలోనే అంటే 1800 ప్రాంతంలో పిండారీల బెడద ఎక్కువయింది. పిండారీలు గ్రామాలపై పడి దోచుకుపోయేవారు. అత్యాచారాలు చేసేవారు. చంపడం సర్వసాధారణం. కందకుర్తి సహా, ఈ పరిసరాలు ఆ కిరాతక హంతక ముఠాల అకృత్యాలతో తల్లడిల్లుతున్న సమయంలో ఈ ప్రాంతంలో పిండారీలను అణచివేయవలసిందని ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం నాగ్‌పూర్ పాలకుడు రాజా రఘూజీ భోంస్లేని ఆదేశించింది. ఆ సమయంలోనే కందకుర్తితో పాటు కందకుర్తికి చెందిన రామభక్తుడు, గొప్ప భాగవతుడు రఘూజీ దృష్టికి వచ్చారు. పేరు శ్రీధర్ మహరాజ్. నాగపూర్‌లో భాగవత సప్తాహం నిర్వహించవలసిందిగా శ్రీధర్ మహరాజ్‌ను రఘూజీ ఆహ్వానించారు. శ్రీధర్ మహరాజ్ వెంట మరొక ఇద్దరు కందకుర్తి గ్రామస్థులు కూడా నాగ్‌పూర్ వెళ్లారు. వారే సంగమ్‌కర్ లేదా సంగమ్‌వార్, నరహరిశాస్త్రి హెడ్గెవార్. ఇక్కడ వార్ అంటే 'వారు' అన్న పదానికి కన్నడ రూపమే. హెడ్గె అంటే గ్రామ పెద్ద అని కూడా అర్థం. హెడ్గె, హెగ్డె రెండూ దాదాపు ఒకే అర్థాన్ని ఇస్తాయి. కర్ణాటకలో గ్రామ పెద్దలనే హెగ్డె అని పిలుస్తారు.

శ్రీధర్ మహరాజ్ భాగవత సప్తాహం పూర్తి చేసి, రాజావారి చేత గజారోహణం కూడా అందుకుని కందకుర్తికి తిరిగి వచ్చేశారు. కందకుర్తిలోని రామాలయ అర్చకత్వం వీరిదే. శ్రీధర్ మహరాజ్ దంపతుల విగ్రహాలు, వారి పాదుకలు కూడా ఇప్పుడు కందకుర్తిలో ఉన్నాయి. ఈ వంశీయులలో ఎనిమిదో తరం వారే కందకుర్తి రామాలయంలో అర్చకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పాత ఆలయం అలా ఉంచి, దానికి ముందు విశాల ప్రాంగణంలో కొత్త ఆలయం కట్టారు. పాత మూర్తులతో పాటు కొత్తవి కూడా ప్రతిష్టించారు. వీటికీ ఒక గాథ ఉంది.

కందకుర్తి కొత్త రామాలయం

శ్రీధర్ మహరాజ్ వెంట వెళ్లిన ఆ ఇద్దరు నాగ్‌పూర్‌లో ఉండిపోయారు. సంస్థానాధీశుడు వారికి ఇళ్లు, ఈనాములు ఇచ్చాడు. నిజానికి నాగ్‌పూర్ వెళ్లి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని వారు నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన కారణం ఉంది. అది– కందకుర్తిలో మత పరిస్థితులు. నిజాం రాజ్యంతో పాటు, దాని వరిధిలోనే ఉన్న కందకుర్తిలోను హిందువులకు మత స్వేచ్ఛ లేదు. గౌరవం లేదు. గోపాల్ నీల్‌కంఠ్ దాండేకర్ నవల 'పెను తుపానులో దీపస్తంభం'లో(అనుః రామచంద్ర సదాశివ హల్దేకర్) హెడ్గెవార్ పూర్వీకులు నాగ్‌పూర్‌కు తరలిపోవడం వెనుక ఉన్న అసలు వాస్తవం కనిపిస్తుంది.

కందకుర్తిలోని స్కంధ మందిరం శిథిలమైంది. ఆ ఆలయం స్థానంలో కొత్త ఆలయం కట్టాలని అనుకున్నారు. కానీ ఏ ఆలయం మసీదు గోపురానికి మించి ఉండరాదన్న నిబంధన ఉంది. ఈ నిబంధనను మార్చాలని గ్రామస్థులు అధికారులను కోరినా ఫలితం లేకపోయింది. ఇదీ పరిస్థితి. నాగ్‌పూర్‌లోనే నరహరిశాస్త్రికి పుత్ర సంతానం కలిగింది. ఆయన పేరు మహాదేవశాస్త్రి. మహాదేవశాస్త్రి కుమారుడు బలీరాంపంత్. బలీరాంపంత్‌కు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమారుడు మహాదేవశాస్త్రి. రెండో కుమారుడు సీతారాంపంత్. చివరివాడు కేశవరావ్. ఆయనే కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్. యాదృచ్ఛికంగా జరిగిన మరొక పరిణామం గురించి కూడా ఇక్కడ చెప్పుకోవచ్చు. అప్పటికే నాగ్‌పూర్ ప్రాంతంలో ఉన్న తెలుగు కుటుంబీకుల

నిజానికి నాగ్‌పూర్ వెళ్లి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని వారు నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన కారణం ఉంది. అది- కందకుర్తిలో మత పరిస్థితులు. నిజాం రాజ్యంతో పాటు, దాని పరిధిలోనే ఉన్న కందకుర్తిలోను హిందువులకు మత స్వేచ్ఛ లేదు. గౌరవం లేదు.

ఆడపడుచుతో బలీరాంపంత్ వివాహం జరిగింది. ఆమె పేరు రేవతీబాయి. వీరి పూర్వీకుల స్థలం మంథని, తెలంగాణ. వీరి కుమారుడు డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్.

కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్ పుట్టిన సమయంలోనే సంగమ్‌కర్ వంశీయులలో వాసుదేవ్‌శాస్త్రి సంగమ్‌కర్ పుట్టారు. ఈ ఇద్దరు గొప్ప మిత్రులు. సంగమ్‌కర్ బీఏ, ఎల్ఎల్‌బీ చేశారు. అప్పటికి సంస్థానాధీశునిగా ఉన్న రాజా లక్ష్మణ్‌రావ్

శ్రీధర్ మహరాజ్
దంపతుల విగ్రహాలు

భోంస్లే దగ్గర దివాన్‌గా చేరారు. కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్, సంగమ్‌కర్, లక్ష్మణ్‌రావ్ ముగ్గురు దాదాపు సమవయస్కులే. స్నేహితులే. సంస్థానాధీశుని మద్దతుతో వాసుదేవశాస్త్రి 1930లో నాగ్‌పూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వాసుదేవశాస్త్రి తమ్ముడు వినాయక్ శాస్త్రి, వాసుదేవ్ శాస్త్రి తమ్ముని కుమారుడు రామచంద్రరావు 1958లో కందకుర్తి ప్రాంతానికి తిరిగి వచ్చేశారు. రామచంద్రరావు కొద్దికాలం డాక్టర్జీ ఇంట్లోనే ఉండి చదువుకున్నారు. వీరు చెప్పిన సంగతులు ఈ వ్యాసానికి కొంతవరకు ఉపయోగపడినాయి.

1853 ప్రాంతంలో నాగ్‌పూర్ సంస్థానం కూడా ఆంగ్లేయుల వరమైంది. ఆ సమయంలోనే సంస్థానాధీశుడు లక్ష్మణ్‌రావ్ నాగ్‌పూర్‌లోని కొత్త ఇల్లు కట్టుకుని అందులోకి మారిపోయాడు. కొన్నేళ్లకు ఆ పాత ఇల్లే (మోతేవాడలో) తొలినాళ్లలో ఆర్ఎస్ఎస్ కార్యాలయమైంది. వాసుదేవశాస్త్రి సలహా మేరకు లక్ష్మణ్‌రావ్ పాత ఇంటిని డాక్టర్జీకి అప్పగించారు. ఆ సమయంలోనే ఒక సంఘటన జరిగింది. డాక్టర్జీ కుటుంబం కడు పేదరికంలో ఉండేది. సంస్థానాధీశుడు, దివాన్ వాసుదేవశాస్త్రి ఇద్దరూ కూడా ఆర్థికసాయం చేయడానికి ముందుకు వచ్చారు. తనకు వ్యక్తిగతంగా సాయం ఒకటి. సంస్థకు సాయం మరొకటి. తను స్థాపించిన సంస్థకు ఇచ్చిన సాయాన్ని మాత్రమే డాక్టర్జీ స్వీకరించారు. సొంతానికి ఇవ్వజూపిన సాయాన్ని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ధగ్గలకు తీసిపోని ఆంగ్ల పాలకులు, దారిదోపిడీ పిండారీలు ఈ విధంగా కందకుర్తికి చెందిన హెడ్గెవార్ కుటుంబాన్ని నాగ్‌పూర్ పంపించాయి.



అలనాటి శిథిల స్కంద మందిరం

ఆర్ముర్ సతీశ్
ప్రధానోపాధ్యాయులు, శ్రీకేశవ శిశుమందిర్

పిఠాపురం బంధం

తూర్పు గోదావరి జిల్లా కేంద్రం కాకినాడకు సమీపంలో ఉంటుంది పిఠాపురం. అసలు పేరు పీఠికాపురం. ఇదొక శక్తిపీఠం. పురుహూతికా

పురూహూతిక అమ్మవారు

అమ్మవారు ఇక్కడ వెలిసింది. శ్రీపాద వల్లభేశ్ ఏడు వందల ఏళ్ల క్రితం దత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. హెడ్గెవార్ మూలపురుషుడు ఈయన శిష్యుడే.

నిజామాబాద్ అసలు పేరు ఇందూరు

నిజామాబాద్‌ను ఇప్పుడు కూడా కొందరు ఇందూరు అని పిలుచుకుంటారు. రాష్ట్రకూట వంశీయుడైన ఇంద్రవల్లభుని పేరు మీదుగా ఈ నగరం ఏర్పడింది. దీనికే 1905లో నిజాం పేరు మీదుగా నిజామాబాద్ అని నామకరణం చేశారు. ఇందుకు నిజాం ప్రభువులు చెప్పిన కారణం వింతగా ఉంటుంది. ఇందూరు అని చెబుతుంటే, దేశంలో కొందరు ఇందోర్ (మధ్యప్రదేశ్) అనుకుని తికమక పడుతున్నారట. అందుకు ఇందూరు పేరును తొలగించి ఈ పేరు పెట్టారట. ఇంద్రవల్లభుడు రాష్ట్రకూట వంశీయుడు రెండో అరికేసరి మనుమడు. అంటే కూతురు కొడుకు. ★

తల్లి దాస్యంలో ఉంటే..

ఆత్మ గౌరవం అంటే ఏమిటో, అస్తిత్వ భావన అవసరం ఏమిటో, దాస్యం ఎంత నీచమో, విముక్తి ఎంత అవసరమో ఒక పురాణగాథ డాక్టర్‌జీకి అవగాహనకు వచ్చేటట్టు చేసిందనవచ్చు. గొప్ప సంస్కృతిని అనుభవించిన ఏ దేశమైనా సామాజికమే కాదు, మానసిక దాస్యం నుంచి విముక్తి పొందడానికి కూడా పోరాడడం అనివార్యమని ఆ కథ నుంచి ఆయన గ్రహించారని భావించవచ్చు.

వాసుదేవశాస్త్రి సంగమ్‌కర్ ఒక సందర్భంలో వారి స్వస్థలం కందకుర్తి గురించి తన ఆప్తమిత్రుడు డాక్టర్‌జీకి కొన్ని విషయాలు చెప్పారు. మంజీరను 'గరుడ గంగ' అని పిలుస్తారనీ చెప్పారు. అప్పుడే మహాభారతంలోని వినత, కద్రువల గాథ, తల్లి దాస్య విముక్తి కోసం గరుడుడు పడిన తపన, చేసిన పోరాటం, చివరికి తల్లిని విముక్తం చేసిన విజయగాథని వాసుదేవశాస్త్రి చెప్పారు. గరుడుడు ఎంత బలశాలి అంటే ఒక్కసారి రెక్కలు ఆడిస్తే పర్వతాలు ఎగిరిపడతాయని పురాణాలు చెబుతాయి. గరుత్మంతుడి గాథ ఒక ప్రభంజనం మాదిరిగానే డాక్టర్‌జీ గుండెను తాకింది. ఆ పర్వతాల మాదిరిగానే కదిలిపోయింది.

వినత, కద్రువ దక్షుని కుమార్తెలు. వీరిని కశ్యప ప్రజాపతికి ఇచ్చి పెళ్లి చేశారు. అక్కాచెల్లెళ్లే అయినా ఇద్దరి మధ్య మాత్సర్యం, అసూయా ద్వేషాలు ఉండేవి. ఇంకొందరు భార్యలున్నా ఈ ఇద్దరూ అంటే కశ్యపునికి అనురాగం. అందుకే వరాలు కోరుకొమ్మన్నాడు. చిన్నదైన కద్రువ మొదట కోరుకుంది. మహా శక్తుమంతులైన నూర్గురు సంతానం కావాలంది. తనకు ఇద్దరు చాలు, కానీ వాళ్లు కద్రువ సంతానానికి ప్రాణాంతకంగా ఉండాలి అని కోరింది వినత. కద్రువకు నూరు నాగులు పుట్టాయి. వీరే కాద్రవేయులు. అంటే నాగజాతి. వినత గర్భం దాల్చినా ప్రసవం కాలేదు. కద్రువ మీద అసూయతో విచక్షణను మరచి తన కడుపు మీద తనే బాదుకుంది వినత. దీనితో కాళ్లు లేకుండా పై భాగంతో ఒక అసంపూర్ణ శిశువు వచ్చింది. అతడే అనూరుడు లేదా అరుణుడు. ఇతడు సూర్యునికి రథసారథిగా వెళ్లిపోతూ తల్లి అసూయాద్వేషాల పట్ల మనస్తాపంతో, 'నీవు ఎవరి మీద ద్వేషంతో నాకు ఇలాంటి జన్మను ఇచ్చావో, ఆమెకే దాసిగా మారిపోతావు' అని శపించాడు. అయితే, నీకు మరొక కుమారుడు పుడతాడు. మహా శక్తి సంపన్నుడు. అతడి విషయంలో ఇలాంటి తొందరపాటును ప్రదర్శించ వద్దని హెచ్చరించాడు. కొద్దికాలానికి గరుడుడు జన్మించాడు. అప్పటికి వినత తన చెల్లెలు కద్రువకు బానిసగా మారిపోయింది. అదే అసలు కథ.

మహా బలశాలి, అయినా బానిస కొడుకు కాబట్టి ఇతడూ బానిసత్వంలోనే ఉన్నాడు. తనకు ఆహారంగా ఉండే పాములు ఇతడి సోదరులు. బానిస కాబట్టి వాటిని భుజాల మీద ఎక్కించుకుని విశ్వమంతా తిప్పుతూ ఉండేవాడు. కానీ సర్వశక్తి శాలికి, కారణజన్ముడికి దాస్యం ఎంత దుర్భరం? తల్లిని అడిగాడు, ఎందుకీ దాస్యం అని! ఆమె చెప్పింది.

ఒకసారి వినత, కద్రువ విహారానికి వెళ్లారు. దూరంగా ఇంద్రుడి గుర్రం ఉచ్ఛైశ్రవం కనిపించింది. ఎంతో తెల్లగా ఉంటుందట. అప్పుడే కద్రువ మదిలో ఒక కుయుక్తి జనించింది. 'వినతా! ఆ తెల్లని గుర్రంలో నల్ల మచ్చ ఉంది కదా!' అన్నది. వినతి మాత్రం 'మచ్చ లేదు' అంది. కద్రువ, నా మాట నిజమైతే నాకు దాసిగా ఉండాలంటూ పందెం వేసింది. ఆ పందెంలో ఓడిపోతానని కద్రువకు తెలుసు. అందుకే ఏదో వక్రదారి చూడాలి. కాద్రవేయులందరినీ పిలిచి, విషయం చెప్పింది. మీలో ఒకరు ఆ గుర్రం తోకకి చుట్టుకుని మచ్చ ఉన్నట్టు భ్రమ కల్పిస్తే నేను నెగ్గుతాను. నాకు శత్రువు వంటి వినత, మహా బలశాలి అయిన ఆమె కొడుకు గరుడుడు కూడా మనకు బానిసలవుతారు అంది.

అవి పాములే కావచ్చు. పాలు పోస్తే విషం కక్కుతాయని

మంజీర ఒడ్డుకు చెందిన కుటుంబంలో పుట్టినవానిగా నేను కూడా గరుత్మంతుడు తల్లిని దాస్య విముక్తి చేసిన విధంగానే మాతృభూమికి దాస్య విముక్తి కల్పిస్తాను. నేను అందుకే పుట్టాను అని ఆ క్షణంలోనే శపథం చేశారట డాక్టర్జీ.

చెప్పుకోవచ్చు. కానీ ద్వాపరయుగం నాటి ఆ పాములు తల్లే అయినా కద్రువ కుయుక్తిని సమర్థించలేదు. ఆ పనికి ఒక్కటి కూడా అంగీకరించలేదు. మరింత అక్కసుతో కద్రువ పుత్రులను శపించింది, 'జనమేజయుడు జరిపే సర్పయాగంలో మీరంతా కాలిపోతారు' అని. కానీ కర్కోటకుడు అనేవాడు మాత్రం తల్లి మాటకు సరే అన్నాడు. వినత ఓడిపోయి, దాసిఅయింది. ఆమెతో పాటు గరుడుడు కూడా. ఈ దాస్యం ఇలా కొనసాగడానికి వీల్లేదు. తల్లికిన్ మనఃప్రీతి యొనర్చుచున్న గసధ భీమ జపంబునరబీ వీధికిన్' (నేను పుట్టిందే తల్లికి దాస్య విముక్తి కల్పించడానికి) అని నిశ్చయించుకున్నాడు గరుత్మంతుడు. పిన్ని దగ్గరకు వెళ్లి దాస్య విముక్తికి ఏం చేయాలో చెప్పమన్నాడు. క్షీరసాగర మథనం జరిగి అమృతం అవతరించింది. తన సంతానం చిరంజీవులుగా ఉండిపోవడానికి ఆ అమృతం తెచ్చి పెట్టు అంది. సరే అన్నాడాయన. అన్నాడే కానీ, నాగులు చిరంజీవులయితే ఎంత ప్రమాదం? అన్న శంక కలిగింది.

తప్పదు, పినతల్లి వలెనే కుయుక్తిని ఆశ్రయించాలి అనుకున్నాడు. దేవలోకం వెళ్లి ఇంద్రాదిదేవతలతో యుద్ధం చేసి అమృతభాండం తెచ్చాడు. పాములన్నీ అమృతం కోసం వచ్చేశాయి. ఇది క్షీరసాగర మథనం నుంచి వచ్చింది, పవిత్ర స్నానాలు చేసి రండి, ఇక్కడే పెడుతున్నాను, అంటూ పవిత్రంగా నది ఒడ్డున దర్భల మీద ఉంచాడు. పాములు స్నానానికి వెళ్లాయి. పినతల్లిని పిలిచి ఇదిగో అమృతం అన్నాడు. నా తల్లికి దాస్య విముక్తి అయిందా అని అడిగాడు. అయిందని చెప్పింది కద్రువ. అమృతం తెచ్చి మాట నిలబెట్టుకున్నాడు. తల్లికి దాస్యం వదిలింది. అంతే, తల్లినీ, భాండాన్ని తీసుకుని మాయమయ్యాడు. స్నానం చేసి వచ్చిన పాములు భాండం ఉంచిన ఆ దర్భగడ్డినే ఆబగా నాకేశాయట. అందుకే నాగజాతి నాలుక రెండుగా చీలిందని కథ.

ఈ కథలో ప్రతి పాత్ర అద్భుతం. వినత, కద్రువ సౌందర్యవతులు. కానీ అహంతో కొన్ని తరాల నాశనానికి కారణమయ్యారు. పాములు శక్తి సంపన్నతకు సంకేతం. ఇవన్నీ సర్పయాగంలో స్వాహా అయ్యాయి. గరుడుడు మహా బలశాలి. అయినా దాస్యంలో బందీ. బానిసత్వంలో ఉన్నామన్న సంగతిని గుర్తించడం, దానిని నుంచి విముక్తం కావాలన్న ఆకాంక్షతో ఉండడం ఈ పాత్ర గొప్పతనం. మహా సంకల్పంతో, యుక్తితో దాస్యం మీద తిరుగుబాటు చేశాడు. భారతీయ పురాణంలోని ఈ కథనం, పాత్రలు భారత చరిత్ర ప్రతి మలుపును గుర్తుకు తెస్తాయి.

అందుకే, మంజీర ఒడ్డుకు చెందిన కుటుంబంలో పుట్టినవానిగా నేను కూడా గరుత్మంతుడు తల్లిని దాస్య విముక్తి చేసిన విధంగానే మాతృభూమికి దాస్య విముక్తి కల్పిస్తాను. నేను అందుకే పుట్టాను అని ఆ క్షణంలోనే శపథం చేశారట డాక్టర్జీ.

ఈ మాటకు కలతపడ్డారు వాసుదేవశాస్త్రి. కేశవరావ్ ఆవేశం, పట్టుదల ఆయనకు తెలుసు. హెడ్గెవార్ కుటుంబీకులలో కనిపించే మాట పట్టింపు ఆయనకి తెలియనవి కావు. కానీ డాక్టర్జీ రంగంలోకి దిగిన తరువాత మనస్ఫూర్తిగా సహకరించారాయన.



పల్లె ఎగరేసిన పతాకం

కందకుర్తికి నడిబొడ్డు అనదగిన ప్రదేశంలో స్కంద మందిరం ఉంది. తూర్పు ముఖంగా దీనిని నిర్మించారు. ఏడువందల ఏళ్ల నాటి ఈ మందిరం శిథిలమైంది. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, కొందరు గ్రామస్తులు కలసి కొత్త ఆలయ నిర్మాణం చేపట్టారు. నిర్మాణంలో ఉన్న ఈ మందిరానికి కొన్ని అడుగుల దూరంలోనే తూర్పు ముఖంతో హెడ్గెవార్ కుటుంబీకుల ఇల్లు ఉండేది. అది చాలా కాలం క్రితం కూలిపోయింది. ఇప్పుడు అదే చోట కేశవ స్మృతిమందిరం నిర్మించారు. ఇందులో మూడు ప్రతిమలు ఉంటాయి. ఎడమ పక్కన భారతమాత విగ్రహం, మధ్యలో చెన్న కేశవనాథ్ రాజ్ ప్రతిమ, కుడి పక్కన డాక్టర్జీ విగ్రహం ప్రతిష్ఠించారు. అన్ని కులాల వారు దీనిని శుభకార్యాలకు వినియోగించుకుంటున్నారు. అయితే పునర్నిర్మాణంలో ఉన్న కేశవ స్మృతి మందిరాన్ని 2026 ఏప్రిల్ 11న పరమపూజనీయ సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్‌భాగవత్ ప్రారంభిస్తారు.

ఇందులో ప్రతిష్ఠించిన చెన్నకేశవనాథ్ రాజ్ విగ్రహానికి కూడా పెద్ద చరిత్ర ఉంది. ఈ చరిత్ర చాలు, ముస్లింల దాష్టీకం ఆ కాలంలో ఏ విధంగా చెలామణీ అయినదో చెప్పడానికి! బోధన్‌లో వంద స్తంభాల ఆలయం ఉండేది. తుగ్లక్ దండయాత్రకు వచ్చినప్పుడు ఆ ఆలయం మీద దాడి జరుగుతుందని అనుమానించి ఆ ప్రతిమను అక్కడే ఒక భూగృహంలో ఉంచి రహస్యంగా పూజాదికాలు నిర్వహించేవారు. ఎందుకో మరి తరువాత ఆ ప్రతిమను ఒక చెరువులో పడేశారు. ఇది తెలిసిన కందకుర్తి బ్రాహ్మణులు కొందరు వెళ్లి ఆ ప్రతిమను వెలికి తీసి కందకుర్తి తరలించుకువచ్చారు. ఇక్కడ కూడా భూగృహంలో ఉంచే అర్చన చేసేవారు. నిజాం పతనం తరువాత ఆ మూర్తికి భూగృహం నుంచి విముక్తి దొరికింది. ఈ చెన్నకేశవనాథ్

పాతది

నిర్మాణంలో ఉన్న నూతన స్మృతిమందిరం

అలనాడు డాక్టర్‌జీ పూర్వులు నివసించిన గృహం ఇక్కడే ఉండేది. దాని స్థానంలో నిర్మించిన స్మృతిమందిరం.

డాక్టర్ హెడ్గెవారు తన పూర్వీకుల గ్రామానికి వచ్చే అవకాశం దక్కలేదు. కానీ ఆయన మదిలో ఈ ఊరి పేరు ఎప్పుడూ పదిలంగానే ఉంది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత నిజామాబాద్ తదితర ప్రాంతాల నుంచి ఎందరో పొట్ట చేత పట్టుకుని బొంబాయి నగరం వెళ్లారు. డాక్టర్ హెడ్గెవార్ ఎప్పుడు బొంబాయి వెళ్లినా అలవాటు ప్రకారం బాలలతో కొద్దిసేపు మాట్లాడి, మిఠాయిలిచ్చి పంపుతూ ఉండేవారు. అయితే ఇందులో నిజామాబాద్ ప్రాంతం నుంచి వచ్చిన వారు ఎవరైనా ఉన్నారా? అని తరచూ అడిగేవారు.

రాజ్ హెడ్గెవార్‌ల కులదైవం. మహారాష్ట్రలో తండ్రి పేరును కుమారుడు తన పేరులో కలుపుకుని చెప్పే సంప్రదాయం ఉన్నమాట నిజమే అయినా, డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్గేవార్‌లోని కేశవ మాత్రం చెన్నకేశవనాథ్ రాజ్ లోనిదే. ఈ సంగతిని డాక్టర్ హెడ్గెవార్ అన్న సీతారామశాస్త్రి (పంత్) కందకుర్తి వాసులకు చెప్పారు. ఆయన మాత్రం వివిధ సందర్భాలలో మూడుసార్లు తమ పూర్వీకుల స్వస్థలాన్ని దర్శించుకున్నారు. డాక్టర్ హెడ్గెవారు తన పూర్వీకుల గ్రామానికి వచ్చే అవకాశం దక్కలేదు. కానీ ఆయన మదిలో ఈ ఊరి పేరు ఎప్పుడూ పదిలంగానే ఉండేది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత నిజామాబాద్ తదితర ప్రాంతాల నుంచి ఎందరో పొట్ట చేత పట్టుకుని బొంబాయి నగరం వెళ్లారు. డాక్టర్ హెడ్గెవార్ ఎప్పుడు బొంబాయి వెళ్లినా అలవాటు ప్రకారం బాలలతో కొద్దిసేపు మాట్లాడి, మిఠాయిలిచ్చి పంపుతూ ఉండేవారు. అయితే ఇందులో నిజామాబాద్ ప్రాంతం నుంచి వచ్చిన వారు ఎవరైనా ఉన్నారా? అని తరచూ అడిగేవారు. తరువాత కందకుర్తి పేరు విన్నారా? అని అడిగేవారు. ఒకసారి ఇద్దరు అబ్బాయిలు తాము (వీరి మనుమలు ఇప్పుడు కందకుర్తిలో ఉన్నారు. ఈ ఫొటోలు తీసిన యువకుడు ఆ కుటుంబానికి చెందినవాడే) కందకుర్తివారమని చెప్పగానే, ఆ గ్రామం గురించి ఎన్నో ప్రశ్నలు వేశారు. ఆ గ్రామం ఎక్కడ ఉంది? ఎలా ఉంది? ఎవరు, ఏమిటి? వంటి వివరాలన్నీ అడిగేవారు.

– దేవోల్లే గోవింద్
కందకుర్తి

శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది & శ్రీరామనవమి
శుభాకాంక్షలు
మధురమైన ప్రతిక్షణం జీవితాంతం నిలుస్తుంది.
రాబోతున్న కొత్త సంవత్సరం
అలాంటి క్షణాలనెన్నో అందించాలని ఆశిస్తున్నాను.
శ్రీరామ జయరామ జయజయ రామ...
AP Jithender Reddy
Member of Parliament (Former)
Special Representative to Government of Telangana at New Delhi &
Advisor to Government (Sports Affairs)
Minister Rank

పరాభవ నామ సంవత్సర
ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు
partha
Dental • Skin • Hair
#1 SOUTH INDIA'S
LARGEST
DENTAL
CHAIN
ప్రపంచ స్థాయి నాణ్యత అందుబాటు ధరల్లో...
మీ అందమైన నవ్వుకు చక్కని చిరునామా
FROM ALL AGES TO ALL STAGES
WE TURN PAIN-FREE CARE INTO PRICELESS SMILES AT POCKET-FRIENDLY PRICES.
ALIGNERS
IMPLANTS
LASER DENTISTRY
SMILE DESIGNING
15 LAKH+ HAPPY SMILES
28+ YEARS OF TRUSTED CARE
120+ CLINICS ACROSS 4 STATES
ANDHRA PRADESH | TELANGANA
TAMIL NADU | KARNATAKA
ALL DAYS OPEN:
MONDAY - SUNDAY (10 AM - 9 PM)
WhatsApp:
9429422020
Call Us:
04041420000

తెలుగు లిపికి వెలుగునిచ్చిన కాలం

వేంగి చాళుక్య అని కూడా పేరొందిన తూర్పు చాళుక్య రాజవంశం, క్రీ.శ. 624–1189 వరకు దక్కన్‌ను ఎక్కువ కాలం పాలించిన రాజవంశం. ఇదే కాలం ప్రాకృత భాష, పూర్వ కాలాల లిపి నుంచి తెలుగు లిపి, కవిత్వం సహా సాహిత్యం, సంస్కృతి అభివృద్ధికి ప్రసిద్ధి చెందింది. వేంగి రాజవంశం వాతాపికి చెందిన బాదామి చాళుక్యుల నుంచి ఉద్భవించింది. రెండవ పులకేశి బలహీనులైన విష్ణుకుండినుల నుండి ఈ భూభాగాన్ని స్వాధీనం చేసుకుని తన సోదరుడు కుబ్జ విష్ణువర్ధనుడిని వేంగి సింహాసనంపై కూర్చుండబెట్టాడు. వీరి సుదీర్ఘ పాలన కాలం తెలుగు భాష అన్ని కోణాల్లోనూ అభివృద్ధి చెందడానికి దోహదపడింది. ఈ కాలంలో 40 అక్షరాల మౌర్య బ్రాహ్మి లిపి 56 అక్షరాల తెలుగు 'లిపి'గా పరిణామం చెందింది. పాలనాధికారం విష్ణుకుండినుల నుండి వేంగికి పరివర్తన చెందినట్లు నాణేలు కూడా చూపిస్తున్నాయి. విష్ణుకుండినుల నాణేలు విలక్షణమైనవి. అవి సింహం, కలశం బొమ్మలను కలిగి ఉన్నాయి (చిత్రం 1). వేంగి చాళుక్యులు సింహ చిహ్నాన్ని నిలుపుకున్నారు కానీ కలశ చిహ్నాన్ని శ్రీవత్స చిహ్నంగా మార్చారు (చిత్రం 2). వేంగి చాళుక్య నాణేలను రాగి, వెండి, బంగారం లోహాలతో జారీ చేశారు.

సాధారణ విష్ణుకుండినుల రాగి నాణెం:

బొమ్మ: శ్రీవత్సవ విగ్రహం, అర్ధ చంద్రుని చిహ్నాలతో నోరు తెరిచి ఉన్న సింహం.

బొరుసు: కిరణాల అంచులతో పొదిగి, రెండు వైపులా త్రిశూలాలు కలిగిన కలశం.

సాధారణ వేంగి చాళుక్య రాగి నాణెం:

బొమ్మ: పైన చిహ్నంతో కుడివైపు ముఖంగా ఉన్న సింహం.

బొరుసు: కిరణాల అంచులతో పొదిగి ఇరువైపులా దీపస్తంభాలతో శ్రీవత్స చిహ్నం.

వేంగి చాళుక్యుల వెండి, బంగారు నాణేలు:

విష్ణుకుండినుల వెండి, బంగారు నాణేల వివరాలు తెలియవు. వేంగి చాళుక్యులు ఒక ప్రత్యేక రకమైన బంగారు, వెండి నాణేలను విడుదల చేశారు. బెజ్జాలు వేయడం ద్వారా

చిహ్నాలను ముద్రించే పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టారు. అన్నింటికీ మధ్యలో ఒక పంది లేదా వరాహ చిహ్నం ఉంది. అంచున ఎనిమిది చిహ్నాలు ఉన్నాయి. కైవారం చిహ్నాలలో శ్రీ, కమలం రెండు చోట్ల ఉన్నాయి. రాజు పేరును సూచించే ఇతిహాసాన్ని వెల్లడించడానికి నాలుగు చిహ్నాలు ఉన్నాయి. ఇటువంటి నాణేలు 1946లో ధవళేశ్వరం ఖజానాలో బైటపడ్డాయి. వీటిని మద్రాసు మ్యూజియంలో భద్రపరిచారు. తూర్పు చాళుక్యుల బంగారు నాణేల మరొక గుట్ట 1896లో గూడూరులో బైటపడింది. ఆశ్చర్యకరంగా, ఈ రాజవంశం బంగారు నాణేలు 1933లో బర్మాలోని అరకాన్ తీరంలో సుదూర దీవులలో వెలుగులోకి వచ్చాయి. ఇది వేంగి చాళుక్యులు, అరకాన్ రాజుల మధ్య సముద్ర వాణిజ్యాన్ని సూచిస్తుంది. వేంగి చాళుక్యులు నాలుగు శతాబ్దాలకు పైగా పరిపాలించినప్పటికీ వారి నాణేలు చాలా అరుదు అని చెప్పవచ్చు. ఈ రాజవంశానికి చెందిన వెండి, బంగారు నాణేల ప్రాథమిక రూపకల్పన చిత్రం 3లో చూడవచ్చు.

చిత్రం 3: చాళుక్యుల (బాదామి, కళ్యాణ), కాకతీయుల వెండి, బంగారు నాణేల ప్రాథమిక రూపకల్పన ఒకేలా ఉంటుంది. వాటన్నింటికీ మధ్యలో వరాహం ఉంది. చాళుక్యుల కాలంనాటి నాణేల కైవారంలో రెండు శ్రీలు, రెండు కమలాలు ఉన్నాయి. కాకతీయ కాలంనాటి నాణేల కైవారంలో నాలుగు శ్రీలు, నాలుగు కమలాలు ఉన్నాయి. నాణేలపై కాకతీయ ఇతిహాసాన్ని వెల్లడించడానికి రెండు చిహ్నాలు, వేంగి, కళ్యాణి చాళుక్యుల ఇతిహాసాన్ని వెల్లడించడానికి నాలుగు చిహ్నాలు ఉన్నాయి. ఇతిహాసం అసంపూర్ణంగా ఉన్నప్పటికీ, పాలకులను వారి బిరుదులలో పేరుతో గుర్తించవచ్చు. ★

డాఁ। దేమె రాజారెడ్డి
న్యూరో సర్జన్, అపోలో

గణపతి దేవుడు

27

బాణాపూండి అగ్రహార గ్రామం. బ్రాహ్మణ వీధి. కందెనవోలు రాజ్యం.

ఉదయం రావడం రావడం భగభగలాడిపోతూ వచ్చాడు సూర్యభగవానుడు. సంధ్య వార్చుకుని పళ్లెం, గిన్నె లోపల పెట్టి పిలక సవరించుకుంటూ అరుగు దిగి బయటకు వచ్చి పైకి చూసి సూర్యునికి నమస్కరించాడు శరభయ్య శర్మ. ఎప్పటిలాగే చిటపటలాడిస్తూ చిరాగ్గా చూశాడు సూర్యదేవుడు. ఆ లిప్తకాలానికే శర్మకు చమటలు పట్టాయి. శరీరం కాస్త తూలింది. భోజనం అనే నాలుగు మెతుకులు తిని మూడు రోజులయ్యింది. బలవంతాన కళ్లు మూసుకుని కాళ్లు నిలదొక్కుకుని రెండు,మూడు లిప్తల కాలం అలాగే నిలబడి.. కళ్లు తిరగడం ఆగాక కాస్త కుడి ఎడమలుగా అటూ ఇటూ.. రెండు మూడు అడుగులు వేశాడు. ఏ ఇంట్లోనూ పొయ్యిలో నుంచి పిల్లి బయటకు వచ్చినట్లు లేదు. అసలు ఊళ్లో పిల్లులు ఉంటేగా.. ఎప్పుడో తినేశారు అనుకున్నాడు నిర్లిప్తంగా.

కరవు కరాళనృత్యం చేస్తోన్న ఆరవ ఏడాది ఇది.

బ్రాహ్మణ వీధిలో దాదాపుగా పది ఇళ్లు ఉంటాయి. అందరూ వేదాధ్యాయులే. అందరూ బాణాపూండి అగ్రహార గురుకులంలో ఉపాధ్యాయులు. ఒకరిద్దరు పూజారులు. ఒకరిద్దరు పాఠాలు చెప్పడమేకాక వ్యవసాయం కూడా చేస్తున్నారు.

పది ఇళ్లూ ఒకే వీధిలో పెద్ద పెద్ద చావడులతో.. విశాలమైన గదులతో ప్రహరీ గోడలతో ఉంటాయి.

మత్తి భానుమూర్తి

ఎప్పుడూ నిండా విరబూసిన పూలమొక్కలతో.. పచ్చగా ఏపుగా ఎదిగిన మామిడి, అరటి, పనస, సపోటా చెట్లతో నిండి ఉండేవి. ఆ చెట్ల మధ్యగా పూరి కప్పు అయినా చక్కని పర్ణశాలల్లా కనిపించేవి ఆ బ్రాహ్మణ గృహాలు. ప్రహరీలు అలాగే ఉన్నాయి కానీ కాని దొడ్లో పచ్చదనం లేదు. అసలు చెట్లే లేవు. ఇల్లు కూడా కప్పు సగానికి సగం ఊడిపోయి ఉంది. పట్టించుకునే నాథుడే లేడు.

వెనగ్గా ఇంటి అరుగులపైకి పిల్లలు వచ్చినట్లుగా గలగల శబ్దం విన రావడంతో వెనక్కు తిరిగాడు శరభయ్య.

ప్రధాన గృహం పక్కగా కుడి, ఎడమ, వెనుక మూడు కుటీరాలున్నాయి. వాటి నిండా గోలగోలగా దాదాపు వందమంది విద్యార్థులుంటారు ఎప్పుడూ. ఇప్పుడు కరవు వల్ల అందరికి వారి వారి ఊళ్లకు పంపేశాడు. మిగిలింది అనాథలైన ఐదుగురు యువకులు. తన కన్నబిడ్డలు ముగ్గురితో కలుపుకొని ఏడుగురు మగపిల్లలు, ఒక్క ఆడపిల్ల. అంతా అరుగుపై కూర్చుని బయట నిలబడిన శరభయ్యను చూస్తున్నారు.

వారి చూపుల్లో ఆకలి.. ఆకలి.. ఆకలి..

వాళ్ల వైపు చూడలేక వీధి వైపు తిరిగాడు. ఇటు చూసినా చూడలేక కళ్లు మూసుకున్నా ఒక్కటే దృశ్యం.. ఒక్కటే శబ్దం.. ఆకలి.. ఆకలి.. ఆకలి..

మహాపండితుడు కర్లపాలెం శరభయ్యశర్మ ముత్తాత రామేశశర్మకు అప్పటి మహారాజు విద్యా గురుకులం నిర్వహించే షరతుపై ఈ గ్రామాన్ని దేవమాన్యంగా ఇచ్చాడు. అప్పటి నుంచి కొందరు కాపులు గ్రామంలో పొలాలను సాగుచేస్తూ పండిన పంటలో శరభయ్యశర్మకు, అలాగే అన్ని వృత్తులవారికి వారి వారి వాటా ఇచ్చి మిగిలింది తాము తీసుకుంటున్నారు.

కరవుతో మూడేళ్లుగా ఎలాగోలా నెట్టుకొచ్చిన రైతులు, వృత్తులవాళ్లు కూడా మెల్లమెల్లగా మూటాముల్లె సర్దుకుని వలస వెళ్లిపోయారు. ఊరిలోని మొత్తం పది వీధుల్లో ఒక్కొక్క ఇంట్లో ఒకరో ఇద్దరో.. అదీ ముసలివాళ్లు.. క్షణం తీరిక లేని యమభటుల కోసం కాచుకుని కూర్చున్నవాళ్లు..

బ్రాహ్మణ వీధిలోకూడా ఏడుగురు "మా అత్తింటివారు రమ్మని కబురు పెట్టారు శరభయ్య గారూ.. కరవు తగ్గాక వస్తాం.." నమస్కరించి వెళ్లిపోయారు. అత్తింటివారు, అన్నదమ్ములు, బంధువులు.. వాళ్లకు మాత్రం కరవు లేదా..? విషాదంగా నవ్వుకుని వీడ్కోలు చెప్పాడు. వాళ్లు ఎక్కడికి వెళ్లారో.. ఎలా బతుకుతున్నారో.. ఊహించడం కంటే పైకి చూసి ఓ దణ్ణం పెట్టుకోవడం మేలు.

"అలా వీధిలో నిలబడ్డారేం.. ఇలా వచ్చి అరుగుపై కూర్చోవచ్చు కదా.."

భార్యామణి కాంతమ్మ.. లోపలినుండి బయటకు వచ్చింది.

అప్పటికే కాళ్లు పీకుతున్నాయి. చూసి చూసి మెల్లగా వెనకడుగు వేశాడు నలభై ఏళ్ల శరభయ్య శర్మ. నిత్యమూ ఈ పాటికి నాలుగైదు పల్లకిలో.. అశ్వరథాలో తన ఇంటి ముందు ఆగేవి. జాతకాల కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం, సమర్త ముహూర్తాల కోసం బిలబిలమంటూ గుంపులు గుంపులుగా జనం వచ్చేవారు. తాంబూలంలో నాలుగైదు నాణేలు, అంతో ఎంతో బంగారపుముక్క పెట్టి చేతికిచ్చి భక్తిగా కాళ్లకు సాష్టాంగ నమస్కారాలు చేసి కళ్లకద్దుకుని వెళ్లేవారు.

ఈ మహత్తర కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయి ఏడాది అయినా అదో కలలా ఉంది ఆయనకు.

"ఈ రోజయినా వస్తాడా.. రాములయ్య??" అంది కాంతమ్మ.

"రావాలి. రెండో రోజే వస్తానన్నాడు. మరి వారం అయ్యింది. చ్చ్.." ఆశ, నిరాశ జమిలిగా వేసి చెప్పాడు.

కాంతమ్మే కాదు పిల్లలు కూడా విన్నారు. ఆమె వైపు చూశారు. కాస్త ఊపిరి పీల్చుకునే సంగతి ఏవిటంటే పిల్లలంతా మరీ చిన్నవాళ్లు, పసివాళ్లూ కాదు. 'అమ్మ ఆకలి.' 'నాన్నా.. ఆకలి' అని ఏడవడానికి. పెద్దవాళ్లతో పాటే నిశ్శబ్దంగా లోలోన ఏడుస్తున్నారు గుక్కలు పట్టి ఆకలితో.

రాములయ్య అగ్రహారపు ప్రధాన కౌలుదారు. శరభయ్యకు అనుంగు బంటు. ఇద్దరిదీ ఒకే మాట. రాములయ్య బళ్లపై ఎంత ధాన్యం తోలితే అంతే తన వాటాగా కళ్ల కద్దుకుని తీసుకుంటాడు శరభయ్య. మూడేళ్లుగా తన కుటుంబాన్నే కాదు శరభయ్య కుటుంబాన్ని కూడా పస్తులు పెట్టకుండా తన వల్ల అయినంత ధాన్యం తెచ్చి ఇస్తున్నాడు రాములయ్య.

వారంనాడు భార్యాపిల్లలను అత్తారింట దింపి కొంతధాన్యం తెస్తానని వెళ్లిన వాడు మళ్లీ ఇప్పటివరకు రాలేదు.

అతని కోసమో.. లేక యమభటుల కోసమో

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

ఎదురుచూడటం తప్ప మరో మార్గం తెలియదు శరభయ్యకు.

అందరూ అలాగే కాలే కడుపులతో కాస్త కాస్త నీళ్లతో గొంతు తడుపుకుంటూ పడుకున్నారు. ఆయన మాత్రం వీధి మలుపుపై చూపు నిలిపి అలాగే అరుగుపై రెప్పవేయకుండా కూర్చుని ఉన్నాడు.

అప్పుడు కళ్లముందు జరిగిందిది.

అర్ధరాత్రి దాటుతున్నవేళ పక్క ఇంటినుంచి దేమునిభట్టు బయటకు వచ్చాడు. తనతో పాటు వీధిలో మిగిలి ఉన్న ఇద్దరిలో ఒక పండితుడాయన. అటూఇటూ తిరిగాడు. ఏదో ఆలోచిస్తున్నట్లు ఇంటి వెనుకకు వెళ్లాడు. దొడ్డి నుండి మండుతున్న కట్టె పుచ్చుకుని తిరిగి వచ్చాడు. అటూఇటూ చూడకుండా కట్టెతో తన ఇల్లు అంటించాడు. బాగా మంటలు లేచాక తను కూడా లోపలికి వెళ్లిపోయి తలుపులు వేసుకున్నాడు దేమునిభట్టు.

దిగ్గున లేచాడు శరభయ్య. కళ్లు తిరిగి నట్లయ్యింది. తిండిలేక నోరు కూడా పెగల్లేదు. ఏమీ చెయ్య లేక తన ఇంటిని తనే కాల్చుకుని కుటుంబ మంతా ఆ మంటల్లో చనిపోతోందని అర్థమైంది.

స్పృహ తప్పాడు శరభయ్య. తిరిగి స్పృహ వచ్చే సరికి తెల్లారింది. దేముడిభట్టు ఇల్లంతా చిన్న బూడిద కుప్పలా కనిపిస్తోంది. ఊరు ఊరంతా వెదికితే పాతికమంది ముదుసలివాళ్లు మాత్రమే ఉన్నారు. వాళ్లే వచ్చి చూస్తున్నారు విషాదంగా.

ఇల్లు తగలబడుతుంటే ఆర్పేవాళ్లు కూడా లేరు. రెండిళ్ల అవతల మరో ఇల్లు ఉంది. అది కలవయా చారి నివాసం. 'అతనికి నా అన్నవారెవ్వరూ లేరు' అని అందరికి చెబుతాడు. అదే ఇపుడు అతనికి ఇబ్బంది అయ్యింది. ఎక్కడికీ వెళ్లకుండా ఊళ్లోనే ఉండిపోయారు.

ఆ రోజు కూడా రాములయ్య రాలేదు.

ఆ రాత్రి అరుగుపై కూర్చుని రాములయ్య కోసం చూస్తూ రోజులాగే నేలపై వాలి నిద్రపోయాడు. ప్రక్కన ఎవరో కదిలితే చివ్వున లేచాడు.. "రాముల య్యా.. వచ్చావా.." అంటూ.

భార్య కాంతమ్మ. "నేనే పడుకోండి. నిద్ర పట్టక పోతే బయటకు వచ్చాను." అంది. పక్కకు తిరిగి పడుకున్నాడు. కాలువ కడుతున్న కళ్ల నీరు కనిపించకుండా. కొంగు అందించింది తుడుచుకో మన్నట్లు.

పైటతో పాటు ఆమెను కూడా దగ్గరకు పొదువుకుని మౌనంగా పడుకున్నాడు.

అప్పుడంది కాంతమ్మ మెల్లగా..

"మనం కూడా ఇల్లు తగలేసుకుందామా??"

* * *

ముందు నడుస్తున్నాడు శరభయ్యశర్మ. వెనగ్గా భార్య, కూతురు.. ఆ వెనగ్గా మగపిల్లలు..

అంతా నడిచి నడిచి నీరసించి పోయినా రొప్పుతూ మెల్లగా నడుస్తూనే ఉన్నారు. ఊరు దాటాక అక్కడెక్కడో అడవుల్లా ఉన్న చెట్ల నుండి ఆకులు తెంపి నోట్లో వేసుకున్నారు. రుచి తెలియడంలేదు కానీ అదేదో కాస్త కడుపులో పడ్డట్టయ్యింది. అందరూ ఆ తెలియని చెట్లపై పడి ఆకులన్నీ దూసి ఆబగా తినేశారు. పెద్దలకు కూడా పంచారు. శర్మ, కాంతమ్మ కూడా గబగబా తిన్నారు. అందరూ కాస్త ఊపిరి పీల్చుకున్నారు.

ఇల్లు వదలడం మంచిదయ్యిందనిపించింది అందరికి. అలాగే నడుచుకుంటూ, అక్కడక్కడా చెట్లను చూస్తూ వాటికున్న ఆకులో.. పళ్లో.. తింటూ కాస్త ఆకలి తీర్చుకుంటూ ముందుకు పోతున్నారు. ఎక్కడికి వెళ్లాలో తెలియదు. కేవలం ఆకలి.. ఆకలి. అది తీరితే చాలు. ఈ అడవిలోనే గడప వచ్చు అను కున్నాడు శర్మ. ఆ రాత్రి అడవిలోనే పడుకున్నారు. ఇప్పుడు ప్రాణభయం లేదు. జంతువులు మీద పడి చంపినా ఏమైనా ఫర్వాలేదు. పిల్లాది మొదలు అందరూ ఆకలి కంటే చావే నయం అన్నట్లున్నారు.

కానీ ఆ రాత్రి అనుకోని సంఘటన జరిగింది.

రాత్రివేళ అందరికి నోరు నొప్పి. దాహం. కాసేపటికి అందరికి నోరు పుండులా అయిపోతోంది. తిన్న ఆకులు ఏవో సరిపడలేదు. అందరూ నోరు తెరుచుకుపోయి లోపల అంతా పుళ్లు పడ్డట్లు అయిపొయింది. మింగలేక కక్క లేక నోరు తెరుచు కుని రాత్రంతా నిద్ర లేకుండా కూర్చుండిపోయారు. దగ్గరలో మందు మాకూ దొరికే అవకాశం లేదు. ఉదయానికి పిల్లలకు జ్వరం.. పెద్దలకు తీవ్ర తలనొప్పి.. అలా పడి ఉన్నారు అక్కడే ఆ అడవి మధ్యలో.. ఓ చెరువు ప్రక్కన.

ఓ ప్రక్క ఆకలి.. మరో ప్రక్క జ్వర తీవ్రత.. పిల్లలు బాధతో విలవిలలాడి పోతున్నారు.

ఆ మర్నాడు పగలు కాస్త నోటి పూత తగ్గింది అందరికి. కాని ఆకలి తీవ్రత దారుణంగా ఉంది. అప్పుడే అవతలగా ఏదో కాలుతున్న కమురు వాసన. ఆ వాసన ఏదో జంతువును చంపి కాలుస్తున్నట్లుగా శర్మ, కాంతమ్మ గుర్తించాడు.

అందరూ నోరు ఆర్చుకుపోయి ఆకలితో కళ్లు తిరుగుతూ ఏ క్షణమైనా చనిపోయేలా ఉన్నారు.

కాంతమ్మ మెల్లగా లేచింది. ఆ వాసన వస్తున్న వైపుగా వెళ్లింది. దూరంగా గిరిజన భార్యా భర్తలు ఏదో జంతువును చంపి తినడానికి కాల్చుకుంటు న్నారు.

వెళ్లి వెళ్లి వాళ్లముందు సాగిలపడిందామే. "అయ్యా.. అమ్మా.. నా పిల్లలు ఆకలితో చనిపోయేలా ఉన్నారయ్యా. దయచేసి తినడానికి ఏవైనా.. ఏదైనా సరే. ఇంత.. ఇంత పెట్టండయ్యా. లేకుంటే పిల్లలు చనిపోతారయ్యా.."

ఏడుస్తోంది. వారి ముందు చిన్నగా మొదలై గుక్కలు పట్టి ఏడుస్తోంది.

ఏదో జంతువు మాంసం తినబోతున్న ఆ జంట ఆమె ఏడుపు చూసి వేగంగా ఆమె వద్దకు వచ్చారు.

"ఏరి.. యాడ పిల్లోల్లు?" అన్నాడా మనిషి.

వెనక్కు వేలితో చూపింది. అక్కడకు ఆ దంపతులు పరిగెత్తారు. శర్మతో సహా అందరూ నేలపై పడి ఉన్నారు. దగ్గరకు వచ్చిన వాసనతో అంతా కళ్లు తెరిచారు. ముందు ఆడపిల్లకు.. తర్వాత మగ పిల్లలకు నోటికి చిన్నచిన్న ముక్కలుగా అందించారు. ఏదో తినడానికి నోట్లోకి దగ్గరగా రాగానే అదేవిటో పట్టించుకోకుండా ఆబగా నోరు తెరిచారు. నోట్లో ఎవరో పెట్టింది తినేశారు. ఉడికిన ఆ పదార్థం బహురుచిగా తోచింది. మళ్లా మళ్లా నోరు తెరుస్తూ పెట్టింది పెట్టినట్లు అంతా తినేశారు.. శర్మతో సహా.

"మావు మల్లీ ఏ పిట్టనో పిల్లినో సంపి తింటాం. మీరు సూత్తే బాపనోల్లు లెక్క ఉన్నరు. పాపం.. ఏం తింటారో ఏవో.." అనుకుంటూ ఆ గిరిజన జంట వెళ్లిపోయారు.

చాలా సేపు ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. మౌనం.. మౌనం!!

మహా పండితుడు, వేదవేదాంగవేత్త అయిన శరభయ్యశర్మ జంతుమాంసం తిన్నాడు. స్వయంగా భార్యే అందుకు సహకరించింది. ఆయన శిష్యులు, కడుపున పుట్టిన పిల్లలు కూడా తిన్నారు.

దీనిని ఎలా తీసుకోవాలి!? ఎవ్వరూ మాట్లాడు తోంది లేదు. కాని ఆ రోజంతా ఆక్కడే ఆ చెరువు ఒడ్డున అడవిలోనే ఉన్నారు. కారణం.. పిల్లలకు జ్వరాల వల్ల నడవడం చాలా కష్టంగా ఉంది.

రాత్రి మళ్లీ ఆ గిరిజన జంట వస్తారేమోనని పిల్లలు ఆశగా చూశారు. కానీ రాలేదు. అలాగే పడుకున్నారు.

అర్ధరాత్రికి ఎప్పటికో శర్మకు నిద్ర పట్టింది. కాసేపటికి తన పాదాలు ఎవరో ముట్టుకున్నట్లు తోచి కళ్లు తెరిచాడు. కాంతమ్మ ఆయన పాదాలకు నమస్కరిస్తోంది. ఆశ్చర్యం నుంచి తేరుకునేసరికి దగ్గరలోని చెరువులో పెద్ద శబ్దం..

అప్పుడు అర్థమైంది... ఎందుకు కాళ్లకు నమస్కరించిందో..

ఆమె ఆత్మాహుతి చేసుకుంది. చివ్వున కూతురి కోసం చూశాడు. ఆమె కూడా లేదు. ముందు పిల్లను తోసి తర్వాత తను ఉరికింది.

గుండెలు అవిసేలా అరిచాడు శర్మ.. పిల్లలు లేచి వచ్చి జరిగింది చూసి గుక్కలు పట్టి ఏడ్చారు.

అది అరణ్యరోదన..

ఉదయం ఆ గిరిజన జంట వచ్చారు. ఏదో జంతువు మాంసం తెచ్చారు. ఆలోచించకుండా శర్మ, పిల్లలతో ఆరగించాడు. కాంతమ్మ చనిపోయిందని తెలిసి వాళ్లిద్దరూ ఎంతో బాధ పడ్డారు.

"జంతుమాంసం తినకూడదు అనుకుంటే ఎట్టా.. పేనాలు ముఖ్యమా.. మానం ముఖ్యమా సావీ.."

ఆ జంట శర్మ బృందానికి మరో రెండు రోజులు ఉదయం, రాత్రి ఇలాగే జంతు మాంసం తెచ్చి పెట్టారు.

మూడవరోజు శర్మ అన్నాడు. "బాబూ.. మీరేవ్వరో దైవస్వరూపులు. దయచేసి ఇదిగో ఈ పిల్లల్లో ఇద్దరిని మీతో తీసుకుపోయి పిట్టలను కొట్టడం నేర్పండి. జీవితానికి పరమార్థం ఏవిటో నాకిప్పుడు తెలిసింది. గ్రంథాలు పఠిస్తే కాదు.. ఆకలి.. ఆకలే దేవుడు. దానికంటే దేవుడు లేడు. వీళ్లను బ్రాహ్మణ్యం నుంచి బయటకు తీసుకుపోండి."

అతని కొడుకు, ఓ శిష్యుడు వాళ్లతో వెళ్లడానికి సిద్ధమయ్యారు.

"ఒక్కక్షణం ఆగండి.." అంటూ గిరిజనుడి వద్ద ఉన్న కత్తితో పిల్లలకున్న పిలకలను స్వయంగా తీసి వేశాడు. ఆయన కూడా పిలక తీయించుకున్నాడు.

"వెళ్లండి. ఒరే. ఎక్కడైనా క్షేమంగా బతకండి.." అన్నాడు వాళ్లను చూడకుండా.. చెరువు వైపు చూస్తూ.

ఆయనిప్పుడు స్థిరంగానూ నిర్ణయాత్మకంగానూ కదులుతున్నాడు. ఆ అడవిలోనే కలయదిరుగుతూ మరో గిరిజన బృందంతో మరో ఇద్దరిని పంపించి వేశాడు.

అలా పిల్లలందరికి తలో దారి చూపించిన అగ్రహారీకుడు శరభయ్యశర్మ.. ఒక్కడిగా మిగిలాడు. వెదుకుతూ, వానన పీలుస్తూ పోతూ.. ఓ మాదిగవాడలోకి వెళ్లి చచ్చిన గేదె కళేబరాన్ని ముక్కలుగా కోసి మంటపై కాలుస్తున్న మాదిగ బృందానికి సాష్టాంగ నమస్కారం చేశాడు. తనూ మాదిగనేనని.. తనకు ఇంత ముద్ద పెట్టమని.. వాళ్లకు బానిసగా ఉంటానని అభ్యర్థించాడు.

అప్పటినుండి శరభ అనే మాదిగ వానికి తిండికి లోటు లేకుండా పోయింది.

కరవు గొప్పది.. దేవుడంత గొప్పది. వృత్తుల ఆభిజాత్యాన్ని, మనిషి తన చుట్టూ తానూ నిర్మించు కున్న కుహనా విలువలను నిర్దాక్షిణ్యంగా అణిచేస్తుంది. బతకడం నేర్పుతుంది. కరవు గొప్పది. ఇది నిర్వివాదాంశం!

* * *

సాతులూరు గ్రామం, మానుకోట రాజ్యం..

ఏడవ ఏడాది కరవు వచ్చి..

ఊరంతా యమకింకరుల పద ధ్వనులు.. ఏ ఇంటి నుండి ఎప్పుడు చావు ఏడుపు వినిపిస్తుందో తెలియదు. ఊరంతా నిర్మానుష్యం.. ఆవులు, ఎద్దులు, గేదెలు, దూడలు, కుక్కలు, కోళ్లు, మేకలు, పిల్లులు, బాతులు అన్ని జనం తినేశారు. చచ్చినవాళ్లు చావగా శవాలు కాబోతున్న జనాలు మాత్రమే ఊరిలో మిగిలారు.

ఆ రోజు గ్రామమంతా చాటింపు. ఏదో వినబడు తోంది.



"గ్రామస్తులందరికీ విన్నపం.. గ్రామ సమయ కచేరివద్ద గంజిపోస్తున్నాం. అందరూ రావలసినది.."

కాసేపు నిశ్శబ్దం.. ఆ జీవశవాలు ఒక్కరొక్కరుగా బయటకు వచ్చి అదిరే గుండెలతో కళ్లు పెద్దవి చేసి ఆ కచేరి వైపు చూస్తున్నారు. నిజమా, అబద్దమా.. కలా, నిజమా.. అన్నట్లు.

గుర్రాలు పూన్చిన బళ్లపై పెద్ద పెద్ద ఇత్తడి కాగులు కనిపించాయి గ్రామస్తులకు. ఆ వచ్చినవాళ్లు ఆ బరువైన ఇత్తడి కాగులను దించడం చూస్తూనే అవి నిజంగానే గంజితో బరువెక్కినవని అర్థమై ఇక పరుగులు, అరుపులు.. ఏడుపులు పెడబొబ్బలు. ఆ గుర్రాలబండి చుట్టూ కూడిపోయి ఏడుస్తున్నారు. శరీరాలపై బట్టలేదు. ఏదో నడుము వద్ద చిన్న గుడ్డ పీలిక.. జుత్తు జడలు కట్టి.. కళ్లు పుసులు కట్టి.. పెదాలు పగుళ్లిచ్చి.. శరీరం అంటే తోలు కప్పుకున్న ఎముకల గూళ్లు.. అవి ఊగిపొతున్నాయి. అందరూ కదులుతున్న శవాల్లా ఉన్నారు. నీళ్లు కారుతూ చంచలములై కదలాడుతున్న గాజుకళ్లతో.. పిడచకట్టుకుపోయిన నాలుక పాము నాలుకలా లోపలికి బయటకు కదలుతుంటే.. ముందు కొంచం గంజి పోస్తే ప్రాణాలు నిలుపుకుంటాం అన్నట్లు చేతులు చాచి దోసిలి పట్టి ఊరు ఊరంతా ఆ బండి వద్దకు వచ్చేశారు. వచ్చిన కొందరు వెనక్కు పరిగెత్తి ఇంటి నుంచి చెంబులు, కడవలు, సత్తు గిన్నెలు పట్టుకుని మళ్లీ అదే వేగంతో వచ్చిపడుతున్నారు. గంజి తెచ్చిన వారు వాళ్ల పరిస్థితి తెలుసునన్నట్లు తాపీగా వేగంగా గంజిపోయడానికి బల్లలపై గంజి బానలను పెట్టి గరిటేలతో సత్తు గిన్నెలతో గంజి పోస్తూ అందరికి అందించసాగారు. అందరూ ఆబగా తాగగా కొందరు పొలమారి కక్కుకున్నారు. కొందరూ తాగుతూ గుక్కలు పట్టి ఏడ్చారు.

ఇది అన్ని గ్రామాలలో అన్ని స్థలాలలో.. అన్ని నాడులలో, అన్ని మండలాలలో, అన్ని రాజ్యాలలో మొత్తంగా ప్రారంభమై క్రమక్రమంగా అన్ని గ్రామాలకూ విస్తరించాయి.

మరి కొన్నిరోజుల తర్వాత అన్నిగ్రామాలలో ఆయా గ్రామసమయాల ఆధ్వర్యంలో ఆ గ్రామంలోనే గంజి కాచేలా ఓ వారానికి సరిపడా బియ్యం, తదితర వస్తువులు అందజేస్తున్నారు.

కాస్త ఆకలి తీరాక, అన్ని గ్రామాలలో అన్ని రాజ్యాల్లో అందరికి కలిగిన సందేహం ఒక్కటే.

ప్రతి నిత్యమూ మూడు పూటలా గంజి వండి పోస్తున్నది ఎవరు అని.

మహామండలేశ్వరుడు శ్రీశ్రీశ్రీ గణపతిదేవ మహారాజులని.. ఆయన తరఫున అంకాలశెట్టి అని.. ఆయన తరఫున శ్రేణి సభ్యులైన వందలాది శెట్టిలు ఎక్కడికక్కడ గంజికేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక సమయశెట్టి ఆధ్వర్యం లో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారని.. ఇప్పుడు ఏ గ్రామంలో కూడా ఆకలి చావులు లేవని.. గంజి పోస్తున్న వీరంతా సాక్షాత్తూ దేవుళ్లేనని అందరిపైనా పెద్దదేవుడు గణపతిదేవుడని గ్రామ గ్రామాన చెప్పుకుంటున్నారు.

అయితే ఈ కరవు వికటాట్టహాసం చేయకముందే మహారాజులను హెచ్చరించినవాడు ఒక పెద్ద మనిషి ఉన్నాడు. ఆయన డిండిమ!!

* * *

సాధారణంగా కరవు అనేది ప్రారంభమైన మొదటి ఏడాది ఎవ్వరూ గుర్తించలేరు. రెండో ఏడాది అనుమానం రైతులలో కలుగుతుంది కాని పాలనా వ్యవస్థ ఎప్పటిలాగే 'నా పన్నులు నాకు కట్టు' అనే తన ప్రధాన కార్యాన్ని కొనసాగిస్తుంది. వాణిజ్య వ్యవస్థ మరిన్ని లాభాలను పొందుతుంది. కారణం పంటలు తగ్గినప్పుడు సరుకు సరఫరా తగ్గుతుంది కాబట్టి అదే కావాలనే వారి కోరిక పెరుగుతుంది. అది ధరలు పెంచి కొనగలిగిన వారికే అమ్ముతారు. తద్వారా అధిక లాభాలను పొందుతూ రైతుల బాధను గుర్తించలేరు. సాధారణంగా వర్షం అనేది ప్రతి ఏడాది ఒకే విధంగా కురవదు. ఈ ఏడాది ఈ రాజ్యంలో ఎక్కువ కురిస్తే ఆ రాజ్యంలో తక్కువ కురుస్తుంది. నదుల పరిస్థితి కూడా అంతే. ఎగువ రాజ్యాలలో వర్షం ఎక్కువ కురిస్తే కృష్ణ, గోదావరి, తుంగభద్ర, పెన్నా తదితర ప్రధాన నదులు, వాటి ఉపనదులు నిండుకుంటాయి. రైతులు మురిసిపోతారు. మరో ఏడు ఎగువ రాజ్యాలలో తక్కువ కురిస్తే తమ ఖర్మ అని సరిపెట్టుకుంటారు.

మూడో ఏడు నుండి అన్ని ప్రాంతాలలో ఇదే పరిస్థితి అన్న సంగతి బయల్పడుతుంది. కాని మహారాజులకు అది చేరదు. కేవలం పన్నులు ఎగ్గొట్టటానికి రైతులు అబద్దాలు చెబుతున్నారు అని వారి పన్నువసూలు నియోగులు చెబుతారు. అలా పాలకులకు తెలిసే అవకాశం లేదు. లాభాలు చవి చూస్తున్నవణిజులు తెలిసినా పట్టించుకోరు.

కాని పట్టించుకున్నవాడు అంకాల శెట్టి. అతనికి తెలియజెప్పినవాడు డిండిమ.

ఒకనాడు అతని కోష్టాగారం చాలా హడావిడిగా ఉంది. అవతలగా ఉన్న కార్యాలయం చావిడిలో ఉన్నతాసనంపై కూర్చుండి మొత్తంగా కళ్లముందు కనిపిస్తోన్న దృశ్యం.. వస్తూపోతున్న వందలాది ఎడ్లబళ్లు, సరుకుల పెరికె సంచులు దింపుతున్న పనివాళ్లు, లెక్కలు రాసుకుంటున్న కరణీలు..

మొత్తంగా దుమ్మురేగుతూ చాలా గోల గోలగా ఉంది.

అందుండి ఆ దుమ్ము నుండి దగ్గరకు వచ్చేవరకు ఓ పరిచితుడిని గుర్తించలేదు అంకాల.

గుర్తించగానే ఉలిక్కిపడ్డాడు.

ఆ మనిషి డిండిమ!

"వందనాలు శెట్టిగారికి.." అన్నాడు చూరు క్రిందగా నిలబడి.

(సశేషం)

హిందూ బంధువులందరికి
శ్రీ ఏరాభవ నామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి
శుభాకాంక్షలు...

RESPECTED ADVOCATES
I am contesting for the post of
GENERAL SECRETARY
of the **Rangareddy District Court**
Bar Association
in the forthcoming
elections scheduled for
26 March 2026

I humbly seek your
valuable support and
encouragement.
Thanking You

RAVIKUMAR VODYARAPUR
Advocate
Cell: 9177377775

అనంత మరో బి

కాలం నిత్యనూతనం. దానికి పాత, కొత్త భేదం లేదు. ఎప్పటికప్పుడు ముస్తాబై మనలో ఆశలు, ఆశయాలు నింపుతూనే ఉంటుంది. అనంత సింధువులో 'శ్రీ విశ్వావసు' బిందువై ప్రభవాది ఆరు పదుల వత్సరాల కాలచక్రంలో 40వదిగా శ్రీ పరాభవ నామ సంవత్సరం మరోసారి కొలువు దీరుతోంది. చాంద్రమానం ప్రకారం, ఉగాది ఏ వారం వస్తే ఆ వారాధిపతి ఆ సంవత్సరానికి రాజు. అలా శ్రీ పరాభవ నామ సంవత్సరానికి గురుడు రాజు. 'పరాభవం' అంటే అవమానం అని సాధారణ అర్థం. పేరును బట్టి ఈ ఏడాది ప్రజ పరస్పరం శంకించుకుంటూ మనుగడసాగించే అవకాశం ఉందని, అయితే గురుడు రాజు కావడం వల్ల శుభప్రదంగానే ఉంటుందని పంచాంగకర్తలు అభిప్రాయపడుతున్నారు. దేశం ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాలు సహా వివిధ రంగాల్లో బలం పుంజుకుంటుందని రాశిఫలాలు చెబుతున్నాయి.

యుగ గణాంకాల ప్రకారం, మనం ప్రస్తుతం వైవస్వత మన్వంతరంలోని 28వ మహా యుగపు కలియుగంలో ఉన్నాం. సూర్య సిద్ధాంతం ప్రకారం, సృష్టి ఆరంభమై 1,95,58,85,128 సంవత్సరాలు చాంద్రమాన పంచాంగ కర్తల ప్రకారం, కలియుగం ప్రారంభమై ఇది 5,128వ సంవత్సరం. ఉగాది నూతన సంవత్సరానికి ఆరంభం కనుక 'సంవత్సరాది' అనీ వ్యవహరిస్తారు. 'ఉగస్య ఆది ఉగాది'... 'ఉ' అంటే నక్షత్రం, 'గ' అంటే గమనం. 'ఉగ' అంటే.. నక్షత్రం గమనం, జన్మ, ఆయువు అనే అర్థాలు ఉన్నాయి. నక్షత్రాలు, గ్రహాల గమనం ఆధారంగా జన్మ వివరాలు, రాశిఫలాలు తదితరాలు అంచనావేసే రోజు అనే అర్థంగా చెబుతారు. శిశిరం తరువాత ప్రకృతి కొత్త అందాలు సంతరించుకుంటుంది. ఈ రుతువుతో ప్రారంభమయ్యే చైత్రంలో ప్రకృతి నూతనంగా వికసించినట్లే మనుషులు కొత్త దుస్తులను ధరించి, నూతన ఆలోచనలతో ముందుకు సాగుతారని స్థూలంగా చెబుతారు.

'చైత్రే మాసే జగద్బ్రహ్మా ససర్జ ప్రథమే హని
శుక్లపక్షే సమగ్రం తు తదా సూర్యోదే సతి'

(చైత్రమాస శుక్లపక్ష ప్రథమ దినం సూర్యోదయ వేళ బ్రహ్మదేవుడు జగత్తును సృజియించాడు)అని చతుర్వర్గ చింతామణి తదితర ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కృతయుగం వైశాఖ శుద్ధ తృతీయ నాడు, త్రేతాయుగం కార్తిక శుద్ధ నవమి నాడు, ద్వాపరయుగం శ్రావణ శుద్ధ త్రయోదశి నాడు, ఈ (కలి)యుగం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభమయ్యాయని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి.

ఋతువుల్లో తాను వసంతాన్ని(ఋతూనాం కుసుమాకరః..)' అని గీతాచార్యుడు చెప్పడాన్ని బట్టి ఉగాది ప్రాశస్త్యం అపారమని అంటారు. తెలుగు, కన్నడ, మరాఠీయులకు ఉగాది తొలిపండుగ. చాంద్రమానం రీత్యా ఇది సర్వ ప్రథమైన రోజు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో ఉగాదిగా, మహారాష్ట్రలో 'గుడిపాడ్వా'గా, తమిళులు 'పుత్తాండ'గా, మలయాళీలు 'విషు', బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్, సిక్కులు 'వైశాఖీ' అనీ పేరుతో... ఇలా వివిధ ప్రాంతాలవారు సంవత్సరాదిని జరుపుకుంటారు. రాష్ట్రాలను బట్టి పండుగ పేర్లు, ప్రాంతాలను బట్టి దానిని జరుపుకునే తీరు వేర్వేరుగా ఉండవచ్చు గానీ, నూతన సంవత్సరం ఆరంభం మాత్రం ఒక్కటే.



ఉగాది పర్వానికి పౌరాణిక, చారిత్రక, సామాజిక పర్వంగా అనేక విశిష్టతలు ఉన్నాయి. సోమకుడనే దానవుడు అపహరించిన వేదాలను కాపాడేందుకు శ్రీ మహావిష్ణువు చైత్ర శుద్ధ పాడ్యమి నాడే మత్స్యావతారం దాల్చాడని ఐతిహ్యం(దానిని స్మరించుకొంటూ ఆనాడు మత్స్యజయంతిని జరుపుకుంటారు.) శ్రీరామచంద్రుడు, ధర్మరాజు, మహావీరుడు విక్రమాదిత్యుడు, శాలివాహనుడు చైత్ర శుద్ధ పాడ్యమి నాడే పట్టాభిషిక్తుడయ్యాడు.

'నూతన సంవత్సర కీర్తనాద్వారంభం/ప్రతి గృహ ధ్వజారోహణం/నింబ పత్రాశనం/పత్సరాది శ్రవణం, నవరాత్రారంభః' అని ఉగాది నాడు ఆచరించవలసిన వాటిని 'ధర్మసింధు' పేర్కొంది. సంవత్సరాన్ని కీర్తించడం అంటే... గతించిన ఏడాదిలోని మంచి చెడులను సమీక్షించుకొని, కొత్త ఏడాదిలో శుభాల కోసం నిరీక్షించడం, ప్రతి ఇంటిని తోరణాలతో అలంకరించడం, ఇంటిపై ధ్వజాన్ని ఎగురవేయడం, వేపపూత ప్రసాదాన్ని స్వీకరించడం, పంచాంగ శ్రవణం.. ఉగాది నాటి విధులని తెలిపింది. సంవత్సరాదినాడు కలశస్థాపన చేసి నాలుగు రోజులపాటు దేవీపూజలు చేయడం వలన అవమృత్యుభయం ఉండదని 'ధర్మసింధువు' తెలియచేస్తోంది. ఈ పండుగ నాడు చేపట్టే పనులు సజావుగా సాగుతాయని అత్యధికుల విశ్వాసం. కొన్ని చోట్ల రైతులు వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి వ్యవసాయ పనులను లాంఛనంగా ప్రారంభిస్తారు. చలివేంద్రాలను ప్రారంభిస్తారు. సంవత్సరాది నాడు అతిథులకు, బాలసారులకు మజ్జిగ గాని, పానకం కానీ ఇచ్చినా పుణ్యప్రదమమని శాస్త్రవాక్కు.

సింధువులో ందువు

పితృదేవతలను స్మరించుకుంటూ తర్పణాలు వదులుతారు.

సృష్టి కర్తను, కాల సంబంధ పర్వదినం కనుక ఆదిత్యుడిని అర్చించి, ఇష్టదేవతారాధన తరువాత ఉగాది ప్రసాదం స్వీకరించాలని వేదజ్ఞులు చెబుతారు. కొత్త సంవత్సరంలో కలిగే సుఖదుఃఖాలకు, తీపిచేదు అనుభవాలకు ప్రతీక ఉగాది పచ్చడి. 'త్వామష్ట శోక నరాభీష్ట,మధుమాస సముద్భవ/నింబామి శోక సంతప్తాం మమశోకం సదాకురు'(మధుమాసంలో పుట్టి శోకబాధలను దరిచేరనివ్వని వేప కుసుమమా! నన్నెల్లప్పుడు శోకరహితుడిని చెయ్యి) అనే శ్లోకాన్ని పఠిస్తూ ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలని శాస్త్రవచనం. ఆరు రుచుల ఈ సమ్మిశ్రం మానవ జీవితంతో ముడిపడి ఉంది. కష్టసుఖాలను, సుఖదుఃఖాలను ఏకరీతిన స్వీకరించాలన్నదే దాని అంతరార్థం. ఈ ప్రసాదం వ్యాధి నిరోధకశక్తిని పెంచుతుందని, ఉగాది నుంచి చైత్ర పూర్ణిమ వరకు దీనిని స్వీకరించడం వల్ల అనారోగ్య లక్షణాలు పొడచూపవని, వాతపిత్త శ్లేష్మాల వలన కలిగే దోషాలు తొలగిపోతాయని ఆయుర్వేదం పేర్కొంటోంది. 'శతాయుష్యం వజ్రదేహం దదాత్యర్థం సుఖానిచ/సర్వారిష్ట వినాశంచ నింబకందళ భక్షణమ్' (వజ్రసమానమైన దేహం, దీర్ఘాయుష్షు లభిస్తాయి. సర్వ అభీష్టాలు తొలగిపోతాయి) అనీ చెబుతోంది. వేపపూత పచ్చడిని ఆరగించడం సకల అరిష్టాలకు విరుగుడు ('సర్వ అరిష్ట వినాశయ నింబకందళ భక్షణం') అని పేర్కొంటోంది.

ఈ ప్రసాదం తయారీలో వినియోగించే ప్రతి పదార్థానికి ఒక ప్రత్యేకత ఉందని వాటి వినియోగంలో తెలుస్తుంది. ఉదాహరణకు, బెల్లం–వేప కలిపి తినడం వల్ల దేహం వజ్ర సమమం అవుతుందట. చైత్ర పాడ్యమి నుంచి నవమి వరకు (వసంత నవ రాత్రులు) ఉప్పు,కారం, వగరు, చేదు, పులుపు, తీపి రుచులు కలగలసిన పచ్చడి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు అని శాస్త్రాలు చెబుతున్నాయి.

తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే ఐదింటి కలయికే 'పంచాగం'.

'తిథి ప్రోక్తం మనుబ్రహ్మ వారస్య మయసంభవం
నక్షత్రం త్వష్ట రూపంచ శిల్పయోగం తదైవచ
దైవజ్ఞం కరణం చైవ ఇత్యేతత్ అంగలక్షణం'

–మను బ్రహ్మ తిథిని, మయబ్రహ్మ వారాన్ని, త్వష్టబ్రహ్మ నక్షత్రాన్ని, శిల్పి బ్రహ్మ యోగాన్ని, విశ్వజ్ఞ బ్రహ్మ కరణాన్ని సృష్టించారని శాస్త్రం. వీటిని దేవతా స్వరూపాలుగా సంభావించి నిత్యం తలచు కోవడం కాలదేవతాశక్తిని ఆరాధించడమేనని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనేవి అయిదు అంగాలు. మానవుడు అనునిత్యం వాటిని సరిచూచుకుంటూ నిత్యకృత్యాలను, అభ్యుదయ కార్యాలను చేపడితే శుభ ఫలితాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

'శ్రీకళ్యాణగుణావహం రిపుహరం దుస్వప్న దోషాపహం/గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణాం/ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం/నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్' (పంచాంగ శ్రవణం వలన సంపదలు కలిగి సద్గుణాలు అలవడతాయి. శత్రువులు నశిస్తారు. చెడుకలలు తొలగిపోతాయి. గంగాస్నాన,గోదాన ఫలితం లభిస్తుంది. ఆయుష్షు పెరుగుతుంది.సంతానం కలుగుతుంది. అంటే వంశాభివృద్ధి సంప్రాప్తిస్తుంది) అని 'పంచాగం' శ్రవణం విశిష్టతను శ్లాఘించారు. పంచాగ శ్రవణం అంటే ఆయా రాశులలో జనించిన వారి రాజపూజ్య అవమానాలు, ఆదాయ వ్యయ పట్టికలు మాత్రమే కాదు...కాలమాన పరిస్థితులకు, గ్రహరాశుల సంచారానికి సంబంధించిన సమగ్ర సమాచారం. రాశిఫలాలు చూచి పొంగుకుంగులకు లోనుకాకూడదు. ఆయా రాశి ఫలాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా సాగాలన్నదే దాని అంతఃసూత్రం.

వసంత నవరాత్రులు

చైత్ర శుక్ల పాడ్యమి నాడు వసంత నవరాత్రులు

ప్రారంభమవుతాయి. చివరినాడు (నవమి) శ్రీరామచంద్రుడు జన్మించాడని, ఈ కాలంలో విష్ణువు లేదా దుర్గతో పాటు శ్రీరాముడు, హనుమను ఆరాధించడం మేలని పురాణాలు పేర్కొంటున్నాయి. పూర్వం రాజులు వసంతోత్సవాలు నిర్వహించి, కవులు, కళాకారులను సత్కరించేవారు. వారి కవితా మధురిమలను అస్వాదించేవారు. రాయలవారి 'భువన విజయం' కవి నంది తిమ్మనామాత్యుడు చెప్పిన..

'ప్రతివర్ష వసంతోత్సవ
కుతుకాగత సుకవినికర గుంఫిత కావ్య
శ్రుతిరోమాంచ విశంకిత
చతురాంతఃపురవధూప్రసాదరసికా'.. పద్యం అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.

తిరుమలేశుడి ఆస్థానోత్సవం

తిరుమలలోని శ్రీనివాసుడికి నిర్వహించే ప్రధాన ఉత్సవాలలో 'ఉగాది ఆస్థానం' ఒకటి. ఆలయ కార్యక్రమాలు, ఉత్సవాలు ఉగాది నుంచే ప్రారంభమవుతాయి.ఆ రోజు సాయంవేళలో భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి మాడవీథుల్లో ఊరేగుతూ భక్తులకు దివ్యమంగళరూపంతో దర్శనం అనుగ్రహిస్తారు. 'నిత్యోత్సవం'గా వ్యవహరించే ఇది నలభయ్ రోజుల పాటు..అంటే వైశాఖ శుద్ధ దశమి వరకు కొనసాగుతుంది.

సర్వజగత్తుకు శుభం కలగాలని, ప్రాణులంతా సఖ్యంగా మెలగాలని, దుష్టగ్రహాలు అనుకూలంగా మారాలని, విశ్వశాంతిని కోరుతూ, 'విశ్వావసు'కు ఘన వీడ్కోలు పలుకుతూ 'శ్రీ పరాభవ' వత్సరానికి స్వాగతాంజలి.

డా॥ ఆరవేల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్



రామాయణం, భారతం.. ఇవి భారతీయ సమాజానికి జాతీయ కావ్యాలు. ఇవి శతాబ్దాలుగా భారతజాతిని ఉత్తేజితం చేస్తున్నాయి, మార్గదర్శనం చేస్తున్నాయి. కుటుంబ విలువలు, నైతిక విలువలను బోధిస్తున్నాయి. భారతదేశంలోనే 300 పైగా రామాయణాలు ఉన్నాయని ఇదివరకు అభిప్రాయపడేవారు. కానీ అయోధ్యలో రామాయణ అధ్యయన కేంద్రం స్థాపించిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా 2000 వరకు రామాయణాలు ఉన్నాయని ఒక అధ్యయనం వెల్లడించింది.భారతం ఎన్నో ప్రపంచ భాషల్లోకి వెళ్లింది. కొత్తగా మహాభారతం, రామాయణంలో సుందరకాండ– ఈ రెండూ గోండి భాషలో లిఖితరూపంలో వచ్చాయి. ఆ పని చేసినవారు ఉపాధ్యాయులు, గోండు సమాజ భాషాభిమాని, తొడిసం కైలాస్. ఆ రెండు గ్రంథాల గురించి, ఆ కావ్యాలు గిరిపుత్రులకు అందించిన వారసత్వం గురించి, వాటి రచనకు వారిని ప్రేరేపించిన అంశాల గురించి తెలుసుకుందాం.

ఆ క'వన'నాలలో కనిపిం

మహాభారతం రాశారు. ఇది గోండు భాష మీద అభిమానంతో రాశారా? భారతీయుల మహా కవనం కాబట్టి, మహాకావ్యం కాబట్టి, జాతీయ కావ్యం కూడా కాబట్టి ఆ అభిమానంతో రాశారా?

గోండు భాష పైన అభిమానం ఒకటి. మహా భారతంలోని మధురమైన ఆ కథలూ ప్రేరేపించాయి. వాటిని నాటకాల రూపంలో, టీవీ ధారావాహికలలో చిన్నప్పటి నుండి చూశాను. ఇంత మధురమైన కథను మా గోండు భాషలో రాస్తే బాగుండునన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేశాను. కానీ ఇంత పెద్ద పుస్తకాన్ని నేను పూర్తి చేయగలనా? మా భాషలో అన్ని పదాలు ఉన్నాయా? అన్న అనుమానం ఉంది. అయినా ప్రయత్నం చేశాను. విజయం సాధించాననే అనుకుంటున్నాను.

రామాయణం, భారతం- రెండూ ఆవిర్భవించినది వన ప్రాంతాలలో. భారతంలో ఒక గుహలో. రామాయణం తపోభూమిలో. ఆ ఇతివృత్తాలకు నేపథ్యంగా ఇంచుమించుగా 50% అడవే కనిపిస్తుంది. ఇది మీకు ఎలా అనిపిస్తుంది?

వాళ్లు కేవలం 14 సంవత్సరాలే వనవాసం చేశారు. కానీ మేం జీవితాంతం వనవాసం చేస్తాం. జీవితమే వనం, అంతే. మా గోండు పల్లెలు అటవీ ప్రాంతంలోనే ఉంటాయి. మా జీవన విధానాన్ని ఆ కావ్యాలు బయటి ప్రపంచానికి అందించాయని అనుకుంటున్నాను. రామాయణం, భారతం రెండూ అడవులలోనే ఎక్కువ జరుగుతాయి. అందుకేనేమో, ఆ కథలను తెరల మీద, రంగస్థలం మీద చూసేటప్పుడు, చదివేటప్పుడు, వినేటప్పుడు మేము లీనమయిపోయేవాళ్లం. వారి జీవన విధానం అచ్చంగా మాదే. అప్పుడు ఎలా ఉన్నదో ఇప్పుడు కూడా అట్లానే ఉన్నది. ఆ అడవుల గుండా వారు వెళ్లడం, అందుకు పడిన కష్టాలు మీరైతే ఈ కథలతో తెలుసుకున్నారు. కానీ మాకైతే అది నిజ జీవితం. పుట్టుక నుంచి చావు వరకు మాకు అడవులతో బంధమే. అడవితోనే మా సహవాసం. అడవిలో పెరిగాం. ప్రతి చెట్టు, ప్రతి పుట్ట తెలుసు. ప్రతి పురుగు గురించి తెలుసు, ప్రతి జంతువు గురించి మాకు తెలుసు.

వనవాస జీవిత వర్ణనకు సంబంధించి మిమ్మల్ని బాగా ఆకర్షించేది రామాయణమా, మహా భారతమా? అలాగే మహాభారతంలో ఉన్న వనవాసి జీవితం రామాయణంలోని వనవాసి జీవితం మధ్య ఏమైనా తేడా ఉందా?

రెండూ నన్ను ఆకర్షించాయి. రామకథ త్రేతాయుగం. భారతం ద్వాపర యుగంలో జరిగింది. రెండూ నాకు ఒకేలా ఉన్నాయి. కాకపోతే భారతంలో పాండవులు మాత్రమే ఉంటారు. రామాయణంలో వానరవీరులు ఉంటారు. ముఖ్యంగా హనుమంతుడు ఉంటాడు.

ఇప్పటికే సుందరకాండ రాసి ఉండొచ్చు. మీరు మొత్తం రామాయణం అంతా బాగా చదువుకుని ఉంటారు. శబరి పాత్ర ఉంది. భిలని అంటారు. భిల్లు జాతి మహిళ. గుహుడు నిషాదుడు. శబరి మాతంగ మహాముని గురువుగా భావించింది. ఈ రెండు పాత్రలని మీరు ఎలా చూశారు

నాకు తెలిసిన శబరి తను తిన్న పండుని రామునికి ఇస్తుంది. అంటే అది ఎంగిలని కాదు. ఆ పండు రుచి కరంగా ఉందా? లేదా? లేక విషపూరితమా? లేకపోతే అది తినేటట్టు ఉన్నదా? ఇవన్నీ ఎంగిలితో పరీక్షించి ఇచ్చింది. ఇప్పుడు మా దగ్గర కూడా మా ఇంటికి వచ్చిన వాళ్లు సంతృప్తి చెంది వెళ్లాలి అని అనుకుంటాం. అందుకు పండిన వాటిని కాస్త చేతిలో వేసుకుని రుచి చూస్తారు.

భారతంలో ఏకలవ్యుడి పాత్ర గురించి ఏమంటారు?

ఏకలవ్యుడు ద్రోణాచార్యుని దగ్గరికి వెళ్తే శిష్యునిగా చేర్చుకోవడానికి నిరాకరించాడు. అతను ఒక ఆదివాసి

చేది మా జీ'వన'మే!

అని అనుకొని ఉండవచ్చు. లేదంటే అర్జునుని గొప్పవాడిని చేయాలనుకోవడానికే ఏకలవ్యుడిని కాదని ఉండవచ్చు. ఒక గురువు నిరాకరించాడని నిరాశ చెందకుండా పట్టుదలతో, స్వయంకృషితో విలువిద్య నేర్చుకున్నాడు ఏకలవ్యుడు. ద్రోణాచార్యుడినే గురువుగా భావిస్తూ విద్య నేర్చుకున్నాడు. నేను సంగీతం అలాగే నేర్చుకున్నాను. నన్ను ఎవరూ కాదనలేదనుకోండి! YouTubeలో కొందరు గురువులు దొరికారు. నెట్ నుండి కొన్ని స్వరాలు, జంట స్వరాలు, దాటు స్వరాలు ఇవన్నీ నేను స్వయంగా బాగా అభ్యాసం చేసి ఫింగర్ ఎక్సర్సైజ్ చేసి ఇప్పుడు పాటలు కూడా వాయిస్తున్నాను. నేను చాలా తొందరగానే కర్ణాటక సంగీతం నేర్చుకున్నాను.

ఇప్పటికే వనవాసి భాషలకి చాలా వాటికి లిపి లేదు. గిడుగు రామమూర్తి గారు కొంత ప్రయత్నం చేశారు. అది వేరే సంగతి. మీరు చేసినట్టే భారతం, రామాయణం వంటి కావ్యాల్ని ఇతర గిరిజన భాషలలోకి, ఇతర భాషల లిపిలో రాసుకున్న సందర్భాలు ఉన్నాయా?

నార్మిల్ మండలం, గుంజాల గ్రామంలో గోండి లిపిగా నమ్ముతున్న లిపి బయటపడింది. దాని పైన అధ్యయనం చేస్తున్నారు. కొన్ని గోండి భాషా పదాలు తెలుగులో పలకవు. హిందీలో రాసినా అంతే. గోండిలో అంగి అంటాం ఆణి అంటాం. ఆంగి కాదు ఆణి అంటాం. కాని నేను ఏం చేశానంటే రాసినదాన్ని కొన్ని యాప్స్ ఉపయోగించి వాయిస్‌గా మార్చాను. వాటిని నా YouTube ఛానల్‌లో పెడితే మంచి స్పందన వచ్చింది. అందుకే వార్తలు కూడా చేశాను. ఈ మధ్యనే ఈ సుందరకాండ మొత్తాన్ని నేను రాస్తే, మా అబ్బాయి సృజన్ రామ్ సాంగ్స్‌గా మార్చాడు. ఒక్కొక్క పాట ఎనిమిది నిమిషాల నిడివి.

పాట.. మాట చూస్తే వనవాసులలో పాటకు చాలా ప్రాధాన్యం ఉంటుంది కదా! ఎక్కువ మీ కావ్యాలు, మీ స్థానిక గాథలు పాటల రూపంలోనే ఉంటాయి.

అవును, ఊయలలూపే దశ నుంచి మొదలై, పొలంలో, ప్రతి సందర్భంలోను పాట ఉంటుంది. మా చిన్నప్పుడు ఏడురోజుల పెండ్లి ఉండేది. ఆ ఏడు రోజులు అనేక కార్యక్రమాలు ఉంటాయి. ఇప్పుడైతే పెండ్లి రెండురోజులలో ముగిస్తున్నారు, అయినా మొదటిరోజు నుంచి, చివరిరోజు వరకు పాటకు ప్రాధాన్యం ఉంది. నూతన వధువు కొత్త ఇంట్లో అలవాటు కావడానికి అనేక రకాల ఆటలు ఉంటాయి. ఆ ఆటల్లోనూ పాటే ఉంటుంది. పుట్టింటిని మరిపించడానికి ఇక్కడ అనేక రకాల ఆటలు ఉంటాయి. వదినలు, మరదళ్లు అందరూ ఆట పట్టించడం అందులో భాగమే. చావు కూడా పాటలతోనే ముగుస్తుంది. పితృ కార్యక్రమం చేస్తాం. కీకిరి వాయిద్యాలు వాయించి, రాత్రంతా పాటలు పాడితే ఆయన ఏ జన్మలోకి వెళ్లారో ఆ పాదముద్ర అక్కడ పెట్టిన పిండిలో పడుతుంది. ఇప్పుడు కూడా ఈ ఆచారం ఉంది.

కానీ మీరు మహాభారతం వచనంలో రాశారు. కారణం ఏమిటి?

భాషను బ్రతికించడానికి వచనంలో రాశాను. మా భాషలో కనుమరుగయ్యే పదాలను కాపాడాలన్న ఉద్దేశం కూడా ఉంది. భవిష్యత్తులో పాటల రూపంలో కూడా రాస్తాను. దానికంటే మొదలు నేను 'పేనుకు' అనే పుస్తకం రాశాను. అంటే మా కథ. అది రాశాకనే నా రచన మెరుగైంది. పరిపక్వత సాధించాను. తర్వాత సందేహాలు రావడంతో దాన్ని పక్కన పెట్టాను. మహాభారతం రాశాను. దాని తర్వాత పాటలు రాశాను. ఏఐ టెక్నాలజీ రావడంతో బాణీకి లిరిక్స్ రాయడం కూడా వచ్చింది.

ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కిబాత్‌లో మీ కృషి గురించి ప్రస్తావించినప్పుడు ఎలా అనిపించింది?

గౌరవ ప్రధాని మోదీ నా పాటలను ప్రశంసించడం చాలా సంతోషం. గతంలో కొంత కవిత్వం రాశాను, యువతకు ప్రేరణ ఇవ్వడానికి. తర్వాత 2024లో ఐఏ టెక్నాలజీ రావడం, రాసినదాన్ని పాటలుగా మార్చే టెక్నాలజీ కూడా వచ్చాయి. అలా100 పాటలు చేశాను. ఆ తరువాతే మోదీ నుంచి ప్రశంస అందింది. ఫ్రాన్స్‌లో ప్రపంచస్థాయి ఏఐ సెమినార్‌కు వెళ్లారాయన. అక్కడ ఏఐతో వివిధ దేశాల వాళ్లు చేసిన అద్భుతాలను చూశారు. ఇక మన దేశంలో ఏఐని ఏ స్థాయిలో ఉపయోగిస్తున్నారో వాకబు చేశారు. సమాచార శాఖ ఆ వివరాలు సేకరించే పనిలో ఉండగా, నా విషయం బయటకు వచ్చింది. నా గురించి ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో రాజారెడ్డిగారు రాసిన వ్యాసం వచ్చింది. అట్లా నా గురించి మోదీ గారికి తెలియడంతో, ఆదిలాబాద్ గౌరవ కలెక్టర్ రాజర్షి షా వాకబు చేశారు. నేను కూడా ఫలానా ఈ పరికరాలను ఉపయోగిస్తున్నట్టు చెప్పాను. పాటలతో పాటు గోండి భాషలో వార్తలు వెలువరించిన సంగతి కూడా చెప్పాను. ఆపై దూరదర్శన్ వాళ్లు వచ్చారు. అప్పుడు నా గురించి మోదీ మన్‌కిబాత్‌లో మాట్లాడారు, ఫిబ్రవరి, 2025లో. మోడీ గారు నా గురించి ప్రస్తావించడంతో మా ఇంట్లో వాళ్లందరూ, మా ఊరు వాళ్లందరూ, మా జిల్లా వాళ్లందరూ ఆనందించారు. ఆ తర్వాత 79వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో గౌరవ రాష్ట్రపతి ఇచ్చే విందులో పాల్గొనే అవకాశం కూడా దక్కింది.

రామాయణ భారతాలలోని అడవి మీకు ఇష్టమే. మీరు పుట్టి పెరిగినదీ అడవే. కాబట్టి వనమూలికల గురించి తెలిసి ఉంటుంది. ఆనాటి వనమూలికలు ఈ రోజున కూడా ఉన్నట్టు మీ దృష్టికి వచ్చిందా? ఉంటే ఏ పేరుతో పిలుస్తున్నారు?

కందమూలాలు ఇప్పటికి అవే పేరుతో ఉన్నాయి. గడ్డలు అంటాం. ఇంగ్లీష్‌లో ట్యూబర్స్ అంటారు.

చేదు పోయేదాకా బాగా ఉడకబెట్టి తింటారు. ఇప్పుడు మార్కెట్లో బియ్యం తీసుకొస్తాం. నరుకులు తీసుకొస్తాం. ఆ రోజుల్లో అడవికి వెళ్లి కందమూలాలు తీసుకొచ్చేవారు. ఇంట్లో కుప్పలు కుప్పలు ఉండేవి. పంటలు పండని సందర్భంలో, ముసురు పడ్డ సందర్భంలో పనులు దొరకవు. ఆ సందర్భంలో వీటిని తినేవారు. మస్తు మంచిగా ఉంటాయి. అడవికి వెళ్లినప్పుడు కొద్దిగానే నీళ్లు తీసుకెళ్తాం. అయిపోతాయి. సిర్మన్ చెట్టు ఉంటుంది. దాని జిగురుని నోట్లో పెట్టుకుని నములుతూ ఎంత దూరమైనా వెళ్లవచ్చు. నోట్లో ఉన్నది కాగానే మరి కొంచెం వేసుకోవాలి. తేనె, ఇప్పపూవు తెలుసు కదా. ఇప్ప పువ్వుతో లడ్డులు చేస్తున్నారు. మా ఊర్లో, మా ఇంట్లో ఇప్పపువ్వు బూరెలు, ఇప్పపువ్వు గారెలు తింటాం.

జాగృతి సంపాదకులతో క్లైమాక్స్ ముఖాముఖి

ఇప్పపువ్వు నూనె ఉంటుంది. తునికి పండ్లు, మోర్రి పండ్లు, బరుసు పండ్లు ఇప్పుడూ ఉంటాయి. రేని పండ్లు కూడా...

ఇవన్నీ భారతంలో కనిపిస్తాయి...

ఉన్నాయి. అడవిలో వెళుతుంటే ఏం దొరుకుతాయి? పండ్లు, రకరకాల పండ్లు దొరుకుతాయి. అడవిలో పంటలంటే పోడు వ్యవసాయం. రకరకాల జంతువులు సరేసరి. వీటి జాడ కావ్యాలలో ఉంది.

'పండోక్క' మహాభారత కథ అన్నారు పండోక్క అంటే?

మేం మహాభారతాన్ని పండోక్క కథ అంటాం. మీరు మహాభారతం అంటారు. మా దగ్గర ప్రాచుర్యంలో ఉన్న పేరు పండోక్క కథ.

కాబట్టి భారతాన్ని గోండి భాషలో పండోక్క కథ అని పిలవాలి. సరే, మీరు మహా భారతం చదివారు, పండోక్క కథ రచించారు కదా! మహాభారతం, పండోక్క మీకు కరతలామలకం. రెండింట్లోనూ ఏదైనా తేడాలు ఉన్నాయా? పాత్రలు, ఘటనలు వంటివి? పాండవులని ఏమని పిలుస్తారు?

పాండవులని పాండురాజు, పాండురాజ రాజన్న, మర్కు పాండురాజనూరు అంటాం. పాండవకు అంటాం.

పాండు నుంచి వచ్చిందా పండక్క?

పాండురాజు నుంచి వచ్చింది. పాండురాజు మంచివాడు కదా! మంచి చక్రవర్తి. అలుయ పాండుక అంటే పంచపాండవులు.

దుర్యోధనుడిని ఏ పేరుతో పిలుస్తారు?

దుర్యోధనల్

పాండువులు, కౌరవులు. రెండు వైపులా మీకు బాగా నచ్చిన పాత్రలేమిటి?

మహాభారతంలో నచ్చిన పాత్ర అంటే కర్ణుడు. చాలా రసవత్తరంగా ఉంటుంది. ఇంకా విదురుడు, మంచి చెప్తాడు, నీతి బోధిస్తాడు. భీష్మాచార్య పాత్ర బాగుంటుంది. ద్రౌపదీ వస్త్రాపహరణం వేళ మాట్లాడలేకపోతాడు. ఎందుకు అంటే దుర్యోధనుడి ఉప్పు తిన్నాను కాబట్టి ఆయన మాట్లాడలేకపోతున్నా నని అంటాడు. అర్జునుని పాత్ర, ధర్మరాజు, భీముని పాత్రలూ బావుంటాయి.

కృష్ణ పరమాత్మని ఎలా చూస్తారు?

పరమాత్ముడే!

పండోక్క కథలో కూడా ఆ పేర్లే ఉంటాయి?

అర్జునల్, శ్రీకృష్ణల్.. ఇలా!

సుందరకాండలో ఆంజనేయుడు పాత్రని మీరు ఎలాగ తీసుకున్నారు?

హనుమంతల్ అంటాం. ఆయనది చాలా మంచి ఆ కథ. రాముడు కోరిన సీత జాడ తెలుసుకోగలిగేది ఎవరో జాంబవంతునికి తెలుసు. ఎన్నో యోజనాల అవతల ఉన్న లంకా నగరం వెళ్లగలిగే శక్తి సామర్థ్యాలు ఆంజనేయునికి ఉన్నాయి. కాబట్టి హనుమంతుని పంపించారు. అంతకుముందు ఆయన శక్తిసామర్థ్యాలు తెలియవు. చిన్నప్పుడు పండు అనుకొని సూర్యుని మింగబోతే గాయమయింది. లంకా నగరాన్ని చూసి ఆశ్చర్యపోతాడు. లంకకు కావలిగా ఉన్న లంఖిణీని మొదట చంపుతాడు.

సుందరకాండ రాశారు. మిగిలిన కాండలు ఎప్పుడు పూర్తి చేస్తారు?

చేస్తాను. నా మనసూ, దేవుడూ ఎప్పుడు చెబితే అప్పుడు చేస్తాను. దానికి ప్రశాంత వాతావరణం కావాలి. ఒక విషయం చెబుతాను. మహాభారతం రాయడానికి ప్రేరణ నా శ్రీమతి ఆరోగ్య పరిస్థితి. ఆమెకు క్యాన్సర్. భాషను బతికించాలి, భార్యనూ బతికించుకోవాలి. ఇదే ఉద్దేశం. అప్పుడే ఎండకాలం సెలవులు రావడంతో రాయడం ప్రారంభించాను. అది అలా మొదలయింది.

మహాభారతం రాయడానికి ఎంత కాలం పట్టింది?

నాలుగు నెలలు. మొబైల్‌లోనే మొత్తం టైప్ చేశాను. కానీ సుందరకాండకు 45 రోజులు పట్టింది.

మీ రచనా వ్యాసంగం ఎలా సాగుతుంది?

బడి నుంచి ఇంటికి వెళ్లగానే కాళ్లు చేతులు కడుక్కుని కంప్యూటర్ ముందు కూర్చుంటాను. మళ్లీ ఉదయాన ఐదుగంటల కంటే ముందే స్నానం చేసి కూర్చుంటాను, ఏడూ ఏడున్నర వరకు.. ఒకసారి కూర్చుంటే కనీసం ఒక పాట పూర్తి కావాలి. నాకు పియానో వాయించే అలవాటు ఉంది. ఎమ్ఎస్ రామారావు గారి పాటలు విన్నాను. మా అమ్మాయి గంగోత్రి ఆ పాటలు పెట్టింది. వాటిని అనువాదం చేసే ప్రయత్నం చేశాను కూడా.

ఇప్పుడూ మీరు అడవి ఒడిలో ఉన్నట్టే! ఈ పేర్లు ఇప్పుడు కూడా వినిపిస్తాయా? అవే- చైత్రరథవనం, నందనవనం, సాలవనం, గురుజాంగవనం, భారుండ -వారూత వనాలు, నైమిశారణ్యం, సారవనం, తటాక వనం, చిత్రకూటవనం, అలక్షితవనం, దండకారణ్యం.

వినిపిస్తాయి. దండకారణ్యం మా దగ్గరనే. ఛత్తీస్‌గఢ్, ఆంధ్ర తెలంగాణ సరిహద్దు. నైమిశారణ్యం పేరూ వినిపిస్తుంది. చిత్రకూట అంటే మధ్యప్రదేశ్ ప్రాంతంలో ఉంది. నైమిశారణ్యం సరే...నేను ఇక్కడ పాటల్లో విన్నాను. చిత్రకూట పర్వతం అంటే కాకి వచ్చి సీతమ్మ మీద దాడి చేసిన ఉదంతం గుర్తుకు వస్తుంది. అదే-కాకికి ఒంటి కంటి చూపు గురించి కథ!

మీరు రాసినది సుందరకాండ. ఆ కాండ గురించి మీ అనుభూతి!

అద్భుతం. మహాభారతం రాయాలంటే ముందు గీత చదవాలంటాం. రామాయణం చదవాలంటే సుందరకాండతో ఆరంభించాలి. అలా అయితేనే సంపూర్ణమవుతుంది. రామాయణంలో హనుమంతుడు ముఖ్యం. కాబట్టి రామాయణం మళ్లీ రాయాలన్నా అంతే, ముందు సుందరకాండ చదవాలి.

రామాయణం త్వరలో రాస్తారు. కాబట్టి సుందరకాండ అందించారా?

హనుమంతుని అనుగ్రహం ఉంటేనే రామాయణం పూర్తి చేయగలుగుతాం. ఒక అడుగు వేయగలుగుతాం.

మన జాతి కావ్యాలు-రామాయణం, భారతం. సాహిత్యపరంగా చూసినా శిఖరాయమానంగా ఉంటాయి. నైతిక విలువలు, కుటుంబ జీవనం ఇవన్నీ ఉంటాయి. వీటిని తెలుసుకోవాల్సిన అవసరం యువతరానికి ఉంది. కానీ వాటిలో కొన్ని పాత్రల పేర్లు కూడా యువతరం సరిగ్గా చెప్పలేకపోతున్నది. వాళ్లకి మీరు ఏం చెబుతారు?

అది ఉమ్మడి జీవితం, ఉమ్మడి కుటుంబాల జీవితం. కుటుంబం కలసి ఉండాలి. విలువల గురించి మహాభారతం నేర్పిస్తుంది. కలిసి ఉండడం కలిసి బతకడం. అన్నదమ్ములు ఆస్తుల విషయంలో ఎట్లా వ్యవహరించాలి? అదే కథ. స్త్రీల పట్ల మనం ఎట్లా ఉండరాదు, ఇది మరచిపోతే ఎలా నాశనం అవుతామో ఈ కథనే మనకు ఉదాహరణ. భారతీయులు, అంటే మనం, ఎట్లా బతకాలో ఈ ఇతిహాసాలే తెలియజేస్తాయి. మనం విదేశాలకు వెళ్లినా గౌరవిస్తారంటే, కారణం మన కల్చర్. మన సంస్కృతికి పునాదులు ఈ కథలలో ఉన్నాయి.

ఒకరు ఒకరి అభిప్రాయాలను గౌరవించాలి. నేను గొప్ప, కాదు నేనే గొప్ప అంటే అంతా నాశనం కాక తప్పదు. దుర్యోధనుడిలా నేనే గొప్ప, అంతా నాదే, నాకే కావాలి, ఎవరికీ ఇవ్వను, ఎవరి మాట వినను అంటే సర్వనాశనం అవుతావు. పెద్దవాళ్లు చెప్పేది వినాలి. వాళ్లు అనుభవపూర్వకంగా చెప్తారు. కాబట్టి సత్యం ఉంటుంది, వాస్తవం ఉంటుంది. ఇప్పుడు రోజూ పేపర్లోనే చూస్తున్నాం. ఆస్తి కోసం అన్నని చంపడం, తమ్ముడిని చంపడం; పొలాల దగ్గర తగాదాలు ఇవన్నీ జరుగుతున్నాయి. ఇప్పుడు కాదు అప్పటి నుంచి నడుస్తున్నాయి. కానీ దాని ఫలితం ఈ పురాణాలు చెబుతున్నాయి. 20, 30 సంవత్సరాల క్రితం అన్నీ ఉమ్మడి కుటుంబాలే. గోండులలో ఇప్పుడు కూడా ఉమ్మడి కుటుంబాలు ఉన్నాయి. ఇంటివాళ్లందరూ కలిసి చేస్తారు. అంటే వారసత్వం కొనసాగుతున్నది. కొనసాగించాలి.

మన వనవాసి భాషలకు సంబంధించి చాలా చోట్ల నిషాదులు, భిల్లులు, ముండా తెగ, సంథాల్ తెగ, గోండులు, ఖాసీలు, మిజోలు వీళ్లతో పాటు, కేరళలో వేనాడ్‌లో నివసించేవారికి మన పురాణాలే ఇతివృత్తాలుగా ఎవరి కళారూపాలు వారికి ఉన్నాయి. వాటి మీద ఆయా ప్రాంతాల వనజీవనం ప్రతిబింబిస్తూ ఉంటుంది. కాబట్టి వాళ్లు కూడా వాటిని మీలా లిపిబద్ధం చేస్తే ఎట్లా ఉంటుంది? దానికి అవకాశం ఉందా?

వారు లిపిబద్ధం చేయలేదు. కానీ కళారూపాలను కాపాడుకోవాల్సిందే. కొన్ని కళలు ఉన్నాయి, చాలా పవిత్రమైనవి. వాటిని పరిరక్షించాలి. ఇప్పటికీ మా దగ్గర కీకిరి కళ ఉంది. తరతరలుగా మా సమాజం వాయిస్తున్న సంగీత వాద్యం. కానీ అది అంతరించిపోయే దశకు వచ్చింది. కొందరు మధ్య వయస్కుల వారు ఆ వాద్యంతో ప్రదర్శనలు ఇస్తారు. తోషం అలాంటి గ్రామం. కానీ అంత విరివిగా గ్రామాల్లో ఇప్పుడు వాయించడం లేదు. కర్మకాండ చేసేటప్పుడు, పెరసాప కార్యక్రమాలు చేసేటప్పుడు అది కచ్చితంగా కావాలి.

మా పాఠకులకి ఏదైనా ఒక మాట చెప్పండి!

ప్రభుత్వం అందరికీ ఇవ్వలేదు కదా! ఉద్యోగం వచ్చే వరకు మనకు ఇంకొక రంగం ఉందని యువకులు గుర్తుంచుకోవాలి. మన చుట్టూ అనేక సమస్యలు ఉంటాయి, గతానివి ఎన్నో సాహస గాథలు ఉంటాయి. వాటిని అక్షరబద్ధం చేస్తే మంచిది. అలా గోండి భాషను బతికించిన వాళ్లవుతారు. ఇవాళ సాహిత్యం, కళారంగం వైపు ఎవరు చూడటం లేదు. ఒకవేళ ఉద్యోగంలో ఉన్నా మనం కెరీర్‌ని కొనసాగిస్తూనే, ఆర్ట్‌ని రక్షించుకోవచ్చు. రచనలు చేస్తే మన భాష బతికి ఉంటుంది. సాహిత్యం మెరుగుపడుతుంది.

మీరు ఉపాధ్యాయులు. మీ వలెనే ఇంకా కొందరు పనిచేస్తున్నారు. వారసత్వానికి సంబంధించి, సంస్కృతికి సంబంధించి, ఒక దృక్పథం కలిగినవారు మీరు. కాబట్టి చరిత్ర వైపు చూడమని ఒక చిన్న విన్నపం మేము చేసుకుంటున్నాం. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించడానికి దాదాపు 50 ఏళ్ల ముందే భారతదేశంలో బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా గిరిజన పోరాటాలు జరిగాయి. అవి చరిత్ర పుస్తకాలకి చేరలేదు. బీర్సా ముండా, అల్లూరి ఇలాంటి కొందరు మాత్రమే చరిత్రకు ఎక్కారు. మీలాంటి వారు తలుసుకుంటే అక్కడ ఇప్పటికీ అజ్ఞాతంగా ఉండిపోయిన స్వాతంత్ర్య సమర యోధుల గురించి మైదాన ప్రాంతాలకి అందించే కృషి ప్రారంభిస్తే చరిత్రకు మరింత సార్థకత వస్తుందని నేను అనుకుంటున్నాను.

అనేకం ఉంటాయి మా దగ్గర కథలు. మా నాన్న చెప్తుండే. వాళ్లు అప్పుడు స్వాతంత్ర్య పోరాటాన్ని జై హింద్ అనేవారట. ఆ పోరాటంలో తాను పాల్గొన్నానని చెప్తుండే. ఆదిలాబాద్‌కు గాంధీజీ వచ్చారు. ఒక మీటింగ్ జరిగింది అని గుర్తు చేసుకునేవాడు మా నాన్న. ఆ రోజుల్లో, 40 సంవత్సరాలు 50 సంవత్సరాల క్రితం అడవులు బాగా ఉన్నాయి. అప్పుడు అడవులు నరికితే జైలుకు తీసుకుపోయేవారట. ఎందరినో పట్టుకుపోయేవారట. మా నాన్న కూడా జైలుకి వెళ్లాడు. కానీ వారి ఊసే లేదిప్పుడు. కొన్ని

జాగృతి కార్యాలయంలో కైలాస్‌కు సత్కారం

చోట్ల జైలుకి వెళ్లొచ్చిన పోరాట యోధులకి భూములు ఇచ్చారు. కానీ మా వాళ్లకు భూములు రాలేదు. ఇప్పటికి కూడా మా గ్రామంలో మా ఆదివాసులకు భూములు లేవు. నాన్ ట్రైబల్స్‌కు ఉన్నాయి. అవే కాదు, ఇప్పుడు కూడా సాహసగాథలు ఉన్నాయి. మా వారు అడవికి ఏదో ఒక పని మీద వెళ్లవలసిందే. ఎలుగుబంట్లు దాడి చేస్తాయి, పులులూ దాడిచేస్తాయి. ఎదుర్కొంటారు. ఎంతో కష్టంతోనే బతుకుతారు. అవన్నీ సాహసగాథలే కదా! అలాగే చరిత్రనూ రాయాలి. ఆదివాసి జీవిమంటేనే పోరాటం. పోరాడితేనే పైకి వస్తాం. నేనే ఉదాహరణ. చిన్నప్పటి నుండి నేను అనేక పనులు చేసి కష్టపడి, ఈ స్థాయికి వచ్చాను. మా నాన్న వడ్రంగి. ఉద్యోగం రాకముందు నేను వడ్రంగిగా 10 రూపాయల కూలీకి వెళ్లాను. యాభయ్ రూపాయల కూలితో పొలంలో పురుగు మందు కొట్టడానికి వెళ్లాను. ఆ డబ్బులతోనే పుస్తకాలు కొనుక్కొని చదువుకున్నాను. అలా ఆదివాసి బతుకులే పోరాటాలు. ఇప్పటికి కూడా మా యువతరం పోరాడుతూనే ఉంది. ఉద్యోగ అవకాశాలు రావట్లేదు. ఎస్టీ కేటగిరీలోనే పోటీ ఉంది.

ధన్యవాదాలండి. చాలా విషయాలు చెప్పారు మీరు ఇలాంటి కథలు ఒక జాతీయ ఆత్మను స్పృషించే కథలు మీ భాషలో రచించడం అనేది ఎప్పటికీ అభినందనీయం. మీరు మోదీ ప్రశంసలకు నిజంగా అర్హులు. ఇన్ని విషయాలు చెప్పినందుకు మీకు జాగృతి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, నమస్కారం. ★

‘మధురము రామాయణ కథ/మధురము వాల్మీకి వాక్కు’ అంటారు కరుణశ్రీ, ‘తెలుగు రామాయణాలు’ వ్యాసంలో. వాస్తవానికి వాల్మీకి మహర్షియే తన రామాయణాన్ని ‘పాఠ్యే గేయేచ మధురమ్’ అని ఉగ్గడించాడు. రాముని చరిత్రమూ వాల్మీకి కవిత్వమూ రెండింటి సమైక్యతతో రామాయణ మహాకావ్యం ఆవిర్భవించింది. రామాయణం ఆబాలగోపాలానికీ ఆదరపాత్రమైన మహాకావ్యం. అందులో తెలుగువారికి సీతారాములు ఆరాధ్య దైవాలు. తెలుగుదేశంలో రాముని గుడిలేని గ్రామం లేదు. తెలుగువాడు ‘శ్రీరామ’ చుట్టకుండా ఏ రాతా ప్రారంభించడు. తెలుగుదేశంలోని గోదావరీ తీరం సీతారాముల పవిత్ర పాద పరాగాలతో పులకించి పోయింది.

తెలుగుభాషలో ఉన్నన్ని రామాయణాలు మరే భాషలోనూ లేవంటే అతిశయోక్తి కాదు. జానపదులకు రామాయణ, భారత, భాగవతాలే ఇహపర సాధకాలు. వారి పాలిట ప్రస్థానత్రయం. వీటిలో రామాయణం మేలుబంతి. సీతారామచంద్రులు తెలుగు జానపదులకు తల్లిదండ్రులు. సుఖానికీ, దుఃఖానికీ వారికి రామనామమే శరణ్యం. ఆ ఆదర్శ పురాణదంపతులు అరణ్యవాస కాలంలో కొన్నాళ్లు మన గోదావరి తీరంలో నివసించడం మన పూర్వ పుణ్యం. నాటి నుండి నేటి వరకు ఆ గోదావరి తల్లి గుండె గలగలలు వింటున్న తెలుగు జానపదులకు తెలిసినంత రామాయణ రహస్యాలు ఇతరులకు తెలియవేమో! అలాంటి అనేక జానపద రామాయణాలను ఆచార్య బి. రామరాజు సేకరించారు.

వారు సేకరించిన రామాయణాలు– కూచకొండ రామాయణము, శారద రామాయణము, ధర్మపురి రామాయణము, రామకథా సుధార్ణవము, మోక్షగుండ రామాయణము, సూక్ష్మ రామాయణము, సంక్షిప్త రామాయణము, గుత్తెనదీవి రామాయణము, ఆధ్యాత్మ రామాయణము, చిట్టి రామాయణము, శ్రీరామ దండములు, లంకాసారథి, రామాయణ గొబ్బిపాట, శ్రీరామ జావళి, అడవి గోవింద నామాలు, శాంత గోవిందనామాలు, పెండ్లి గోవింద నామాలు, సేతు గోవిందనామాలు మొదలైనవి. ఇవికాక రామకథలోని కొంతభాగానికి పరిమిత మైనవి– శాంతా కల్యాణము, పుత్రకామేష్టి, కౌసల్య–కైకలు, కౌసల్య వేవిళ్లు, శ్రీరామ జననం, శ్రీరాముల ఉగ్గుపాట, రాఘవ కల్యాణం, రాముల వారి అలుక, సుందరకాండ పదము, ఋషుల ఆశ్రమము, సుగ్రీవ విజయము, కోవెల రాయ బారము, అంగద రాయబారము, లక్ష్మణ మూర్ఛ, లంకా యాగము, గుహ, భరతుల అగ్ని ప్రవేశము, శ్రీరాముల పట్టాభిషేకము, లక్ష్మణ దేవర నవ్వు, ఊర్మిళాదేవి నిద్ర, కుశలాయకము, పాతాళ హోమము, శతకంఠ రామాయణము మున్నగునవి.

కేవలం సీతమ్మ ఆధారంగా వెలువడిన పాటలు– సీత పుట్టుక, సీతాకల్యాణం, సీతనత్తవారింటి కంపుట, సీత సమర్త, సీత గడియ, సీత వామన గుంటలు, సీతమ్మ వారి అలుక, సీత వసంతము, సీత దాగిలిమూతలు, సీత మేలుకొలుపు, సీత ఆనవాలు, సీత అగ్ని ప్రవేశము, సీత వేవిళ్లు మొదలైనవి. ఇంకా అముద్రితాలు, అచ్చయినా తనకు లభ్యంకానివి చాలా ఉన్నాయని రామరాజు రాశారు.

ఆంధ్ర స్త్రీలు సీతమ్మ తల్లితో తాదాత్మ్యం చెందారు. విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు ధనుర్యాగం చూడడానికి మిథిలకు వెళతారు. ఒక సాయంకాలం సీతమ్మ చెలికత్తెలతో ఉద్యాన వనానికి వచ్చింది. శ్రీరాముడు సాయం సంధ్య వార్చడానికి అక్కడకే చేరాడు. బాలయోగి వేషంలో ఉన్న శ్రీరామునితో మాట్లాడిన సీతమ్మకు అతడే రాముడని తెలియగానే సిగ్గు దొంతరమల్లెయైపోయింది. వివాహ సమయంలో వరమాల వేయడం ఓ వేడుక. ‘రాముడు ఆజానుబాహుడు, ఆపై పట్టు తలపాగా ధరించాడు. సీత వరమాల వేయబోగా తలదించలేదు. ఆయన చిలిపితనం గ్రహించిన లక్ష్మణుడు చటుక్కున కాళ్లకు నమస్కరించాడు. అన్నగారు అసంకల్పితంగా వంగి తమ్ముని లేవనెత్తబోయాడు. సమయం చూసి సీత రాముడి మెడలో వనమాల వేసింది. రామలక్ష్మణులు ఒకరినొకరు చూసి నవ్వుకున్నారు. నేటికి జానపదులు ఈ తంతు నడుపుతూ ఉంటారు.

సీత గడియ, సీత వసంతము, సీతమ్మ వారి అలుక వంటి పాటలు సీతారాముల శృంగార జీవితాన్ని ఆవిష్కరిస్తాయి. సీత వామనగుంటలాడు పాటలో రాముడు ఓడిపోయాడు. ఓడినవారు కొంత ఫణం చెల్లించాలి. రాముడు చెల్లించాడు. జయాపజయాలు ఎవరివోనన్న కుతూహలంతో కౌసల్య సీతను అడిగింది. సీతమ్మ చతురతతో ‘మీ కొడుకు గడుసు కనుక డబ్బీలు తీసెను’ అని చెప్పింది. అంటే విజేత తానే అయినా పూజ్యురాలైన అత్తగారి ముందు తానోడినట్లు చెప్పి వినయం ప్రదర్శించింది. తోటికోడళ్లు అడిగే మాత్రం ‘మీ బావగారు ఓడియిదె పదివేలు కట్నాలిచ్చిరి” అని సత్యమే పలికింది.

సీత గడియ పాటలో సమిష్టి కుటుంబం పెద్ద కోడలు బరువు బాధ్యతలు, పిన్నలు పెద్దలు అందరికి భోజనాలు పెట్టి, ఇల్లు చక్కదిద్దుకొని, ‘అత్త కౌసల్యకు అడుగులొత్తి, మామ దశరథునకు మడతలందించి, కౌసల్యకు పాన్పు పరచి’ తాను స్నానం చేసి అలంకరించుకొని భోజనానంతరం శయ్యాగృహానికి వెళ్లింది. ఇంత జాగుకు రామయ్యకు అలిగి తలుపు గడియ వేసుకొని పరున్నాడు. సీతమ్మ కూడా అలిగి అత్త గారితో చెప్పుకొన్నది. కౌసల్య రాముని మందలించి తలుపు తీయించింది. సంక్షేప రామాయణ మనుపాటలో కైక వరములు ప్రకారము శ్రీరాముడు అడవులకు బోనుండగా దుఃఖించు దశరథుని కడకుబోయి కౌసల్య ఓదార్చిన ఘట్టము కరుణా పూరితమే. రుషుల ఆశ్రమము పాటలో శ్రీరాముడు యజ్ఞశాలలో పడుకొని ఉండగా సీతమ్మ పాదములు

జానపద రామా

వత్తుచు “సరగ మీ పాదములు శంఖు పద్మములు– యీ లక్షణములు మీ కెంతైన నొప్పు అయోధ్య విడిచి మీరడవులకు రాగ– ఇడుములు పడ మీకు నింతెట్లు వ్రాసె, పాదరక్షలు తొడిగి నడవకుండా – భరతుడు గొనె మీదు పావు కోళ్లని” అని హాస్య మాడింది.

అశోక వనములో సీతమ్మ తన విషాద గాధను వినిపిస్తూ త్రిజటను ‘వేగు చుక్కా వినుము, వెడలు శృంగార బంగారు బొమ్మ వినుమా – తీగ మెరుపా వినుము. చీకటింటద్దమా, విభీషణుని పుత్రీ వినుమా’ అని సంబోధించిన తీరు సహృదయులనలరిస్తుంది. సీతాన్వేషణకు బయలుదేరిన హనుమకు ఆమెను కనుగొనడం ఎలా అనే దానికి కొన్ని ఆనవాళ్లు చెప్పాడు రాముడు. అదే సీతాదేవి యానవాలు పాట. ‘తొలకరి మెరుపు వలె తా మెరయుచుండు, మసిపాత గట్టిన మాణిక్యం వలెను, శీతాకాలము నాటి

ఉదకమ్ము వలెను. పాద్యమి చదివిన వేదమ్ము వలెను. పరమసతి ప్రభావ మెల్ల యుండునట... ఆంజనేయునికి ఇట్టి ఆనవాళ్లు పదమూడు చెప్పి శ్రీరాముడు సాగనంపెను'.

'సీత అగ్ని ప్రవేశము' పాటలో రావణ వధానంతరం శ్రీరాముడు సీతను తీసుకురమ్మని విభీషణాదులను ఆజ్ఞాపించాడు. అప్పుడు వారు 'ఇప్పటి రూపమున దెత్తుమా దేవా, పూర్వంపురూప మున దెత్తుమా' అని అడిగారట. ఇప్పటి రూపం అంటే ఒక దీనవనిత, పూర్వం రూపం అంటే రామునితో కలసి ఉన్నప్పటిది. రాముడు మొదటి రూపంలోనే చూస్తానన్నాడు. సీతమ్మకు స్నానం చేయించి అలంకరించి రాముని సన్నిధికి తెచ్చారు. ఆమె శ్రీరాముని పాదాల మీద వాలింది. రాముడు ముఖము త్రిప్పుకొని మాట్లాడాడు. ఆమె మూర్ఛ పోయింది. రాముడు రథమెక్కి కదిలాడు. సీతమ్మ



యణాలలో చమత్కార బాణాలు

తేరుకొని దుఃఖించి అగ్ని ప్రవేశం చేసింది. అయితే అగ్నిదేవుడు కరుణించిన తీరు ఈ పాటలో చక్కగా ఉంటుంది. ఎలా! 'కణకణ నిప్పులూ కుంకుమ్మ లాయె, పరిచున్న నిప్పులు పన్నీరు ఆయె, చాపిన నిప్పులు చందనంబాయె, మండేటి నిప్పులు వడగండ్లు ఆయె, చిలుకలు కోవెలలు హంసలు గుమిగూడి సీతకు తోడుగా కొలనాడు చుండె, సింహాసనం మీద సీత గూర్చుండె. శ్రీరాముడు ఇంకనూ శంకించగా అశరీర వాణి ప్రత్యక్షమై శ్రీరామునకు నమ్మకము కలుగునట్లుగా చెప్పి సీతమ్మనప్పగించిరి.'

ఆంధ్ర స్త్రీలకు ఊర్మిళా లక్ష్మణుల త్యాగసేవా భావాలు బాగా నచ్చిన అంశాలు. వాటిలో ఊర్మిళా దేవి నిద్ర, లక్ష్మణదేవర నవ్వు తమాషాగా ఉంటాయి. ముందుగా ఊర్మిళాదేవి నిద్రపాట–

'శ్రీరామ భూపాలుడూ పట్టాభిషేకుడై కొలువుండగా/భరతశత్రుఘ్నులపుడూ సౌమిత్రి వరుస సేవలు సేయగా /మారుతాత్మజుడప్పుడూ రాఘవుల జేరి పాదములొత్తగా' అని ప్రారంభమవు తుంది.

వనవాసం నుంచి తిరిగి వచ్చాక లక్ష్మణుడు ఊర్మిళ ప్రక్కన కూర్చుండి జడలల్లినాడట. పదు నాలుగేండ్లు తరువాత కలిసిన ఈ దంపతులు ఇలా ముచ్చటలాడారట. (శృంగార ప్రసంగముల నుకు నేరు, కాదు) "సింహ విక్రములు మీరూ ఉండగా సీతెట్లు చెరబోయెనూ, రాజ్యాధిపతులు మీరూ ఉండగా రమణెట్లు చెరబోయెను అని ప్రశ్నించినది. ఊర్మిళమ్మకు ఆ కథ చెప్పగా విని ఆమె వలవల ఏడ్చిందట. ఈ తెలుగు పాట పాడుకొను స్త్రీలందరూ ఊర్మిళా దుఃఖమున పాలుపంచు కొంటారు.

రావణ వధానంతరం అయోధ్యలో సకల దేవతల సమక్షంలో శ్రీరామ పట్టాభిషేకం జరుగు తున్నది ఆ నిండు కొలువులో, ప్రశాంత గంభీర వాతావరణంలో ఒక్కసారిగా కలకల నవ్వాడట లక్ష్మణదేవర. ఇక్కడ చమత్కారం అద్భుతం. ఆ నవ్వుకు అక్కడ ఉన్న ప్రముఖులంతా భుజాలు తడుముకున్నారు. 'లక్ష్మణుడకారణముగా నవ్వినందు లకు సభాసదు లందరూ గుమ్మడికాయలు మోసినట్లు తమ తమ భుజములను తడుముకొని, జాలారి పడుచును నెత్తి కెక్కించుకొన్నందుకు నవ్వెనని శంకరుడు.. అన్నగారి ఆయువు పట్టెరిగించి చంపించి తాను రాజైనందుకు నవ్వెనని విభీషణుడు, ఆడరాని మాటలాడిన ఆడువారిని నమ్మరాదని నవ్వెనని సీతమ్మ, ఇటులే సుగ్రీవుడు, జాంబ వంతుడు, నలుడు, ఆంజనేయుడు, శ్రీరాముడు, భరత శత్రుఘ్నులు, అంగదుడు, ఆదిశేషువు మొదలగు వారందరూ తమని చూసే నవ్వాడని తలచారు. సభా మర్యాద నుల్లంఘించినందుకు శ్రీరామునికి లక్ష్మణునిపై విపరీతమైన కోపం వచ్చి ఖడ్గమెత్తాడు. శంకరాదులడ్డుపడి వారించారు. లక్ష్మణుడు తను నవ్విన కారణమీవిధంగా తెలిపెను.'

'ఆ పర్ణశాలలో మనముండగానూ
పరమాత్మ మీసేవ చేయగా జూచీ
ఉండగానే వచ్చె ఉత్తమ్ము నిద్రా
రెండు జాముల వేళ నిద్రయేతెంచే
నరులెవ్వారును నను గెల్వలేరు
సాష్టాంగ నమస్కారములు జేసి
మాయన్న రఘుపతికి మా పదినకునూ
ఈ పర్ణశాలకూ తాను కాపనెనూ
కడువేడ్క అయోధ్య కనక పట్టణాన
తప్పక ఒక ఘడియ తడబడకుండా
తను నిద్ర పొందితే నవ్వితీ ననెనూ' (పర్ణశాలలో ఉన్నప్పుడు పరమాత్మ మీ సేవ చేసినప్పుడు నేను అయోధ్యలో ఉంటే ఒక కునుకు తీసి ఉండేవాడిని కదా అని అప్పుడు అనుకున్న మాట గుర్తుకు వచ్చి నవ్వొచ్చింది అన్నాడట) లక్ష్మణుని సమాధానంతో శ్రీరాముని గుండె జారిపోయింది.

పట్టాభిషేకానంతరం రాముడు తమ్ముళ్లకు మరదండ్రకు కావలసిన పదార్థాలన్నీ చేయించి మిత్రులతోను కలసి భోజనం చేశాడట. కాని హనుమను మరిచారు. ఇంతలోనే వచ్చాడు హనుమ. 'రామునికి తన పొరపాటు తెలిసినది'. ఇంటివాడవు గనుక ఊరకుంటిమీ అంటూ వచ్చి దగ్గర కూర్చోమని బతిమాలాడు. ఇలా పొగిడాడు కూడా. 'ఉత్తమా పురుషా, నీవుండగా గదా సీత దెచ్చుకొని అయోధ్య పట్టణమ్ము ఏలగలిగితినీ..తమ్ముళ్లు పంక్తి భుజియింప గల్గితిని. హనుమా వినుమా పొత్తునా గూర్చొమ్మి' అన్నాడు రాముడు. సర్వేసు భోజనము తినగా జూచి ముందర పళ్లెము ఎత్తుకొని పోయె– తాబోయి హనుమన్న అవిసిచెట్టు ఎక్కి ద్వాదశి ముద్ద కొమ్మపై వుంచె. అందు మీద పళ్లెమ్ము పడవేసె'నట, ఎత్తినది కోతి జన్మ గనుక రామభక్తికి రామ ప్రసాదానుభవానికి కోపం కలుగకుండా, తన కోపాన్ని కూడా దాచకుండా ప్రదర్శించాడు ఆంజనేయుడు. జానపదులకు ఇలాంటి అంజనేయుడే ప్రియుడు. దీనికి ఫలశ్రుతి 'ఈ పాట యెవరైన పాడినా విన్నా–పరబ్రహ్మ లోకంబు పరమాత్ముడిచ్చు'.

డా. కొశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

కథ

ఫేస్‌బుక్ వెంకాయమ్మ

అరవై మూడేళ్ల వెంకాయమ్మకు హఠాత్తుగా మెలుకువ వచ్చింది

అది హఠాత్ పరిణామం కాదని, స్మార్ట్‌ఫోన్ తాలూకు వైబ్రేషన్ అని ఆలస్యంగా గుర్తించింది.. బద్దకంగా కళ్లు తెరచి, కోపంగా ఫోన్‌లో ఉన్న డిస్ ప్లే వైపు చూసింది.

వెంకాయమ్మ ఫోన్‌ని పొదుపుగా వాడుతుంది. అలా అని ఫోన్ పొదుపు చేయడమేంటని లాజిక్కులు లాగొద్దు.

అనవసరంగా ముఖ పుస్తకాన్ని... అదే ఫేస్ బుక్‌ను వాడటం, వాట్సాప్ లాంటి యాప్‌లు ఎడాపెడా వాడకుండా, చాటింగులు ఎడాపెడా చేయకుండా, అవసరం ఉన్నంతవరకే వాడుకోవడమే పొదుపుగా భావించాలి,

అంచేత తొమ్మిది దాటిందంటే అత్యవసరం అయితే తప్ప టింగుటింగుమని ఫోన్ చేయొద్దు అంటుంది.

తన ఒరిజినల్ ఫొటోనే డీపీగా పెట్టుకుంటుంది.

భర్త మిలిటరీ లో పనిచేసి, దేశం కోసం యుద్ధం చేసిన జవాన్. భర్త కాలం చేశాక కొడుకులు కోడళ్లు గట్రా విదేశాలకు రమ్మన్నా "ససేమిరా" అని మేరా భారత్ మహాన్ అంటూ హైదరాబాద్‌లో ఉన్న చిన్న లంకంత ఇంట్లో ఒంటరిగా ఉంటోంది.

చుట్టుపక్కల ఎవరికి ఏ సహాయం అవసరమైనా చేసేస్తుంది.

పత్రికా పరిజ్ఞానానికి, లోకజ్ఞానం జీఎస్టీలా తోడైంది. దానికి ధైర్యం ప్లస్సయింది.

ఇక విషయానికి వస్తే.. అర్ధరాత్రి వెంకాయమ్మకు ఫోన్ రావడం "లోక కల్యాణార్థమే" అనుకోవాలి.

కథలోకి వెళ్తే మ్యాటర్ మీకే అర్థమవుతుంది.

* * *

వెంకాయమ్మకు బీపీ లేదుగాని,వేళకాని వేళ తెలియని నంబర్ నుండి ఫోన్ రావడంతో బీపీ సర్రుమంటూ పైకి లేచింది.

స్మార్ట్ ఫోన్‌లో ఉన్న గ్రీన్‌బటన్ మీద చూపుడు వేలును కోపంగా పైకి లాగి "హలో" అంది చిరాకును క్యారీ చేస్తూ...

అవతలి వైపు నుంచి ఇంగ్లీష్‌లో కీచుమని కంఠం స్టీరియో ఫోనిక్‌లా వినిపించింది.

"తెలుగులో ఏడవండి.అదే స్పీకండి" సీరియస్‌గా అంది వెంకాయమ్మ

అవతలి వైపు నుంచి అమ్రిషిపురిలా గొంతు

"మీరు వెంకాయమ్మ కదూ"

"వెంకాయమ్మ కదూ" కాదు వెంకాయమ్మ దమ్ము... దమ్ము ఇంటిపేరు..." రిటార్ట్ ఇచ్చింది వెంకాయమ్మ.

"మేము ఎస్బీఐ అధికారులం..' సాయికుమార్ పోలీస్ లెవల్లో కంఠం వినిపించింది"

వెంకాయమ్మ అలర్ట్ ఆసనం వేసింది.

"మీ పేరుతో కొరియర్ వచ్చింది?" అవతలి వైపు నుంచి పూర్తిగా వినకుండానే..

"ఓహో నువ్వు కొరియర్ అబ్బాయివా.. ఇంత అర్ధరాత్రి ఫోన్ చేసావేంట్రా? గట్టిగా కసిరింది వెంకాయమ్మ

"చుప్.. మేము పోలీసులం.. చెబితే అర్థం కావడం లేదా?/ క్రైమ్ బ్రాంచ్ "అవతలి వైపు నుంచి అసహనం.

"మరి కొరియర్ వచ్చిందని చెబుతావేంట్రా దొంగ సచ్చినోడా..." వెంకాయమ్మ తక్కువ తిన లేదన్నట్టు అంది.

"ఆ కొరియర్‌లో కొకైన్ ఉంది.."

"అంటే కోకా కోలా.. తాగు మరి. అయితే నా పేరు చెప్పుకుని తాగి తగలడు .. ఎక్కువగా తాగకు.. మంచిది కాదు.. అయినా కోకాకోలా కొరియర్‌లో పంపడమేంట్రా పిచ్చి సచ్చినోడా ?"

ఫోన్‌లోనే తలంటింది వెంకాయమ్మ.

"..కొకైన్ అంటే డ్రగ్స్ గంజాయి, నల్లమందు బ్రౌన్ షుగర్" అవతలి వైపు కోపంగా చెబుతున్నాడు.

"బ్రౌన్ షుగర్ అంటే.. షుగర్ పేషంట్స్‌కు వాడు తారా?" అ...మాయకంగా అడిగింది వెంకాయమ్మ.

"మత్తు మందు.. అవి ఉంటే అరెస్ట్ చేస్తారు., నేరం.సంఝే" ఇరిటేటింగ్‌గా ఉంది అవతలి గొంతు.

"అవునా! తప్పు కదరా.. అలాంటి వెధవ పనులు చేయకు..అవును గానీ సంఝే అంటే ఏంట్రా?"

అవతలి వైపు నుంచి మరో గొంతు తెలుగులో గులకరాళ్లేసినట్టు వినిపించింది.

"చూడండి వెంకాయమ్మ. మేము స్పెషల్ బ్రాంచ్ పోలీసులం. మీ పేరుతో డ్రగ్స్ ఉన్న కొరియర్ వచ్చింది. మీరు వెంటనే మా ఆఫీసర్‌తో మాట్లాడండి. మీ పేరు మీద డిజిటల్ అరెస్ట్ వారెంట్ ఉంది. ఒకసారి వీడియో కాల్‌లోకి రండి.. లేదంటే.. వెంటనే అరెస్ట్ చేస్తాం. అమెరికాలో మీ పిల్లలను కూడా అరెస్ట్ చేస్తాం" బెదిరింపు గొంతు వినిపించింది.

"అయ్యో రామ, కృష్ణ, వెంకటేష్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ మహేష్ .. ఇంత మాత్రానికే అరెస్టా.. ఒక నిమిషం .. నిద్ర మొహంతో వీడియో కాల్‌లోకి ఏం వస్తా! కాస్త పౌండ్స్ పౌడర్ వేసుకొని వస్తా అగు.. లైన్‌లోనే ఉండి చావు? అంది

అప్పటికే ఆ ఫోన్ కట్ అయి.. వెంకాయమ్మకు వాట్సప్ వీడియో కాల్ వచ్చింది.. పోలీస్ యూనిఫామ్‌లో ఒకతను.. వెనుక క్రైమ్ బ్రాంచ్ లోగో... పక్కనే ఇద్దరు పోలీస్ అధికారులు...

"చూడండి వెంకాయమ్మ మీకు మ్యాటర్‌లోని సీరియస్ నెస్ అర్థం కావడం లేదు. మీకు వచ్చిన కొరియర్‌లో ఉన్న డ్రగ్స్ గురించి మీ మీద కేసు ఫైల్ అయింది.మిమ్మల్నే కాదు విదేశాల్లో ఉన్న మీ పిల్లలను అరెస్ట్ చేస్తాం.. మీరు ఏ తప్పూ చేయలేదని నమ్మాలంటే ముందు మీరు మా ఆఫీసర్‌తో మాట్లాడండి.. వీడియో కాల్‌లోకి మరొకడు వచ్చి జాయిన్ అయ్యాడు...

వెంకాయమ్మ అలాగే చూస్తోంది.

"మీరు మాతో మాట్లాడుతూనే ఉండాలి.ఈ విషయాన్ని ఎవరితో చర్చించకూడదు. లైన్ కట్ చేయకండి. మీరు ఈ కేసు నుంచి బయట పడాలంటే కొంత డబ్బు డిపాజిట్ చేయాలి.. లేదంటే మీ ఆస్తి మొత్తం సీజ్ చేస్తాం" అవతలి వైపు బెదిరింపు క్వింటాళ్లలో కనిపించి వినిపించింది.

"ఆస్తి అంటే అర్థమైందర్రా ..మరి సీజ్ అంటే ఏమిట్రా? ఇలా అంటున్నానని ఏమనుకోవద్దు. ఇంట్లో అసలే ఒంటరిగా ఉంటున్న ముసలి బామ్మ వెంకాయమ్మను..." చాలా అమాయకంగా అంది.

"సీజ్ అంటే... ఓ క్షణం ఓ ఆఫీసర్ బుర్ర గోక్కున్నాడు.సరైన తెలుగు అర్థం స్ఫురించక.."

"ఈ కేసు మీ మీదికి రాకుండా ఉండాలంటే ఏం చేయాలో, ఇంకో ఆఫీసర్ చెబుతాడు.. ఆయనతో మాట్లాడండి" అంటూ మరొకరిని వీడియో కాల్‌కి యాడ్ చేశారు.

"చాలా జాగ్రత్తగా వినండి. మీకు ఎలాంటి

@ డిజిటల్ అరెస్ట్

విజయార్కె

సమస్య రాకుండా ఉండాలంటే వెంటనే పది లక్షలు డిపాజిట్ చేయండి. ఎంక్వయిరీ పూర్తయ్యాక మీ తప్పేమీ లేదని తేలితే మీ డబ్బు వెనక్కి పంపిస్తాం. మీ అకౌంట్‌లో క్రెడిట్ అవుతుంది" కొత్తగా వీడియో కాల్‌లో యాడ్ అయిన వ్యక్తి చెప్పాడు.

"పది లక్షలే.. ఆ డబ్బుకు వడ్డీ నీ "అబ్బ" ఇస్తాడా?" అడిగింది వెంకాయమ్మ.

"ఇదిగో ఇలాంటి బూతులు మాట్లాడితే వెంటనే అరెస్ట్ చేస్తాం. మీ అరెస్ట్ వారెంట్ చూడండి"

డిజిటల్ అరెస్ట్ వారెంట్ జూమ్ చేసి చూపించారు.

కళ్లు చిట్లించి చూసింది.

"అక్షరాలేంట్రా.. ముగ్గులేసి అలికినట్టున్నాయి.. అసలే కంటి చూపు ఆని చావడం లేదు.."అంటూ లేచింది.

"ఎక్కడికి కదలొద్దని చెప్పాంగా" ఓ ఆఫీసర్ గద్దించాడు.

"అరెస్ట్ వారెంట్ పూర్తిగా చదవాలిగా.. కళ్లజోడు తెచ్చుకోవద్దా" కసిరింది వెంకాయమ్మ.

తలలు పట్టుకున్నారు ఆఫీసర్లు.

రెండే రెండు నిమిషాల్లో కళ్ల జోడుతో తిరిగొచ్చింది.

"ఇప్పుడు చూపించండర్రా .." అంది.

మళ్లీ అరెస్ట్ వారెంట్ జూమ్ చేశారు.

కళ్లజోడులో నుంచి కళ్లు చిట్లించి మరీ చూసింది.

"అదేంట్రా నా పేరు వెంకాయమ్మ పక్కన దమ్ము లేదు... నేనొప్పుకోను.." బుంగమూతి పెట్టి అంది.

ఆమె మాట్లాడుతున్నప్పుడు క్లిక్‌మనే చిన్న సౌండ్ వచ్చింది.

"ఇదిగో మీరిలా ఆలస్యం చేస్తోన్న కొద్దీ మీకే ప్రమాదం.. పోలీసులు హెచ్చరించారు.

"ఇప్పుడేం చేయాలో చెప్పి చావండి.మీరు సరిగ్గా కనపడి చావడం లేదు. దగ్గరికి వచ్చి చావండి." వెంకాయమ్మ గట్టిగా గొణిగింది.

ఆ ఆఫీసర్లు ముందుకు వచ్చారు.

"దివ్యంగా కనపడుతున్నార్రా... సంక్రాంతికి వచ్చిన గంగిరెద్దులను ఎత్తుకెళ్లిన మొహాలు" అంది వెంకాయమ్మ,

ఒక్కక్షణం వాళ్లు బిత్తరపోయారు.. తత్తర పడ్డారు.

"ముందు మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులు మేము చెప్పిన అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ చేయండి. ఆలస్యమయ్యే కొద్దీ మీకు ప్రమాదం" గంభీరంగా చెప్పాడు వీడియో కాల్‌లో ఒక ఆఫీసర్

"అవును నా అకౌంట్ లో డబ్బులు లేకున్నా మీ అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ చేయొచ్చా?"

అమాయకంగా అడిగినట్టు అడిగింది

" ఏయ్ అప్పటి నుంచి చూస్తున్నాం. క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అంటే ఆటలుగా ఉందా..ఈ కేసు సీబీఐ కి వెళ్తుంది తెలుసా?"

"సీబీఐ నే... మరి నా డబ్బుకు పూచీకత్తు ఎవరు?" అడిగింది వెంకాయమ్మ.

"ఇలాగే ఆలస్యం చేస్తే మీ ఇంటి బయట ఉన్న పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారు'' బెదిరించారు వీడియో కాల్‌లో..

"అయ్యో కంస అల్లుళ్లు. మీ కోసం బోల్డు మంది కృష్ణమామలు వచ్చారు...అన్నట్టు ఓ సారి మీ వెనుక టీవీలు గట్రా ఉంటే చూసుకోండి" అంది వెంకా యమ్మ,

అప్పటికే వెంకాయమ్మ ఇంట్లోకి పోలీసులు

వచ్చేసారు.

వీడియో కాల్‌లో ఉన్న వాళ్లు బిత్తరపోయారు.

"హలో మై డియర్ ఎనిమీస్.. కాల్ కట్ చేసిన లాభం లేదు..ఈ వీడియో కాల్‌లైవ్‌లో వస్తుంది. ఈ పాటికి ముంబై పోలీసులు మీ డెన్‌ను చుట్టుముట్టే ఉంటారు...సైబర్ నేరాలను ఇన్వెస్టిగేట్ చేస్తున్న డీసీపీ కార్తికేయ చెప్పాడు.

అప్పటికే ముంబైలో డిజిటల్ అరెస్ట్ పేరుతో కాల్స్ చేస్తున్న వాళ్లను ట్రేస్ చేసి.. వాళ్ల స్థావరాన్ని చుట్టుముట్టారు..

వెంకాయమ్మ ఇంటి ముందు ఓబీ వ్యాన్లు.. మీడియా పోలీసులు..

డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో సైబర్ నేరాలు చేస్తున్న కీలకమైన ముఠాను పట్టించిన వెంకాయమ్మ నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యింది.

* * *

ఇంట్లో నుంచి వెంకాయమ్మ బయటకు రాగానే మీడియా ధృతరాష్ట్ర కౌగిలిలా పట్టేసింది.

పక్కనే పోలీసులు.. చిరునవ్వులు చిందిస్తూ సైబర్ నేరాల పని పట్టే సిట్ ఆఫీసర్ కార్తికేయ,

కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడిలా కనిపించి, అనిపించింది తన విశ్వరూపం చూపిస్తూ వెంకాయమ్మ

"అందరికీ నమస్కారం.. నా పేరు వెంకాయమ్మ. నేనొక సాధారణ మహిళను. సీనియర్ సిటిజెన్‌ను.. నా భర్త దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీర జవాన్.

యుద్ధం సరిహద్దుల్లోనే కాదు. దేశం లోపల కూడా చేయాలి. శత్రువులు మన పక్కనే ఉన్నారు. మనం ఉపయోగించే స్మార్ట్ ఫోన్లు, అంత కన్నా స్మార్ట్ టెక్నాలజీని మనం కాలక్షేపం కోసమే వాడుతున్నాం. ఒక్కసారి సైబర్ నేరాలను అణిచివేసే పోలీసులకు సహాయంగా వాడితే.. ఆ ఆలోచనే ఈ ఆపరేషన్ డిజిటల్ అరెస్ట్. రోజూ సైబర్ నేరాల గురించి ప్రభుత్వం, పోలీసులు చెబుతూనే ఉన్నారు. ఫోన్లు చేయడం, బెదిరించడం.. మనం బెదిరి పోవడం. చదువుకున్న వాళ్లు కూడా భయపడి పోతున్నారు. మోసపోతున్నారు. హత్య చేసినా వెంటనే ఉరి శిక్ష వేయరు. అలాంటిది ఎటువంటి ఆధారాలు లేకుండా, ఎఫ్ఐఆర్ లేకుండా, వీడియోలో డిజిటల్ అరెస్ట్ వారెంట్ ఇచ్చి అరెస్ట్ చేస్తారా? ఈ చిన్న లాజిక్ తెలియకుండా మోసపోతూనే ఉన్నారు.

ఒక మేజర్ భార్యగా, ఒక మహిళగా,ఒక బాధ్యత కలిగిన సిటిజెన్‌గా ఏదైనా చేయాలనుకున్నాను.సైబర్ నేరగాళ్లు డబ్బున్న వాళ్లను, ఒంటరిగా ఉన్నవాళ్లను టార్గెట్ చేస్తారు. ఆ రోజు కోసం ఎదురు చూశాను. ముందు జాగ్రత్తగా డీసీపీ కార్తికేయ గారికి విషయం చెప్పాను.

అనుకున్నట్టుగానే సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. వాళ్లను మాటల్లో పెడుతూనే, డీసీపీ గారికి మెసేజ్ పెట్టాను.కావాలనే వాళ్లను మాటల్లో పెట్టాను. ఈలోగా నేరగాళ్ల ఆచూకీ ట్రేస్ అవ్వొచ్చు. స్మార్ట్ ఫోన్‌ను ఎలా స్మార్ట్‌గా వాడాలో నేర్చుకున్నాను.చాలా ఫాస్ట్‌గా వాట్సాప్‌లో టైప్ చేయడం తెలుసుకున్నాను.." వెంకాయమ్మ ఆగి మీడియా వైపు చూసింది.

"మీలో ఎవరికో ఎప్పుడో ఒకప్పుడు ఇలాంటి బెదిరింపు ఫోన్ రావొచ్చు. భయపడకండి, వాళ్లను మాటల్లో పెట్టండి. అవసరమైతే.."ఏం చేసుకుంటారో చేసుకోమనండి" వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ఎలాంటి నేరం చేసినా, ఫోన్ కాల్స్‌తో ఏ దర్యాప్తు, పోలీస్ సంస్థ బెదిరించదు" అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. సాధ్యమైనంత మేర అవసరమైతే బూతులు తిట్టినా తప్పులేదు. సెన్సార్ వరకు వెళ్లని బూతులే సుమా.., నవ్వుతూ అంది వెంకాయమ్మ.

"అది సరే..ఈ లైవ్ ఎలా సాధ్యమైంది?" మీడియా ప్రశ్నించింది.

నవ్వి తన కళ్లజోడు సవరించుకుంటూ వాళ్లను చూస్తూ చెప్పింది వెంకాయమ్మ.

"ఎందుకైనా మంచిదని కళ్లజోడులో కెమెరా పెట్టాను స్మార్ట్ ఫోన్‌కు కనెక్ట్ చేశాను. వాళ్ల కదలిక, మాటలు, నాతో సంభాషణ లైవ్‌లో అందరూ చూస్తున్నారన్న విషయం సైబర్ నేరగాళ్లు గమనించే లోగా మన పోలీస్ అధికారులు తమ సామర్థ్యాన్ని చూపించారు. సైబర్ నేరగాళ్ల ఆట కట్టించారు".

డీసీపీ కార్తికేయ మీడియా ముందుకు వచ్చి చెప్పాడు.

"వెంకాయమ్మ గారికి పోలీస్ డిపార్ట్‌మెంట్ రుణపడి ఉంది. ఒక సిటిజెన్‌గా తను చూపించిన చొరవ, స్మార్ట్ ఫోన్‌ను, టెక్నాలజీని మంచికి ఉపయోగిస్తూ చేసిన ఈ ఆపరేషన్ పేరు "డిటెక్టివ్ వెంకాయమ్మ ఏ డిజిటల్ అరెస్ట్"

ఒక డిటెక్టివ్‌ను మించిన పరిశోధన, అడ్వెంచర్... ప్రతి వ్యక్తి ఇలా రియాక్ట్ అయితే సైబర్ నేరాలు తగ్గుతాయి. సైబర్ నేరగాళ్ల వెన్నులో చలి పుడుతుంది."

చప్పట్లతో మార్మోగిపోయింది.

దేశమంతా ఈ లైవ్ చూస్తూ చప్పట్లతో డిటెక్టివ్ వెంకాయమ్మను అభినందించింది.

మీడియాలో ట్రేండింగ్‌లో ఉన్న ఒకే ఒక హెడ్డింగ్.

"డిటెక్టివ్ వెంకాయమ్మ@ డిజిటల్ అరెస్ట్"

* * *

(సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ, స్మార్ట్ ఫోన్‌ను స్మార్ట్‌గా వాడుతూ, సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి అంతకన్నా స్మార్ట్‌గా టెక్నాలజీని ఉపయోగించే వారికి..ఈ కథ అంకితం) ★

పాలమూరు : సంఘశతాబ్ది సందర్భంగా పాలమూరులో జరిగిన ప్రతిష్టితవ్యక్తుల సమావేశంలో ప్రసంగిస్తున్న దక్షిణమధ్య క్షేత్రప్రచారక్ భరత్‌కుమార్. కార్యక్రమంలో పాలమూర్ విభాగ్‌సంఘచాలక్ ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సంఘచాలక్ వసంతం వెంకటేశ్వర్లు, 700మంది వివిధరంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

హిందూ బంధువులకు..
శ్రీ పరాభవ నామ
సంవత్సర
ఉగాది,
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
వెంకటాద్రి రెడ్డి
(అడ్వకేట్ -గద్వాల్)
బీజేపీ సీనియర్ నాయకులు, తెలంగాణ

SINCE 1975
రైతు సోదరులకు, డీలర్ మహాశయులకు
మరియు శ్రేయోభిలాషులకు
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది
మరియు
శ్రీరామ నవమి శుభాకాంక్షలు
ISO 9001:2015 CERTIFIED
Bhagya Zinc
Chelated Zinc as Zn - EDTA
MICRONUTRIENT FERTILIZER
OUR PRODUCTS:
• Chelates of Zn, Fe, Mn, Ca, Cu, Mg and their Mixtures as per various State Grades
• Sulphates of Zn, Fe, Mn, Cu, Mg and their Mixtures as per various State Grades
• Born Fertilizers - Deca, Penta & Octa (10.50%, 14.50%, 20%)
• Zinc Oxide Suspension Concentrate 39.50%
• Liquid Calcium 11%
• Boron Ethanolamine 10%
• Potassium Thiosulfate
• Calcium Thiosulfate
• WSFs: Potassium Nitrate, Calcium Nitrate, MAP, MKP, 19-19-19, 28-28-0 etc.
Since 1975
BHAGYANAGAR LABORATORIES
S-12, EEIE, Phase II, Balanagar, Hyderabad, Telangana - 500 037, India.
Customer Care: +91 40 2307 8309.
Licensed to Market in: Telangana, Andhra Pradesh, Karnataka, Chhattisgarh, Madhya Pradesh, Rajasthan, Punjab, Haryana, Himachal Pradesh & Uttar Pradesh with more to follow!
Looking at: Potential tie-ups for marketing of our products in various states through multiple channel partners like Distributors / Wholesalers / Dealers / Selling Agents / Corporate Fertilizer Companies etc., Both in Retail, others brands retail and bulk.
Inclusion of new line of products (Organics, Bios etc.) from other reputed manufacturers for retail marketing and trade.
studio7designs call: 968 55 66 731

భాగం-27

స్వార్థం - పరహితం

ప్రజల స్వార్థం నుంచే రాజ్యవ్యవస్థ ఏర్పడిందని హాబ్స్ అభిప్రాయపడ్డాడు. కానీ అది పూర్తిగా నిజం కాదు. పరహితాన్ని కోరుకుని పనులు చేపట్టేవారు ఎందరో సమాజంలో అనాది నుంచి ఉన్నారు. భారతీయ తత్త్వశాస్త్రం ప్రకారం రాజ్యం పుట్టుక పరహితాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పడిందే అని చెప్పాల్సి వస్తుంది.

హాబ్స్-హాలవేసియస్‌ల అభిప్రాయంలో, 'జీవులు పరోపకారాన్ని ఆత్మహితం కోసమే... అంటే, తమ స్వార్థం కోసమే చేస్తారు.' కానీ పులి వంటి క్రూరజంతువులు సైతం తమ పిల్లల్ని సంరక్షించు కోవడం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేయడం చూస్తుంటాం. అందువల్ల జీవులలో ప్రేమ - పరోపకారం అనేవి స్వభావసిద్ధంగా ముందు నుంచి ఉంటాయని చెప్పాల్సి వస్తుంది. నీతిశాస్త్రకారులు దీనినే ఈ కింది విధంగా చెప్పారు.

ఎవరైతే స్వార్థాన్ని త్యాగం చేసి మరీ, పరోపకారమే చేస్తుంటారో... వారే సత్పురుషులు. ఎవరైతే తమ స్వార్థం చూసుకుంటూనే పరోపకారం కూడా చేస్తుంటారో... వారు సామాన్యులు. ఎవరైతే తమ స్వార్థం కోసం పరహితానికి విఘాతం కలిగిస్తుంటారో వారు మానవ రూపంలో ఉన్న రాక్షసులు. అయితే ఎవరైతే నిష్కారణంగానే పరహితానికి విఘాతం కలిగిస్తుంటారో... వారిని ఏ పేరుతో పిలవాలి; ఈ విషయం మనకు అర్థం కాదు.

సామాన్యులు స్వార్థపూరితులు కావచ్చునేమో కానీ కేవలం వారితోనే ఏ సంస్థా నిర్మాణం జరగదు. సామాన్య రూపమందు జనులు అబద్ధం చెప్పేవారు, తెప్పతగలేసేవారు అయినప్పటికీ వ్యవహారం చేసేటప్పుడు - వ్యవస్థాపకత్వం చేపట్టేటప్పుడు అదే అబద్ధాల కోరుతనం, కృతఘ్నతలనే ఆశ్రయించినట్లయితే అది ఆ సంస్థకే అనర్థం అవుతుంది. దీనికంటే ఉన్నతమైన సామాజిక సుఖం అంటే మానవజాతి సుఖాన్ని ఆకాంక్షించి... సమాజంలో ఉన్నవారు చేయాల్సిన కార్య - అకార్యాలను నిర్ణయించడం శ్రేష్ఠమైన పని.

ఒక పని చేసినప్పుడు అనేకమందికి లాభం కలిగినట్లే... మరికొందరికి దానివల్ల కష్టనష్టాలు కూడా కలుగుతాయి. గుడ్లగూబకు పగటివెలుగు పడదు. అందుకని పగటినే నిషేధించాలని కోరుకోవడం అసంబద్ధం. అందువల్ల, 'బహుజన హితాయ' అనే విచారమూ ఆవశ్యకమే. ఒక్కొక్కసారి క్రమబద్ధంగా జీవించే వారు సరైన సమయాన్ని చూపించే గడియారాన్ని మాత్రమే నమ్ముతారు. దాని అనుసారంగా పనులన్నీ చకచకా నెరవేరాలని కోరుకుంటారు. కానీ మనుషులంటే యంత్రాలు కాదు. ఇక్కడ వారి అంతరంగాలే ప్రతిబింబిస్తాయి. ఎవరైనా లంచం ఇవ్వడం వల్ల, చోర్‌బజార్‌లో ఏదైనా వస్తువును కొనుగోలు చేయడం వల్ల పరోపకారం చేస్తున్నాడనుకుందాం.... ఈ విషయాన్ని మీరు కూడా కాసేపు నమ్మండి. అంతమాత్రం చేత లంచం ఇవ్వడం, దొంగతనాలు చేయడం న్యాయసమ్మతం అని చెప్పలేం.

అమెరికాలోని ఒక నగరంలో ట్రామ్ బళ్ల అవసరం ఎంతో ఉంది. కానీ అక్కడి ప్రభుత్వం అంత తేలికగా దానికి అనుమతులివ్వలేదు. ఒక సంస్థ యజమాని లంచం ఇచ్చి మంజూరు చేయించుకున్నాడు. ట్రామ్ బళ్లు నడిపించాడు. దానివల్ల అనేకమందికి లాభం చేకూరింది. కానీ కొంత కాలానికి లంచం విషయం బయటికి పొక్కింది. దాంతో ఆ సంస్థ స్థాపకుడికి శిక్ష పడింది.

ఒక పనికోసం ఒక నిరుపేదకు నాలుగు పైసలు కావాలి. అది అతడికి చాలా పెద్దమొత్తం. అదే అమెరికాలో అయితే లక్షలాది రూపాయలు కావాల్సి వస్తుంది. అందువల్ల ఒక్కోసారి ఎవరైనా నాలుగుపైసలు దానం చేయగలిగితే... అది కూడా ఎంతో గొప్పదానం అవుతుంది. బాహ్యపరిణామాలను ఆశించి నీతిమంతులు కావడం, బుద్ధియందు ధ్యానం నిలపడం ఆవశ్యకం అవుతుంది.

చిన్నవైన కీటకాలతో మొదలుపెట్టి మానవుల వరకూ అందరినీ తనతో సమానంగా చూసే వారు, తమ సంతానాన్ని, తమ జాతినీ కూడా రక్షించుకోగలుగుతారు. ఎవరికీ దుఃఖం కలిగించకుండా, బంధువులకు యథాశక్తిగా సహాయం చేస్తుండ గలుగుతారు. అందువల్ల సజీవ సృష్టియందు ఈ సహాయోగిత సంభవమే.

అనేక కీటకాల్లో స్త్రీపురుష భేదం ఉండదు. వాటి దేహాలలోనే కొన్ని మార్పులు సంభవించి... వేరొక ప్రాణి పుడుతూ ఉంటుంది. అటువంటి సందర్భాల్లో సంతానం కోసం తమ శరీరాంశలను త్యాగం చేయాలనే బుద్ధి సర్వజాతుల్లోనూ ఉంటుందని మనం చెప్పుకోవాలి. అడవిలో జంతువులు, మనుష్యులలో కూడా ఇటువంటి ప్రవృత్తి ఉంటుంది. అందువల్లనే మానవులు పరార్థమందు ఉన్నదే సుఖమని భావిస్తారు. స్పెన్సర్ అనే తాత్త్వికుడు కూడా దీనిని అంగీకరించాడు. భారతీయుల భావనలో పరార్థమే (ఇతరుల శ్రేయస్సు) ఎవరికైతే స్వార్థమై ఉంటుందో... అట్టి పురుషులు సత్పురుషులలో శ్రేష్ఠులు.

మానవులు వేరెవరైనా తమను హత్య చేస్తారేమో అనే భయం చేత... వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని పరిత్యాగం చేసి... దానిని నిరంకుశుడైన పాలకుని చేతిలో ఉంచుతారు అని హాబ్స్ చెప్పాడు. ఇది ఒక అడివిపిల్లి మృత్యుభయం చేత పులిని శరణు జొచ్చడం లాంటిది. హాబ్స్ సిద్ధాంతం ప్రాచీన ధార్మికులను అంగీకరించదు. అతని అభిప్రాయంలో, 'రాజ్యాధికారం అనేది ఈశ్వరుని చేత నిర్ణీతమైంది. అది ధార్మికమైనది, పితృపరంపరగా వచ్చినది కాదు. ప్రజల ఎంపిక వల్ల వచ్చినది కూడా కాదు. వస్తుతః పాశ్చాత్య తత్త్వశాస్త్రకారులు తాము జీవించిన కాలంనాటి పరిస్థితుల నుంచి బయటపడి, విచారాన్ని కొనసాగించలేకపోయారు. అలాగే హాబ్స్ కూడా తనలోని భయం మూలంగా ఏర్పడిన స్వభావాన్ని అనుసరించి, భయమూలక సిద్ధాంతాన్ని రచించాడు.

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

సొంతగడ్డపై భారత్ సరికొత్త చరిత్ర!

చిట్టిపొట్టి టీ-20 క్రికెట్లో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. సొంతగడ్డపై జరిగిన టీ-ట్వంటీ -2026 ప్రపంచకప్ టైటిల్ పోరులో న్యూజిలాండ్ ను చిత్తు చేసి వరుసగా రెండోసారి విజేతగా నిలిచింది. మూడుసార్లు ప్రపంచకప్ నెగ్గిన తొలి, ఏకైకజట్టుగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది.

దేశవిదేశాలలోని కోట్లాదిమంది అభిమానులను గత మూడువారాలుగా అలరిస్తూ వచ్చిన 2026- ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌ను ఆతిథ్య భారత్ నెగ్గి అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. సూర్యకుమార్ నాయకత్వంలోని భారత్ జట్టు ఈ టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ అపూర్వ విజయంలో ప్రధానపాత్ర వహించిన ఓపెనర్ సంజూ శాంసన్‌కు ప్లేయర్ ఆఫ్ ది చాంపియన్ షిప్, యార్కర్లకింగ్ జస్ ప్రీత్ బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్స్ అవార్డులు దక్కాయి.

ఇటు సంజూ... అటు బుమ్రా..

గ్రూపులీగ్ దశ నుంచి సూపర్-8 రౌండ్ వరకూ ఒక్క ఓటమి మాత్రమే చవిచూసిన భారత్.. డాషింగ్ ఓపెనర్ సంజు శాంసన్, యార్కర్లకింగ్ జస్ ప్రీత్ బుమ్రాల అసాధారణ ప్రతిభతో మాజీ చాంపియన్లు వెస్టిండీస్, ఇంగ్లండ్ జట్లను మట్టికరిపించి వరుసగా రెండోసారి, మొత్తం మీద నాలుగోసారి ఫైనల్ చేరింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా..లక్షా 20 వేల మందికి పైగా అభిమానులు, పలువురు ప్రముఖుల సమక్షంలో జరిగిన టైటిల్ సమరంలో భారత్‌కు ఎదురేలేక పోయింది. ఓపెనింగ్ జోడీ సంజూ శాంసన్- అభిషేక్ శర్మ మొదటి (పవర్ ప్లే) 6 ఓవర్లలోనే 96 పరుగుల ప్రపంచ రికార్డు నమోదు చేయడంతోనే భారీ విజయం ఖాయమై పోయింది. 20 ఓవర్లలో భారత్ 255 పరుగుల రికార్డు స్కోరు నమోదు చేయడంతో న్యూజిలాండ్ భారీ లక్ష్యంతో చేదనకు దిగి 19 ఓవర్లలోనే కుప్ప కూలిపోయింది.

భారత మెరుపు ఓపెనర్ సంజు శాంసన్ వరుసగా మూడోమ్యాచ్‌లో 80కి పైగా స్కోరు సాధించి రికార్డుల మోత మోగించాడు. మొత్తం 4 మ్యాచ్‌ల్లో 321 పరుగులు, 24 సిక్సర్లు సాధించి 2026 ప్రపంచకప్ అత్యుత్తమ ఆటగాడి అవార్డు అందుకొన్నాడు. తన యార్కర్ల మాయాజాలంతో 14 వికెట్లు పడగొట్టిన బూమ్ బూమ్ బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్స్ అవార్డు దక్కింది.

భారత్ రికార్డులే రికార్డులు....

2007 ప్రారంభ టీ-20 ప్రపంచకప్ నుంచి ప్రస్తుత 2026 ప్రపంచకప్ వరకూ జరిగిన మొత్తం 10 టోర్నీలలోనూ మరేజట్టుకూ సాధ్యంకాని రికార్డులను భారతజట్టు నెలకొల్పింది. గత తొమ్మిది ప్రపంచకప్ పోటీలలో ఏ జట్టూ వరుసగా రెండుసార్లు ప్రపంచకప్‌ను సొంతం చేసుకోలేదు. అంతేకాదు.. పోటీలకు ఆతిథ్యమిచ్చిన మరే జట్టూ విజేత కాలేకపోయింది. ఈ రెండు అరుదైన రికార్డులను భారతజట్టు సాకారం చేసింది. ఆతిథ్య దేశం హోదాలో ప్రపంచకప్ నెగ్గడంతో పాటు, ఆ కప్‌ను నిలబెట్టుకొన్న (వరుసగా రెండోసారి నెగ్గిన) తొలి జట్టుగా కూడా భారత్ చరిత్ర సృష్టించింది. మూడు సార్లు టీ-20 ప్రపంచకప్ ను సాధించిన తొలిజట్టు ఘనతను సైతం భారత్ సొంతం చేసుకోగలిగింది.

ఐసీసీ (వన్డే, టీ-20 ప్రపంచకప్, మినీ ప్రపంచకప్, టెస్టు లీగ్)టోర్నీల ఫైనల్స్‌కు 15సార్లు చేరిన తొలిజట్టుగా కూడా భారత్ నిలిచింది. పరిమిత ఓవర్ల (వైట్ బాల్) క్రికెట్లో 14 ఐసీసీ ప్రపంచకప్ టైటిల్స్ సాధించిన ఏకైకజట్టు భారత్ మాత్రమే. మూడు టీ-20, రెండు వన్డే, మూడు మినీ ప్రపంచ కప్ ట్రోఫీలతో పాటు ఆరు అండర్ -19 ప్రపంచకప్ టైటిల్స్‌ను సైతం భారత్ సాధించడం ద్వారా అగ్ర స్థానంలో నిలిచింది. మూడు ఫార్మాట్ల లోనూ మొత్తం 15 ఫైనల్స్ ఆడిన భారత్ రెండుసార్లు వన్డే ప్రపంచ కప్ (1983, 2011), మూడుసార్లు టీ-20 (2007, 2024, 2026) ప్రపంచకప్, మూడుసార్లు మినీ (చాంపియన్స్ ట్రోఫీ) ప్రపంచకప్ ట్రోఫీలు అందుకోగలిగింది. టెస్టు లీగ్ ఫైనల్స్ చేరిన రెండుకు రెండుసార్లూ రన్నరప్ స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

రికార్డుస్థాయిలో ప్రైజ్ మనీ...

ఐసీసీ టీ-20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ప్రైజ్ మనీ అందుకొన్న జట్టుగా కూడా భారత్ రికార్డుల్లో చేరింది. 2026 ప్రపంచకప్ టోర్నీకు రూ. 120 కోట్లు (13.5 మిలియన్ డాలర్లు) ఐసీసీ ప్రైజ్ మనీ ప్రకటించింది. గత ప్రపంచకప్ కంటే ప్రస్తుతం నజరానా మొత్తాన్ని 20 శాతం మేర పెంచారు. గ్రూపులీగ్ దశలో పాల్గొన్న మొత్తం 20 జట్లకూ గ్యారెంటీ మనీని నిర్వాహక సంఘం అందుబాటులో ఉంచింది. భారతజట్టుకు రూ. 27.48 కోట్లు (3 మిలియన్ డాలర్లు), రన్నరప్ న్యూజిలాండ్ జట్టు రూ. 14.65 కోట్లు (1.6 మిలియన్ డాలరు) అందుకొన్నాయి. సెమీఫైనల్స్‌లో నిష్క్రమించిన జట్లకు రూ. 724 కోట్ల చొప్పున, సూపర్-8 దశలో తలపడిన జట్లకు రూ. 3.48 కోట్ల వంతున దక్కాయి. గ్రూపులీగ్ దశలోనే ఇంటిదారి పట్టిన జట్లకు సైతం రూ. 2.29 కోట్ల చొప్పున ఐసీసీ అందచేసింది. స్టేడియంలో 1.20 లక్షల మంది క్రీడాభిమానులు, వివిధ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా 73 కోట్ల మందికిపైగా వీక్షించడం మరో ప్రపంచ రికార్డుగా మిగిలిపోతుంది. ఈ విజయంతో దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన జట్టుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు.

కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
SUN DENTAL CARE
24-124,Beside Venkateshwara Swamy Temple, Anand Bagh X Roads, Safilguda, Malkajgiri, Hyd-47.
+91 98485 15000, 94924 40466, 040-35537653
మీ శ్రవణ్ ఊరపల్లి MCA
G.H.M.C మాజీ కార్పొరేటర్, మల్కాజిగిరి నియోజకవర్గం

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది & శ్రీరామనవమి
శుభాకాంక్షలతో...
M/s. SRINIVASA
SEEDS & FERTILIZERS
Prop : K. TIRUMALA REDDY
Shop No : 2-11- 49, 50, 51, Near Bus Stand, Mahaveer Complex,
Shamshabad, RangaReddy Dist.E-mail : tirumalareddykandada@gmail.com
Cell : 9392234353,
Ph : 08413-222014

హిందూ బంధువులందరికి
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి
శుభాకాంక్షలు...
ISHWAR KUMAR NAREDI
Proprietor
B.E.(Mech)
Cell : 9849536579
SHIV ENTERPRISES
Manufacturers of:
Press Components, Deep Drawing Components,
Metal Framing (Spinning) In Ferrous & Ferrous Metals
Plot no.113, CIEEP Gandhinagar, Balanagar Township, Hyderabad- 500037
They only live, who live for others - Vivekananda

శ్రీమతి మల్లంపాటి ఆయుష్మతీ దేవి

జననం : 19-03-1944
మరణం: 12-03-2025

స్మృత్యంజలి

భౌతికంగా మీరు దూరమై సంవత్సరం అయినా,
మాతోనే ఉన్నట్టుంది..
మీ జ్ఞాపకాలే మాకు నిత్య మార్గదర్శకాలు..
అమ్మా! మీకు ఇదే 82వ జయంతి నివాళి..!
శోక తప్తహృదయంతో..

మల్లంపాటి విజయ్‌కుమార్ & భారతి
కృష్ణకుమారి & నాగేశ్వరరావు జాలపర్తి
కృష్ణజ్యోతి & సత్యనారాయణ మతుకుమల్లి
కుటుంబ సభ్యులు
9000004096

With Best Compliments from :

SVC
PROJECTS PRIVATE LIMITED

SVC Projects Private Limited
CIVIL, ELECTRICAL, AIR CONDITIONING ENGINEERS & CONTRACTORS
No. 402, Dwaraka Plaza, Dwarakanagar, Visakhapatnam-530016
Phone : 2551265, 2793600, 2792346, e-mail : corporate@svcprojects.com

సంపన్న గోమయంతో సమృద్ధ భారత్!

భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధి సభలో వక్తలు

భాగ్యనగర్ : దేశ రైతాంగం సమస్యల పరిష్కారానికి బీకేఎస్ నిరంతరం ప్రయత్నం చేస్తున్నదని బీకేఎస్ జాతీయ అధ్యక్షుడు కొండెల సాయిరెడ్డి తెలియ చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) అఖిల భారత ప్రతినిధి సభలు భాగ్యనగర్ అన్నోజిగూడ ఆర్‌వీకేలో ఫిబ్రవరి 27, 28 మార్చి 1న జరిగాయి. సాయిరెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఆరోగ్యకరమైన పంటలు పండించటం కోసం , రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి గో ఆధారిత జైవిక కృషి శాస్త్రీయ విధానం రూపకల్పన చేస్తామని అన్నారు.

ఈ సమావేశాలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 38 మంది, ప్రతినిధులు 614 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది అఖిల భారతీయ పెద్దలు మార్గదర్శనం చేశారు. సభల నిర్వహణలో అలంకరణ మొదలుకొని భోజనాలవరకు పర్యావరణ హితంగా ఉండేటట్లుగా జాగ్రత్త వహించారు. అఖిలభారత ప్రధాన కార్యదర్శి మోహిని మోహన్‌మిశ్రా సభ ముందు వార్షిక నివేదిక సమర్పించారు. అనంతరం అన్ని రాష్ట్రాల ప్రతినిధులు కూడా వార్షిక నివేదిక సమర్పించారు. అఖిల భారత సంపర్కప్రముఖ్ (ఆర్ఎస్ఎస్) రామ్‌లాల్ ప్రతినిధులకు భవిష్య కార్యాచరణ మార్గనిర్దేశనం చేసారు. వ్యవసాయ రంగంలో వినూత్న ప్రయోగాలు, సంస్థ బలోపేతం, గ్రామీణ వలసలు అరికట్టడం, పంచపరివర్తన మొదలగు అంశాల అమలుపై దృష్టిపెట్టాలని కోరారు.

బీకేఎస్ అఖిల భారత సంఘటనమంత్రి దినేష్ దత్తాత్రేయ కులకర్ణి మాట్లాడుతూ సంస్థ మార్చి 4, 1979 న ఆవిర్భవించిందని, 2029లో 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపు కోవాలని చెప్పారు. ఈ దిశగా స్వర్ణోత్సవాలు భారతీయ వ్యవసాయ మూల విధానం "గో కృషి వాణిజ్యం" ను మన రైతులచే ఆచరింపచేసి మన బీకేఎస్ మూల సంకల్పం **"స్వావలంబి కిసాన్, సంపన్న గ్రామం, సమర్థ భారత్"** ను సాకారం చేసుకోవాలని చెప్పారు. ఈ దిశగా మనం కార్యం కంటే బలమైన కార్యకర్తలను తయారుచేసుకోవాలని కోరారు.

ఈ సభలను నిర్వహించేందుకు 143మంది కార్యకర్తలు, రైతుల నిర్విరామ కృషి వెలకట్టలేనిది. సభల నిర్వహణలో దక్షిణ మధ్యక్షేత్ర (కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ) సంఘటన మంత్రి దొనూరి రాము దిశానిర్దేశనం చేశారు. జాతీయ కార్యవర్గ సభ్యులు, జాతీయ విద్యుత్ ప్రముఖ్ ముదిగంటి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు జోగినిపల్లి శ్రీరంగారావు, సంఘటనమంత్రి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబీర్ ఆనందరావు నేతృత్వంలో ప్రతినిధి సభలు విజయవంతమయ్యాయి.

ప్రతినిధి సభ తీర్మానం: 'ఆవులలో లింగ క్రమబద్ధీకరణ వీర్య ఉపయోగ సాంకేతిక పరిజ్ఞానాన్ని నిషేధించాలి.'

భారతీయ జీవనశైలి, గ్రామీణ – దేశ ఆర్థిక వ్యవస్థ పశువుల పెంపకంపై కేంద్రీకృతమై ఉంది. దేశీయంగా వివిధ ప్రాంతాలకు చెందిన గోజాతులు అక్కడి వాతావరణం అనుకూలత వలన వ్యాధి నిరోధకత, తక్కువ నిర్వహణ ఖర్చు, ఎక్కువ ఉత్పత్తితో పాటు, గోమూత్రం, పేడలోని ప్రయోజనకరమైన బాక్టీరియా కారణంగా నేల పోషకం కీలకమైనవి, చారిత్రాత్మకంగా భారతదేశంలో గోవుల పెంపకం వ్యవస్థీకృతంగా, సమాజ ఆధారిత, సమతుల్య వ్యవస్థతో నిర్వహిస్తున్నారు. దీనిలో ఎంపిక చేసిన నందులను (ఎద్దులు) ఆయా ప్రాంతాలలోని గో సంతతి పెంచడానికి ఉపయోగించేవారు. ఈ ప్రక్రియలో మొత్తం గ్రామం సమష్టి బాధ్యతతో వ్యవహరించేది. జన్యుపరమైన మెరుగుదల, వైవిధ్యాన్ని కాపాడడానికి 3-4 సంవత్సరాలకు ఒకసారి పొరుగు గ్రామాలతో ఈ నందులను మార్చుకునేవారు. ఈ శాస్త్రీయ ఆధారిత సాంప్రదాయం సంతానోత్పత్తి వ్యవస్థ ప్రాథమిక లక్ష్యం. దీనితో జన్యుపరంగా రక్తసంబంధమైన (సోదరుడు-సోదరి, తల్లి-తండ్రి సంతానోత్పత్తి) వంశాల ప్రతికూల ప్రభావాలను నివారించడం, దీర్ఘకాలికం జన్యు వైవిధ్యాన్ని సంరక్షించడం జరుగుతుంది. ఇది ఆవుల ఉత్పాదక సామర్థ్యం, పర్యావరణ అనుకూలతలను నిర్ధారితంగా ఉంచుతుంది. ప్రస్తుతం వేగవంతమైన వాతావరణ మార్పుకు సందర్భోచితంగా ఉంటుంది. ఏదైనా జాతిలో పునరావృతమయ్యే సంతానోత్పత్తి (ఒకే కుటుంబం – బంధువులతో సంబంధం గల సంతానోత్పత్తి) తో జీవవైవిధ్యం కోల్పోయి భవిష్యత్ తరాలు, జాతులు అంతరించిపోతాయి.

కాబట్టి ప్రస్తుతం అవలంబిస్తున్న పాడి పశువుల సంతానోత్పత్తి వీర్యక్రమబద్ధీకరణ విధానాన్ని వెంటనే నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారతీయ కిసాన్‌సంఘ్ విజ్ఞప్తి చేస్తున్నది.

సేవాభారతికి తోడు సజ్జనశక్తి

భాగ్యనగర్ : సమాజంలో మనం చేస్తున్న సేవాకార్యక్రమాలను సూత్రబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైనవన్నీ నెరవేర్చుకొనడానికి కార్యాలయం అవసరమని అఖిల భారత సహ సర్‌కార్యవాహ ముకుంద అన్నారు.

మార్చి 4న భాగ్యనగర్, నింబోలిఅడ్డలో తెలంగాణ ప్రాంత సేవాభారతి నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ముకుంద మార్గదర్శనం చేస్తూ సంఘ ప్రేరణతో ప్రారంభమైన రాష్ట్రీయ సేవాభారతి కేవలం స్వయంసేవకుల ద్వారానే కాకుండా సమాజంలోని సజ్జనశక్తిని జోడించుకొని నిరపేక్షభావనతో దేశం మొత్తంలో 12లక్షల 25వేల సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నదని చెప్పారు. ఇన్నిరకాలసేవా కార్యక్రమాలను పరిశీలించినపుడు ఎక్కువ కార్యక్రమాలు మాతృమూర్తుల ద్వారా జరుగుతుండటం శుభకరం. తెలంగాణ ప్రాంతంలో వివిధరకాల సేవా కార్యక్రమాలను సేవాభారతి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి అధ్యక్షులు డి. దుర్గారెడ్డి, ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, డాక్టర్ సుమలత, ప్రదాన కార్యదర్శి రాంమూర్తి ప్రబల, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సంఘటనమంత్రి వాసు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త నాగేంద్ర ప్రసాద్ కన్నుమూత

నంద్యాల : జాతీయ భావజాలాన్ని ప్రచారం చేసే గొంతు మూగబోయింది. అనేకవందల మందికి స్ఫూర్తినిచ్చే ఆ వ్యక్తిత్వం నిశ్చలంగా నిలిచిపోయింది. ప్రముఖ సామాజిక కార్యకర్త, ఆర్ఎస్ఎస్ పూర్వ ప్రచారక్ నాగేంద్రప్రసాద్ మార్చి 2న నంద్యాల జిల్లా, కాల్వబుగ్గ, సురభి గోశాలలో కన్నుమూశారు.

నాగేంద్రప్రసాద్ జులై 4, 1958న జన్మించారు. 1975 నవంబర్‌లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహంలో రెండవ బ్యాచ్ విద్యార్థుల బృందంలో వీరు పాల్గొని నెలరోజులకుపైగా జైలుశిక్ష అనుభవించారు. 1979లో సంఘ ప్రచారక్‌గా బాధ్యత స్వీకరించిన నాగేంద్రప్రసాద్ రెండు సంవత్సరాలు ఆదిలాబాద్ నగరప్రచారక్‌గా, మెదక్, ఖమ్మం జిల్లా ప్రచారక్‌గా పనిచేశారు. ఆ తరువాత సంఘ ఆదేశానుసారం విశాఖపట్నం కేంద్రంగా ఉత్తరాంధ్ర జిల్లాల బీజేపీ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం పశ్చిమాంధ్ర ధర్మజాగరణ ప్రముఖ్‌గా, దేవాలయ పరిరక్షణ సమితి కార్యదర్శిగా బాధ్యత నిర్వహించారు.



నాగేంద్రప్రసాద్ సుమారు 15 సంవత్సరాల క్రితం సంఘ ప్రచారక్‌గా విరమించుకున్న తరువాత బ్రహ్మచారిగా ఉంటూ కర్నూలు జిల్లాలో 'వికాస భారతి' సంస్థను ప్రారంభించి హిందూ సమాజ చైతన్యం కోసం, దేవాలయం, గోవుల పరిరక్షణ, విద్యార్థులలో జాతీయ భావాల వ్యాప్తి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. 2019లో కాల్వ బుగ్గలో 'సురభి గోశాల' ప్రారంభించి జాతీయ నేతల విగ్రహాలను ప్రతిష్ఠింపజేశారు. మంచి వక్త అయిన ప్రసాద్ అనేక మందికి స్ఫూర్చినిచ్చి సామాజిక సేవా కార్యక్రమాలను చేసే విధంగా ప్రోత్సహించారు.

5 సంవత్సరాల క్రితం అస్వస్థతకు గురై, తిరిగి కొలుకొని పర్యటన ప్రారంభించిన నేపథ్యంలో మార్చి 2న తీవ్రమైన గుండెపోటు రావడంతో మరణించారు.

అఖిల భారతీయ ధర్మజాగరణ సహ సంయోజక్ ఎ.శ్యాంకుమార్, దక్షిణమధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కాచంద్రశేఖర్, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, వనవాసి మార్గదర్శక మండల్ పి.వి. సోమయాజులు, విశ్వహిందూపరిషత్ ఆకారపు కేశవరాజులతో పాటు అనేకమంది జ్యేష్ఠ కార్యకర్తలు నాగేంద్రప్రసాద్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

అఖిల భారత కార్యకారిణి సదస్యులు భాగయ్య, వీహెచ్‌పీ జాతీయ సంయుక్త కార్యదర్శి కప్పగంతు కోటేశ్వరశర్మ, ఆంధ్రప్రదేశ్ సహకార్యవాహ శ్రీనివాస్‌రెడ్డి తమ సంతాప సందేశాలు పంపించారు.

బాల జాగృతి

పొట్టేలు-ఎద్దు | కథ

సాధు జంతువైన ఎద్దును ఒక సింహం తరుముతూ వచ్చింది. ప్రాణభయంతో ఎద్దు కొన్ని మైళ్ల దూరం పరిగెత్తింది. ఏమి చేయాలో పాలు పోక, తరుముకొస్తున్న మృగరాజు నుండి తప్పించుకోవడానికి ఒక గుహలోకి చొరబడింది.

ఆ గుహ ఒక పొగరుబోతు పొట్టేలు నివాసం. దృఢమైన శరీరం, వాడియైన కొమ్ములు ఏ జంతువుకూ ఉండవని దాని భ్రమ. గుహలోకి చొరబడిన ఎద్దును చూసి పొట్టేలు 'ఎందుకొచ్చావు'అంటూ కొమ్ములతో పొడవడం ప్రారంభించింది. ఎద్దు ఎంత వారించినా పొట్టేలు వినలేదు.. సరికదా 'నా కొమ్ముల పోట్లు కాచుకో' అంటూ మరింతగా పొడవడం మొదలు పెట్టింది.

అప్పటికే అలసిపోయిన ఎద్దు పొట్టేలు దుడుకుతనాన్ని,దుర్మార్గాన్ని కొద్దిసేపు సహనంతో భరించింది. కాని సింహం కనుచూపు మేరలో కనబడకుండా పోయేసరికి ఎద్దు పొట్టేలుకు తన సత్తా చూపించింది.'నాకు నీకంటే బలమైన శరీరం, వాడియైన కొమ్ములు ఉన్నాయి' అంటూ పొట్టేలుపై ఎదురుదాడికి తిగింది. స్పృహను కోల్పోయేలా చేసింది. తేరుకున్న పొట్టేలు తన తప్పు తెలుసుకుని పశ్చాత్తాప పడింది. ★

మంచిమాట

అహంకారం సృష్టించే
చీకటిని ఛేదించడం ఎవరికీ
సాధ్యం కాదు

మెదడుకు మేత

ఒళ్లంతా గరుకయ్యా,
కరకర కోస్తే కడుపంతా
తీపయ్యా.. ఏమిటది?

ఛాంద్లర్లర్ల : ణుజుజ

పద్యం

నిండునదులు పారు నిల్చి గంభీరమై
వెళ్ళివాగు పాఱు వేగబోల్లి
అల్పుడాడు రీతి నధికుండు నాడునా
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : నీటితో నిండిన నదులు గంభీరంగ ప్రవహిస్తాయి. చిన్న సెలయేరులు పొంగి పొర్లుతూ వేగంగా ప్రవహిస్తాయి. చెడ్డగుణాలు గలవారు మాట్లాడినంత తొందరపాటుగా, మంచిగుణాలు గలవారు మాట్లాడరు.

శ్లోకం

ఉత్పలస్య చ అరవిందస్య
మత్స్యస్య కుముదస్య చ
ఏకయోని ప్రసూతానాం
తేషాం గంధం పృథక్ పృథక్ !!

భావం : కలువ, పద్మం, చేప, తెల్లకలువ ఒకే నీటి నుంచి పుట్టినప్పటికీ, దేని వాసన దానిదే. ఒకే తల్లి కడుపును పుట్టిన వారిలో కూడా కొందరికి కొన్ని విషయాల్లో పోలికలు ఉండవు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

బంగారం	మంగంపేట (కడప
బెరైటీస్	తుమ్మలపల్లి (వైఎస్ఆర్ జిల్లా)
యురేనియం	రామగిరి (అనంతపురం)
సింగరేణి బొగ్గు	పల్నాడు
సున్నపురాయి	కొత్తగూడెం

ఛాంద్లర్లర్ల : ణుజుజ

శాస్త్రవేత్తలు

జి.ఎన్. రామచంద్రన్



మాలిక్యులర్ బయోఫిజిక్స్ రంగంలో భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన శాస్త్రవేత్త గోపాలసముద్రం నారాయణ రామచంద్రన్ (జి.ఎన్. రామచంద్రన్). అక్టోబర్ 8, 1922న కేరలోని ఎర్నాకులంలో జన్మించారు. మానవ శరీరంలోని ఎముకలు, చర్మం, కణజాలాలలో అత్యధికంగా ఉండే 'కొల్లాజెన్' ప్రోటీన్ నిర్మాణాన్ని విశ్లేషించారు. ఈ ప్రోటీన్ మూడు పోగుల అల్లికతో ఉంటుందని ప్రపంచానికి చాటిచెప్పారు. ప్రోటీన్లు అనేవి అమినో యాసిడ్ల గొలుసులతో నిర్మితమవుతాయి. ఈ గొలుసులు ఏ విధంగా మడతబడతాయో శాస్త్రీయంగా వివరించడానికి ఆయన 'రామచంద్రన్ ప్లాట్'ను ఆవిష్కరించారు.

జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో అత్యధిక రాష్ట్రాలతో సరిహద్దు పంచుకునే రాష్ట్రం ఏది?
2. భారతదేశపు 'సయాగరా జలపాతం' అని దేనిని పిలుస్తారు?
3. మనదేశంలో అత్యధిక అటవీ విస్తీర్ణం గల రాష్ట్రం ఏది?

సమాధానాలు: 1. ఉత్తరప్రదేశ్; 2. శివసముద్రం (కర్ణాటక); 3. మధ్యప్రదేశ్

భక్తాగ్రేసరులు

ధన్నాభక్తుడు

ధన్నాభక్తుడు జాటజాతికి చెందిన వాడు. వ్యవసాయదారుడి కుమారుడు. తండ్రిమాదిరిగానే అతనూ ఎక్కువ చదువుకోలేదు. అయినా సహృదయులు. శక్తి మేరకు మహాత్ములను, సాధువులను, భక్తులను సేవించేవారు. వారి ద్వారానే ధన్నాలో చిన్నప్పటి నుంచి భక్తి భావం పెరిగింది. ఒకసారి వారింటికి వచ్చిన సాధువు స్నానాదికాలు పూర్తయిన తరువాత తన జోలె నుంచి భగవంతుడి సాలగ్రామం తీసి అర్చించాడు. అది చూసిన ధన్నాకు 'తన వద్ద అలాంటిది ఉంటే ఇలాగే పూజించేవాడిని' అని ఆలోచన కలిగింది. 'స్వామీ! ఇలాంటి మూర్తి మరోటి ఉంటే ఇవ్వండి..పూజించుకుంటాను'అని వేడుకున్నాడు. మొదట ఆతని మాటలు లక్ష్యపెట్టని సాధువు, అతను పట్టువీడక పోవడంతో ఓ నల్లరాయిని ఇచ్చి 'ఈతడే భగవంతుడు. పూజించుకో' అన్నాడు. ధన్నాకు గురుదీక్ష లభించినట్లయింది. దానిని భక్తితో అర్చించి అతి శీఘ్రంగా దైవకృపకు పాత్రుడయ్యాడు. ★

'పరాభవ' సందేశం

నూతన శుభవత్సరమా!
మాతరమున జనగణముల మనమున వెలుగై
జాతికి తిలకము దిద్దెడి
స్రోతస్విని! సర్వులకును శుభములనిడుమా!

శ్రీకరమైన రసకవితా
శీకరమై సర్వజన వశీకరమై శో
భాకరమై నవవర్ష సు
ధాకరముదయించె జాతి ధన్యత గాంచన్

పరాభవ వత్సరంలో
అధర్మానికి పరాభవం
పరమ వైభవ పునర్భవం

మంచి మాట మంచి మనస్సు
యజ్ఞ సమానం
మంచి పనులు పరిమళించు
పుష్ప సమూహం

ప్రా. ముదిగొండ శివప్రసాద్
విశ్రాంత ఆచార్యుడు

'పరాభవ' ఉగాది నాడు దేశానికి మీ సందేశమేమిటి అని ప్రశ్నించాడు శిష్యుడు.
"ఈ దేశమే మనకు సందేశం" అన్నాడు శిప్రముని.
శుభాకాంక్షలతో....

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి
Tel: 6301609676
6301635308
శుభాకాంక్షలు
MANISH'S®
DRY FRUIT'S & KIRANA
Radha Sarweshwar & Co.,
15 -7- 419/2, Begum Bazar, Hyderabad-12. (T.S.)
Branch: 15-7-522, Begum Bazar, Hyderabad-12. (T.S.)
GST No: 36AAZPR4024J1Z3
website: www.manishskirana.com E-mail: manishspacking1234@gmail.com

పదరసం-555



ఆధారాలు

అడ్డం

1. సంవత్సరాదే (3)
4. ఉగాది పచ్చడి రుచులు (2)
5. ఈ సభ రారాజును తికమక పెట్టింది (2)
6. శ్రీకృష్ణుడు (3)
8. భయంతో పాటే.... అటు నుంచి (2)
9. అక్కర, కార్యం (2)
12. మొదటి రుతువు (3)
13. ఉష్ణం, ఉడుకు (2)
14. నిలువు 11లో భాస్కరుడు (2)
16. స్తంభానికి వికృతి (3)
18. సృష్టికి ప్రతి సృష్టించి చేసిన రాజర్షి (4)
22. బీజాక్షర చక్రం, సూత్రం (2)
23. బాసకు ప్రకృతి, సరస్వతి (2)
24. అమృతం (2)
26. హోమంలో సమర్పించేది (3)
27. పుష్పహారమే (3)
29. జగన్నాథ క్షేత్రం (2)
30. ఇక్ష్వాక కులగురువు, గోదావరి ఒక పాయ (3)
31. సమూహం (3)

నిలువు

1. పార్వతీదేవి (2)
2. వేదమాత (3)
3. వచ్చే తెలుగు సంవత్సరం (4)
4. వసంత రుతువును ఇలానూ అంటారు (3)
6. మోక్షం, కైవల్యం (2)
7. ఉగాది పచ్చడిలో ఒకటి... ఆక్రమం, సహకారం (3)
9. లోహపు బిళ్ళ, ఆంగ్లంలో 'మెడల్' (3)
10. ఉగాది నాడు దీని శ్రవణం నిర్వహిస్తారు (3)
11. సూర్యునితో సంస్కృత కవి (3)
13. ఉగాది ప్రసాదంలో ప్రధానమైనది, నింబ (2)
15. వీడ్కోలు తీసుకుంటున్న సంవత్సరం (4)
17. ప్రహ్లాదుని మనవడు.. దాత (2)
19. ముగ్గురు (2)
20. ప్రాతఃకాలం, ప్రభాతం (3)
21. కళ్లకు అద్దుకొని స్వీకరించేది (3)
23. భవిష్యత్తు (2)
25. ఒక నక్షత్రం (3)
26. పచ్చదనం (3)
27. అర్చన లాంటిదే (2)
28. గారె... తిరగబడింది (2)

పదరసం - 554 సమాధానాలు





శ్రీ పరాభవ నామ సంవత్సర రాశిఫలాలు

సింహంభట్ల సుబ్బారావు

6300674054

చాంద్రమాన ప్రకారం ఈ సంవత్సరాన్ని (2026-27) శ్రీ పరాభవనామ సంవత్సరంగా పిలుస్తారు. ప్రభవాది 60 సంవత్సరాల్లో 40వది. ఈ పరాభవనామ సంవత్సరానికి కేతువు అధిపతి. ఈ సంవత్సరం రజత(వెండి)దానం ఉత్తమ ఫలితాలు ఇస్తుంది.

యమునా పుష్కర నిర్ణయం

శ్రీ పరాభవనామ సంవత్సరం, అధిక బహుళ పాడ్యమి సోమవారం (01.06.2026) రాత్రి బృహస్పతి(గురుడు) మిథునం నుండి కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ మరునాడు మంగళవారం (02.06.2026) యమునా నదీ పుష్కరాలు ప్రారంభమై 13వ తేదీ ముగుస్తాయి.

అధిక మాసం

మేషం మొదలుకొని సూర్యుడు ఒక్కొక్క రాశిలో ఒక్కొక్క నెల సంచరిస్తాడు. ఇలా సూర్యుడు రాశిలో ప్రవేశించడాన్ని మేష సంక్రమణం, వృషభ సంక్రమణం అంటారు. సూర్య సంక్రమణం జరగని మాసాన్ని అధికమాసం అంటారు. ఈ ఏడాది జ్యేష్ఠ మాసం అధికమాసమైంది (17.05.26 నుండి జూన్15వ తేదీ వరకు). ఆ మాసంలో శుభముహూర్తాలు లేవు, నిజ జ్యేష్ఠ మాసంలోనే (జూన్16వ తేదీ నుంచి జూలై 14వరకు) శుభకార్యాలు నిర్వహించుకోవచ్చు. ఈ సంవత్సరం గ్రహణాలు లేవు.

‘పరాభవం’లోను ప్రగతిపథం!

పరాభవం అంటే అవమానం అని అర్థం. ప్రజలు ఒకరికొకరు అవమానించుకుంటూ ఉంటారు. అయితే గురుడు రాజు కావడం వల్ల శుభదాయకంగానే ఉంటుంది. ఈ ఏడాది రాజు గురుడు, మంత్రి కుజుడు, సేనాధిపతి ఆర్ఖాధిపతి, మేఘాధిపతి చంద్రుడు కాగా, మొత్తం నవ నాయకుల్లో ఏడుగురు శుభులు, ఇద్దరు పాపులు. ఈ సంవత్సరం అన్ని విధాలుగా అనుకూలమైన కాలం. ఆర్థికంగా దేశం బలం పుంజుకుంటుంది. రూపాయి మారకం విలువ పెరుగుతుంది. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయి. వరి, గోధుమ, కందులు వంటి పంటలు దిగుడి అధికంగా ఉంటుంది. కొన్ని దేశాలతో అనూహ్యంగా ఒప్పందాలు చేసుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందుతాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయి. నూతన నాయకత్వాలు ఏర్పడవచ్చు. ప్రమాదాలు చాలావరకూ తగ్గుతాయి. పశుపాలకుడు శ్రీకృష్ణుడు కావడం చేత పాల ఉత్పత్తులు విశేషంగా ఉంటాయి. రియల్ఎస్టేట్, స్టీల్ రంగాలు మరింత అభివృద్ధి సాధిస్తాయి. బంగారం, వెండి ధరలలో వ్యత్యాసాలు కొనసాగుతాయి. ఏడాది మధ్యకాలంలో వీటి ధరలు ఒక్కసారిగా తగ్గవచ్చు.

ఏప్రిల్11-17, ఆగస్టు 11-13, నవంబర్11 డిసెంబర్ 5 మధ్య కాలంలో చతుర్గ్రహ కూటమి, కుజ, రాహువుల సమ సప్తక సంచారం, గురు, కేతువుల కలయికతో గురుచండాల యోగంతో కొన్ని అలజడులు, పొరుగు దేశాలతో వివాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు వంటి ఫలితాలు కనిపిస్తాయి. ఇక రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం కాగలదు. మొత్తానికి ఈ ఏడాది శుభ దాయకమైనదే. ★

మేషం: ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-2, అవమానం-4

ఈ రాశి వారికి జూన్ నుంచి చతుర్థ. ఉచ్చస్థానాల్లో గురుసంచారం అత్యంత శుభకరం. ఏలిననాటి శని ప్రభావం వల్ల కొన్ని వృథా ఖర్చులు ఉంటాయి. మొత్తానికి మిశ్రమ ఫలితాలు ఇస్తాడు. రాహుకేతువులు డిసెంబర్ 5వ తేదీ వరకూ లాభ, పంచమ స్థానాల్లో సంచరించి 6వ తేదీ నుండి దశమ, చతుర్థ స్థానాలలోకి ప్రవేశిస్తారు. ఈ రీత్యా జూన్ నుంచి శుభకరమైన కాలంగా చెప్పవచ్చు. ఆదాయ మార్గాలు మరింత పెరిగి, అదనపు ఖర్చులు వచ్చినా తట్టుకునే స్థాయి కలుగుతుంది. సమాజంలోనూ, బంధువుల్లోనూ గౌరవప్రతిష్ఠలు సంపాదిస్తారు. ఎంతటి కార్యానికైనా వెనుకడుగు వేయరు. అవివాహితులకు జూన్ నుంచి వివాహయోగం. ఆస్తుల విషయంలో సమస్యలు నిదానంగా పరిష్కారమవుతాయి. కొన్ని కేసుల నుంచి విముక్తి లభిస్తుంది. భూములు, వాహనాలు కొనుగోలు చేసే అవకాశాలు కలుగుతాయి. ఇంటి నిర్మాణ యత్నాలు జూన్ తరువాత అనుకూలిస్తాయి. తీర్థయాత్రలు విరివిగా చేస్తూ ధార్మిక చింతన కలిగి ఉంటారు. విద్యార్థులకు అనూహ్యమైన ఫలితాలు ఆశ్చర్యపరుస్తాయి. రాజకీయనేతలకు మొదట ఇబ్బందులు వచ్చినా తరువాత సర్దుకుంటాయి. రచయితలు, క్రీడాకారులు, కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. వ్యవసాయదారులకు రెండవ పంట లాభదాయకంగా ఉంటుంది. ప్రభుత్వసాయం కూడా అందుకుంటారు. వ్యాపారులకు లాభనష్టాలు సమస్థాయిలో కనిపిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతులు/ ఇంక్రిమెంట్లు రావచ్చు. సాంకేతికవర్గాల వారికి మరింత

అనుకూలం. డిసెంబర్ 5 నుంచి కేతువు అర్ధాష్టమ స్థితి కలిగినా ఉచ్ఛస్థితిలో గురునితో కలయిక వల్ల శుభదాయకమే.

ఏడాది మొదటి భాగంలో గురుబలం లోపించడం, వ్యయ శని కారణంగా ఆరోగ్యపరంగా కొన్ని ఇబ్బందులు. జూలై చివరి వారం –డిసెంబర్ మొదటి వారం మధ్య వారం మధ్య శని వక్రగతి సంచారంతో ఆరోగ్య సమస్యలు. మనోనిబ్బరం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడం ఉత్తమం. వీరు గురుని, కేతువునకు పరిహారాలు చేయించుకోవాలి. నిత్యం శివారాధన, శివస్తోత్రాల పఠనం మంచిది.

వృషభం: ఆదాయం-5, వ్యయం-14, రాజపూజ్యం-5, అవమానం-4

ఈ రాశి వారికి జూన్1వ తేదీ వరకూ గురుడు విశేష ఫలితాలు ఇస్తాడు. ఆ తరువాత తృతీయంలో ఉచ్ఛస్థానంలో సంచార సమయం కూడా మంచిదే. శని లాభస్థానంలో సంచారం అత్యంత శుభకరం. డిసెంబర్ 5 వరకూ రాహుకేతువులు దశమ, చతుర్థ స్థానాల్లోనూ తదుపరి భాగ్య, తృతీయ స్థానాలలో సంచారం అనుకూలం. మధ్య మధ్యలో కొన్ని చికాకులు కలిగినా మొత్తానికి అనుకూల పరిస్థితులు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని నిలబడతారు. స్థిరాస్తులు కొంతమేర విక్రయించే అవకాశం ఉంది. గురుని తృతీయరాశి సంచారంలో సోదర సోదరీల నుంచి ఊహించని సాయం, మంచి సంబంధాలు నెలకొంటాయి. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. జూలై–డిసెంబర్ మధ్య కాలంలో శని వక్రగతి కారణంగా ఆరోగ్యంపై ప్రధానంగా శ్రద్ధ చూపాలి.

మీ నిర్ణయాలు కుటుంబసభ్యులందరికీ ఆమోదయోగ్యంగా ఉంటాయి. మిమ్మల్ని వ్యతిరేకించే వారిని సైతం ఆదరిస్తారు. గృహ నిర్మాణం లేదా కొనుగోలు యత్నాలు ద్వితీయార్ధంలో ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాల విరివిగా సందర్శనం, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటివి చేస్తారు. వ్యాపారాలలో పెట్టుబడులకు అనుగుణంగా లాభాలు దక్కుతాయి. కొత్త వ్యాపారాల ప్రారంభానికి సన్నాహాలు కొనసాగిస్తారు. ఉద్యోగులకు మరిన్ని బాధ్యతలు దక్కవచ్చు. విధుల్లో ఆకస్మిక మార్పులు ఉండవచ్చు. పారిశ్రామికవేత్తలు, వైద్యరంగాల వారికి ఒత్తిడులు తగ్గుతాయి. విదేశీ పర్యటనలు ఉండవచ్చు. రాజకీయవేత్తల యత్నాలు మరింత వేగవంతమవుతాయి. విద్యార్థులు కొంత నిరాశ చెందినా చివరికి శుభదాయకంగానే ఉంటుంది. కళాకారులకు మరింత ఉత్సాహవంతంగా కొనసాగుతుంది. క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు. వ్యవసాయదారులకు మొదటి పంట అనుకూలిస్తుంది. ఇంటిలో శుభకార్యాలు నిర్వహిస్తారు. ఆంజనేయస్వామి పూజలు, అర్చనలు మంచిది.

మిథునం: ఆదాయం-8 వ్యయం-11 రాజపూజ్యం-1, అవమానం-7

ఈ రాశి వారికి జూన్ 5వ తేదీ వరకూ జన్మరాశిలో సువర్ణమూర్తిగా గురుబలం విశేషం. తదుపరి ద్వితీయంలో ఉచ్ఛస్థానంలో సంచారం మూర్తిమంతంతో కొంత ఇబ్బంది కలిగినా చివరికి శుభదాయకంగానే ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు మరింత ఆశాజనకంగా ఉంటాయి. సంతాన ఆరోగ్య, ఉద్యోగ సమస్యలు తీరతాయి. దశమంలో శని సంచారంతో ధార్మిక చింతన పెరుగుతుంది. రాహుకేతువులు డిసెంబర్ 5వ తేదీ వరకూ భాగ్య, తృతీయస్థానాల్లో సంచారం. తదుపరి అష్టమ, ద్వితీయస్థానాల్లో సంచారం. గురుబలం విశేషంగా కనిపిస్తోంది. ఆర్థిక లావాదేవీలు ఊపందుకుని స్థిరత్వం పొందుతారు. రుణబాధలు తప్పుతాయి. వ్యాపారాలు మరింత లాభసాటిగా సాగుతాయి. ద్వితీయార్థంలో సొంత ఇంటి కల నెరవేరవచ్చు. వాహనాలు, ఖరీదైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో మంచి పేరు గడిస్తారు. నిరుద్యోగుల ఆశలు ఫలిస్తాయి. ఇంటిలో కొన్ని శుభకార్యాలు కోర్టు కేసులు తుది దశకు చేరుకుని ఊరట చెందుతారు.

ఉద్యోగులకు కొత్త బాధ్యతలు, హోదాలు దక్కవచ్చు. పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, వైద్యులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. క్రీడాకారులు రచయితలు,కళాకారులకు సన్మానాలు, ఊహించని అవార్డులు లభిస్తాయి. రాజకీయవేత్తలకు కొత్త పదవులు దక్కే సూచనలున్నాయి. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సంతోషంగా గడుపుతారు. వ్యవసాయదారులకు రెండుపంటలూ లాభిస్తాయి. డిసెంబర్ 6వ తేదీ నుండి అష్టమ రాహువు, కుటుంబస్థానంలో కేతు సంచారం వల్ల తరచూ ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటారు. వాహనచోదకులకు అత్యంత జాగరూకత అవసరం.మానసిక అశాంతి. ఇంటాబయటా సమస్యలు రావచ్చు. రాహుకేతువులకు పరిహారాలు చేయించుకోవాలి. అలాగే, దుర్గామాత పూజలు మంచిది.

కర్కాటకం : ఆదాయం-2, వ్యయం -11, రాజపూజ్యం-4,అవమానం-7.

ఈ రాశికి గురుడు వ్యయస్థాన సంచారమైనా మూర్తిమంతం వల్ల శుభుడు. అలాగే, జూన్ నుంచి జన్మరాశిలో ఉచ్ఛస్థితిలో సంచారం అత్యంత శుభదాయకం. భాగ్యస్థానంలో శని మిశ్రమ ఫలితాలకు సంకేతం. కష్టించి పనిచేసే వారికి విశేషంగా రాణిస్తుంది. శ్రమకు తగిన ఫలితం ఉంటుంది. డిసెంబర్ వరకు అష్టమం, తదుపరి సప్తమ రాశుల్లో రాహు సంచారం దోషకరం. డిసెంబర్ నుంచి జన్మరాశిలో కేతు సంచారం కూడా దోషకారకమే. వీరికి ఆర్థికంగా ఇబ్బందులు కనిపించవు. ఖర్చులు ఎదురైనా సర్దుబాటు అవుతాయి. కుటుంబంలో సంతోషకరంగా, ఉల్లాసంగా గడుపుతారు. సంతాన విషయంలో శుభవార్తలు అందుతాయి. శుభకార్యాల నిర్వహణపై కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ద్వితీయార్థంలో స్వగృహయోగ సూచనలున్నాయి. అలాగే, వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. కీర్తిప్రతిష్ఠలు సంపాదిస్తారు.

అనుకున్న వ్యవహారాలు శ్రమ పడినా పూర్తి చేస్తారు. విద్యార్థులకు మంచి ర్యాంకులు దక్కుతాయి. వ్యాపారాలలో నష్టాల నుండి లాభాల వైపు సాగుతారు. పెట్టుబడులు సమకూర్చుకునేందుకు తగిన సమయం. ఉద్యోగస్తులకు ఆశించిన మార్పులు ఉంటాయి. పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, సాంకేతిక రంగాల వారికి విశేషయోగదాయకమైన కాలం. రాజకీయవేత్తలకు ప్రజాదరణ పెరుగుతుంది. కొత్త పదవులు దక్కించుకుంటారు. వ్యవసాయదారులకు రెండవ పంట లాభిస్తుంది. కళాకారులు, క్రీడాకారులకు అవార్డులు, రివార్డులు దక్కుతాయి. ఏడాది మొత్తం రాహుకేతువుల సంచారం అనుకూలం కానందున ఆరోగ్యం, కుటుంబసమస్యలతో పోరాడవలసి వస్తుంది. రాహుకేతువులకే ఎక్కువగా పరిహారాలు చేయించుకోవాలి. శివాలయంలో అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు మంచిది.

సింహం: ఆదాయం -5, వ్యయం-5 రాజపూజ్యం-7 అవమానం-7

ఈ రాశి వారికి జూన్ వరకు గురుడు శుభకారకుడు. తదుపరి వ్యయస్థితిలో సంచారమైనా ఉచ్ఛస్థితి కావడం వల్ల కొంతమేర సానుకూల కాలం. అష్టమ శని ప్రభావం అధికం. డిసెంబర్ 5 వరకు రాహు,కేతువులు సప్తమ,జన్మరాశుల్లో, తదుపరి షష్ఠమ, వ్యయస్థానాలలో సంచారం. మొత్తానికి రాహుకేతువులు కూడా అంతగా అనుకూలురు కారు. కొన్ని ఖర్చులు తట్టుకునేందుకు రుణదాతలను ఆశ్రయిస్తారు. కుటుంబంలో అకారణంగా కొన్ని విభేదాలతో సతమతమవుతారు. జూన్ లోగా కొన్ని శుభకార్యాలు నిర్వహించే అవకాశాలున్నాయి. ఇల్లు, వాహనాల కొనుగోలు

ప్రయత్నాలు కలసివస్తాయి. సప్తమ రాహువు సంచార సమయంలో జీవిత భాగస్వాముల మధ్య విభేదాలకు అవకాశం ఉన్నందున సహనంతో మెలగడం మేలు. విద్యార్థులకు ద్వితీయార్థంలో శుభవార్తలు అందుతాయి.

అష్టమ శని ప్రభావం వల్ల ఆరోగ్య సమస్యలు. ఎముకలు, వాత సంబంధిత బాధలు రావచ్చు. మీ నిర్ణయాలకు కుటుంబసభ్యులు మొదట విముఖత చూపినా తర్వాత అంగీకరిస్తారు. తీర్థయాత్రలు అధికంగా చేస్తారు. వ్యాపారాలలో లాభనష్టాలు సమానంగా స్వీకరించాలి. పెట్టుబడుల విషయంలో కొంత అయోమయంలో పడతారు. ద్వితీయార్థంలో ఊపందుకుంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు ఊరిస్తాయి, కానీ వాయిదా పడుతూ వస్తాయి. వ్యవసాయదారులకు మొదటిపంట అనుకూలం. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక రంగాల వారికి మిశ్రమంగా ఉంటుంది. కళాకారులు,క్రీడాకారులకు కొంత సానుకూల సమయమనే చెప్పాలి. రాజకీయ వేత్తలు ఊహించని విదేశీ పర్యటనలు చేయవచ్చు. రచయితలకు సరైన గుర్తింపు లభించే సమయం. జూలై–డిసెంబర్ మధ్య శని వక్ర సంచారం మరింత చికాకు పరుస్తుంది. ఈ సమయంలో శనికి తైలాభిషేకాలు, రుద్రాభిషేకాలు చేయించుకోవడం మంచిది. ఆంజనేయ స్వామిని పూజించండి.

కన్య : ఆదాయం-8 వ్యయం-11, రాజపూజ్యం-3 అవమానం-3

గురుడు జూన్ వరకు దశమ స్థానం, తదుపరి లాభస్థానంలో సంచారం. అయితే మూర్తిమంతం చేత ఈ గురుడు మిశ్రమ ఫలితాలు ఇస్తాడు. శని ఏడాదంతా సప్తమ స్థానంలోనే సంచారం. రాహుకేతువులు డిసెంబర్ 5 వరకు షష్ఠమ, వ్యయ స్థానాల్లోనూ, తదుపరి పంచమ, లాభస్థానాల్లో సంచరిస్తూ అనుకూల ఫలితాలు ఇస్తారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. తరచూ పుణ్యక్షేత్రాలు, వివిధ మఠాలు సందర్శిస్తారు. ఆర్థికంగా కొన్ని కొంత ఊరట చెందినా సరిపడక అప్పులు చేస్తారు. సంతానపరంగా కొన్ని ఇబ్బందులు రావచ్చు. కుటుంబంలో కొత్త బాధ్యతలు మోయాల్సిన పరిస్థితులు. శని ప్రభావం కారణంగా భార్యాభర్తల మధ్య తరచూ కలహాలు. జూన్ నుంచి గురుడు లాభస్థానంలో సంచారం వల్ల కొన్ని బాకీలు ఎట్టకేలకు వసూలవుతాయి. సంతానం కోసం ఎదురుచూసే వారికి కలలు ఫలిస్తాయి.

చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తారు. స్థిరాస్తి విషయంలో చిక్కులు ఏర్పడినా తెలివిగా బయటపడతారు. నిరుద్యోగులు యత్నాలు కలసివస్తాయి. వ్యాపారస్తులు, వాణిజ్యవేత్తలకు లాభాలు కనిపిస్తాయి. ఉద్యోగస్తులు పదోన్నతులు, ఇంక్రిమెంట్లు రావచ్చు. అలాగే, బదిలీలు ఉండొచ్చు. పారిశ్రామికవేత్తలు, వైద్యులు, రచయితలు, సాంకేతిక రంగాల వారికి మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయి. రాజకీయవేత్తలకు శుభదాయకంగా ఉంటుంది. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తారు. వ్యవసాయదారులకు రెండుపంటలూ అనుకూలిస్తాయి. ఏప్రిల్ నుంచి మే 11 వరకు కుజుడు, శని కలయిక వల్ల ఆరోగ్యసమస్యలు వేధిస్తాయి. ముఖ్యంగా నరాలు, చర్మ సంబంధిత రుగ్మతలు బాధిస్తాయి. సోదరులతో కలహాలు. మొత్తం మీద మిశ్రమంగా సాగిపోతుంది. శని, కుజులకు పరిహారాలు చేయించుకోవాలి. అలాగే, నిత్యం హనుమాన్ చాలీసా చదవడం ఉత్తమం.

తుల : ఆదాయం-5, వ్యయం-14 రాజపూజ్యం-6 అవమానం-3

సంవత్సరమంతా గురుడు అనుకూలుడు. జూన్ వరకు భాగ్యస్థానం. తదుపరి దశమస్థానంలో ఉచ్ఛస్థితి సంచారం అత్యంత శుభకరం. శని సంవత్సరమంతా షష్ఠమంలో మంచి ఫలితాలు ఇస్తాడు. రాహుకేతువులు డిసెంబర్ 5 వరకు పంచమ, లాభస్థానాల్లోనూ, తదుపరి చతుర్థ, దశమ స్థానాల్లోనూ సంచరిస్తారు. వీరికి డబ్బుకు లోటు రాకుండా గడిచిపోతుంది. ఖర్చుల కోసం ఆలోచించేవారికి తక్షణం సొమ్ములు అందుతాయి. కొంతకాలంగా నిరాశతో గడిపిన వారు ఏడాది నూతనోత్సాహంతో గడుపుతారు.

ఆత్మీయులు, బంధువుల ద్వారా తరచూ ఆహ్వానాలు, వర్తమానాలు అందుతాయి. వాహనాలు, ఖరీదైన ఆభరణాలు కొంటారు. స్థిరాస్తుల విషయంలో సమస్యలు తీరతాయి. గురుడు ఉచ్ఛస్థితి సంచారంలో అంటే జూన్ నుంచి రాజకీయవేత్తలకు అనూహ్యమైన పదవులు, హోదాలు రావచ్చు. విద్యార్థులు విశేషమైన ఫలితాలు సాధిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం. శుభకార్యాల రీత్యా అధిక ధనవ్యయం. కార్యక్రమాలు కష్టసాధ్యమైనా పట్టుదలతో పూర్తి చేస్తారు. దైవకార్యక్రమాలలో మరింత చురుగ్గా పాల్గొంటారు. శని శుభుడే అయినా షష్ఠమ రాశి సంచారంతో ఆరోగ్యపరంగా చికాకులు, వ్యాపార, వాణిజ్యవర్గాలకు లాభాలు పెరుగుతాయి. వ్యాపార లావాదేవీల్లో కొత్త ఒప్పందాలు చేసుకుం టారు. ఉద్యోగులు ఉన్నత హోదాలు దక్కించుకుంటారు. వ్యవసాయదారులకు రెండు పంటలు సానుకూలం. కళాకారులు, సాంకేతికరంగాల వారికి మంచి గుర్తింపు రాగలదు. క్రీడాకారులు అనుకున్న అవకాశాలు సాధిస్తారు. డిసెంబర్ 5 నుంచి రాహువు అర్థాష్టమ స్థితి వల్ల చేసే పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మానసికంగా ఆందోళన. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. మొత్తం మీద శుభ ఫలితాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాహువుకు పరిహారాలు చేయించుకోవాలి. సుందరకాండ పారాయణ మంచి ఫలితాలు ఇస్తుంది.

వృశ్చికం : ఆదాయం-11 వ్యయం-5, రాజపూజ్యం-2 అవమానం-6

గురుడు జూన్ 1వరకు అష్టమంలోనూ తదుపరి భాగ్యస్థానంలోనూ సంచారం. శని పంచమ స్థానం శుభకరం. ఇక రాహుకేతువులు డిసెంబర్ 5 వరకు అర్థాష్టమ, దశమస్థానాల్లో సంచారం. తదుపరి తృతీయ, భాగ్య స్థానాల్లోకి ప్రవేశిస్తారు. గురుడు అష్టమస్థితి అయినా సువర్ణమూర్తి కావడం శుభకరం. ఆర్థికసమస్యలు తీరే సమయం. రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ప్రత్యేక అభిమానం చూర గొంటారు. శుభకార్యాలు వైభవంగా నిర్వహిస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు. బంధువుల ద్వారా విశేష సాయం అందుతుంది. స్థిరాస్తులను కొనుగోలు చేయాలన్న ప్రయత్నాలు కలసివస్తాయి. ఖరీదైన వాహనాలు కొంటారు. శని పంచమ స్థానంలో సంచారం వల్ల విశేష గౌరవం, పట్టుదలతో కార్యజయం కలుగుతుంది. సౌఖ్యమైన జీవనం సాగిస్తారు. సంతానరీత్యా మాత్రం కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. డిసెంబర్ 5 వరకు అర్ధాష్టమ రాహువు వల్ల ఈతిబాధలు. మానసిక ఆందోళన. వివాదాలు. ఆరోగ్యం కొంత చికాకు పరుస్తుంది.

వ్యాపార, వాణిజ్యవర్గాలు ఆశించినమేర లాభాలు ఆర్జిస్తాయి. మరిన్ని పెట్టుబడులు సమీకరిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు, ఇంక్రిమెంట్లు రావచ్చు. పారిశ్రామిక, సాంకేతిక రంగాల వారు రెట్టించిన ఉత్సాహంతో గడుపుతారు. కళాకారులు అనుకున్న అవకాశాలు పొందుతారు. రాజకీయ వర్గాలపై అపవాదులు తొలగుతాయి. వైద్యులు, క్రీడాకారుల అంచనాలు నిజం కాగలవు. వ్యవసాయ దారులకు రెండవపంట లాభసాటిగా ఉంటుంది. ఏప్రిల్–మే నెలల్లో శని, కుజుల కలయిక వల్ల మానసిక సంఘర్షణ, జీవిత భాగస్వాముల మధ్య విభేదలు రావచ్చు. డిసెంబర్ 5 నుంచి రాహు గ్రహానికి పరిహారాలు చేసుకుంటే మంచిది. వీరు దుర్గా, సుబ్రహ్మణ్య ఆరాధనలు చేయడం మంచిది.

ధనుస్సు : ఆదాయం-14 వ్యయం - 11 రాజపూజ్యం-5, అవమానం-6.

గురుడు జూన్ వరకు సప్తమస్థితి లోనూ, తదుపరి అష్టమ స్థితిలోనూ సంచారం. అష్టమస్థితిలో ఉచ్ఛ సంచారం కొంత అనుకూలమైనా మొత్తానికి సామాన్యంగానే ఉంటుంది. శని సంవత్సరమంతా

అర్ధాష్టమ స్థానంలో సంచారం ఇబ్బందికర పరిస్థితులను సూచిస్తోంది. రాహుకేతువులు డిసెంబర్ 5 వరకు తృతీయ, భాగ్యస్థానాలలో, తదుపరి ద్వితీయ, అష్టమస్థానాల్లో సంచారం. మొత్తానికి వీరికి మిశ్రమ ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆశించినంత రాబడి లభించినా ఏవో ఖర్చులు వచ్చి నిల్వ అన్నది ఉండదు. కుటుంబంలో ప్రతి విషయం లోనూ వాదోపవాదాలతో సత్సంబంధాలకు ఇబ్బంది రావచ్చు. సంతానపరంగా కూడా కొన్ని చికాకులు రావచ్చు. తృతీయ రాహువు, భాగ్యస్థానంలో కేతువు శుభాలను ఇస్తారు. డిసెంబర్ నుంచి వీరు కూడా దోషకారులే. వివాహాది శుభకార్యాలు ప్రథమార్ధంలో జరుగుతాయి. జూన్ నుంచి అష్టమ గురుడు, అర్ధాష్టమ శని ప్రభావం సమస్యలకు కారణమవు తాయి. ప్రతిదీ వివాదంగా మారవచ్చు. ఆరోగ్య పరంగా ముఖ్యంగా నరాలు, మెదడు, ఛాతీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. తరచూ ప్రయాణాలతో అలసట. ఎక్కువ సమయం దైవచింతనలో గడుపుతారు. వ్యాపారస్తులు, వాణిజ్య వర్గాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నా ప్రథమార్ధమంతా లాభసాటిగా సాగుతుంది. పెట్టుబడులలో కొంత జాప్యం. ఉద్యోగులు పైస్థాయి అధికారుల వైఖరితో గందర గోళంలో పడతారు. ఆకస్మిక బదిలీలకు సిద్ధపడాలి.

పారిశ్రామికవేత్తలు, సాంకేతిక రంగాల వారికి నిరాశాజనకంగా ఉంటుంది. విద్యార్థుల శ్రమ కొంత వృథా కాగలదు. వ్యవసాయదారులకు రెండవ పంట కొంత అనుకూలిస్తుంది. రచయితలు, క్రీడాకారులకు ప్రోత్సాహం అంతగా ఉండదు. రాజకీయనేతలకు ఒత్తిడులు పెరుగుతాయి. న్యాయవాదులు, కళాకారు లకు ప్రారంభంలో శుభదాయకంగా ఉంటుంది. శని,గురునికి పరిహారాలు చేయించుకోవాలి. కామాక్షి స్తోత్రాలు పఠించండి.

మకరం : ఆదాయం-2 వ్యయం-8, రాజపూజ్యం-1 అవమానం-2.

జూన్ నుంచి సప్తమ స్థానమైన ఉచ్ఛ స్థితిలో గురు సంచారం విశేషం. అప్పటి వరకూ షష్ఠమ సంచారం వల్ల మానసిక ఆందోళన. ధన వ్యయం. రాబడి తగ్గడం వంటి ఫలితాలు ఉంటాయి. ఇక శని అనుకూలుడు. అందరిలోనూ మంచి గుర్తింపు పొందుతారు. శ్రమపడినా ఫలితం ఇస్తాడు. డిసెంబర్ 5 వరకు రాహుకేతువులు ద్వితీయ, అష్టమ స్థానాల్లో, తరువాత జన్మ, సప్తమ రాశుల్లో సంచరి స్తారు. వీరు సామాన్య ఫలితాలు ఇస్తారు. మొత్తానికి ఈ రాశి వారికి ద్వితీయార్థమే అత్యంత సానుకూల మైనదిగా చెప్పొచ్చు. ఆర్థికంగా బలం చేకూరినా ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటాయి. బంధు మిత్రులతో వివాదాలు పరిష్కారమవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. ఇంటి నిర్మాణయత్నాలు కార్యరూపంలో పెడతారు. చిరకాల కొన్ని సమస్యలు వీడతాయి. ఊహించని రీతిలో తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారులు, వాణిజ్యవర్గాలకు ద్వితీయార్థం విశేషంగా కలసివస్తుంది. అనుకున్న లాభాలు అందుతాయి. ఉద్యోగవర్గాలకు కొత్త పదవులు దక్కవచ్చు. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక రంగాల వారికి నూతనోత్సాహం. న్యాయవాదులు, కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సన్మాన, సత్కారాలు జరుగుతాయి. క్రీడాకారులు మరింత కీర్తి పొందుతారు. వ్యవసాయదారులకు రెండవ పంట అనుకూలిస్తుంది. అయితే ఆరోగ్యంపై ప్రథమార్ధం తగు జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా చర్మ, ఉదర, నరాల సంబంధిత రుగ్మతలు ఉండవచ్చు. గురు, రాహుకేతువులకు పరిహారాలు చేయించుకోవాలి. సూర్యారాధన మంచిది.

కుంభం :ఆదాయం-2 వ్యయం-8 రాజపూజ్యం - 4 అవమానం-2

జూన్ 1 వరకు పంచమ స్థానం, తదుపరి షష్ఠమమైనా సువర్ణమూర్తితో పాటు ఉచ్ఛస్థానం కావడం గురుని సంచారం శుభకరం. ఏలినాటి శని, జన్మరాశిలో రాహువు దోషకారులు. డిసెంబర్ నుంచి రాహువు వ్యయస్థానంలో మరింత దోషకారి. గురుని శుభత్వం ఆదాయానికి సరిసమానంగా ఖర్చులు కూడా చేస్తారు. సోదరులతో విభేదాలు పరిష్కరించు కుంటారు. మీ సేవలకు తగిన గుర్తింపు లభిస్తుంది. వివాహ ప్రయత్నాలు ద్వితీయార్థంలో ఫలిస్తాయి. ఆస్తి విషయాలలో ఒప్పందాలు చేసుకుంటారు. కోర్టు కేసులు తుది దశకు చేరతాయి. ఏలినాటి శని, జన్మ రాశిలో రాహువు, సప్తమంలో కేతువు ప్రభావం వల్ల తరచూ ఆరోగ్యసమస్యలు. ముఖ్యంగా నేత్ర, నరాలు, ఎముకలు, చర్మ సంబంధిత రుగ్మతలతో ఇబ్బంది పడవచ్చు. ఆప్తులతో అకారణంగా తగాదాలు ఏర్పడ తాయి. ఏ వ్యవహారం ముందుకు కదలని పరిస్థితి. అయితే శ్రమానంతరం పూర్తి కాగలవు. ఇంటి నిర్మాణాలు, కొనుగోలు యత్నాలలో కొంత పురోగతి ఉంటుంది. దైవకార్యాలలో పాల్గొంటారు. వ్యాపారా లను విస్తరణ యత్నాలు క్రమేపీ ఫలిస్తాయి. కొత్త పెట్టుబడులు కొంతమేర సమకూరతాయి. ఉద్యోగ స్తులకు విధుల్లో ఒత్తిడులు రావచ్చు. అయితే ప్రథ మార్ధంలో విధుల్లో మార్పులు ఉంటాయి. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక వర్గాలకు కష్టానికి ఫలితం స్వల్పంగా ఉంటుంది. కళాకారులు అనుకున్న అవకాశాలు కొన్ని దక్కించుకుంటారు. విద్యార్థులు మంచి ఫలితాలు రావడంతో సంతోషంగా గడుపుతారు. క్రీడాకారులకు విజయాలు దక్కవచ్చు. వ్యవసాయదారులకు రెండవ పంట కలసివస్తుంది. వైద్యులు, న్యాయవాదులకు నిరాశా జనకంగా ఉన్నా క్రమేపీ సానుకూలత ఉంటుంది. శని,రాహుకేతువులకు పరిహారాలు చేయించుకోవాలి. సూర్యభగవానుని స్తోత్రాలు పఠించండి.

మీనం : ఆదాయం-14 వ్యయం-11, రాజపూజ్యం-7, అవమానం-2.

గురుడు జూన్ 1 వరకు చతుర్థంలో, తదుపరి పంచమస్థానంలో ఉచ్చస్థితిలో సంచారం అనుకూలం. జన్మరాశిలో శనిసంచారం (ఏలినాటి శని). రాహుకేతువులు డిసెంబర్ 5 వరకు వ్యయ, షష్ఠమస్థానాల్లోనూ, తదుపరి లాభ, పంచమస్థానాల్లో సంచారం. గురుడు మూర్తిమంతం చేత సామా న్యుడైనా ఉచ్ఛస్థితి సంచారం సమయంలో శుభత్వం ఇస్తాడు. అనూహ్యమైన ధనలాభాలు. సహాయం అందించేందుకు సోదరులు, ఆప్తులు ముందుకు వస్తారు కొన్ని వ్యవహారాలలో క్రియాశీల పాత్ర పోషి స్తారు. సంఘంలో మరింతగా గౌరవం పొందుతారు. ఆలోచనలు వెంటవెంటనే అమలు చేస్తారు. స్థిరాస్తులు సమకూర్చుకునేందుకు కృషి చేస్తారు. కార్లు,స్కూటర్లు కొనుగోలు చేస్తారు. కొన్ని శుభ కార్యాలు నిర్వహిస్తారు. సంతానరీత్యా శుభవార్తలు వింటారు. అ రాశి వారికి ఏలినాటి శని ఉన్నా ఉచ్ఛస్థితిలోని గురుడు స్వక్షేత్రమైన మీనరాశిని విశేష దృష్టితో వీక్షించడం శుభదాయకం. శని ప్రభావం అంతగా కనిపించదు. చాకచక్యం మసలుకోవడం మంచిది. ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడొచ్చు. తరచూ దూరప్రయాణాలు. ప్రముఖ పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. వ్యయంలో రాహువు వల్ల ప్రతి పనిలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. డిసెంబర్5నుండి శుభదాయకంగా ఉంటుంది.

వ్యాపారాలు ద్వితీయార్ధం నుంచి విశేషంగా రాణి స్తాయి. పెట్టుబడుల విషయంలో తీసుకొనే నిర్ణయం కలసివస్తుంది. ఉద్యోగులకు అనుకూల మార్పులు తప్పనిసరి. అధికారుల నుండి ఒత్తిళ్లను తట్టుకుని నిలబడతారు. రాజకీయ నేతలకు పదవులు ఊరిస్తాయి. సాంకేతిక రంగాలు, పారిశ్రామికవేత్తలకు కాస్త ఆశాజనకంగా ఉంటుంది. విద్యార్థులు శ్రమానంతరం మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యవసాయదారులకు రెండవ పంట లాభిస్తుంది. సాంకేతిక రంగం, రచయితలు, కళాకారులకు గుర్తింపుతో పాటు, కొంత కష్టం కూడా తప్పదు. వీరు శని, రాహుకేతువులకు పరిహారాలు చేయించు కోవాలి. ఏప్రిల్-మే మధ్యకాలంలో సుబ్రహ్మణ్యారా ధన మంచిది.

VIJAYANAGAR COLLEGE OF COMMERCE

(Affiliated to Osmania University) (College Code: 1234) (Estd: 1973

Sponsored by Vijayanagar Vidya Samithi

Vijayanagar Colony, Hyderabad-57. Tel: 040-23340129/040-23342927

53 YEARS OF EXCELLENCE 1973-2026

Admissions through Degree Online Services Telangana [DOST] Our College Id for DOST is 11234

COURSES OFFERED

B. Com General | B. Com Computer Applications

All the students are advised to get their mobile phone linked with AADHAAR. They are also advised to apply for Caste Certificate and Income Certificate

Scholarship and Bus Pass as per TS Government Rules | Best Qualified Faculty | Well Equipped Computer Lab & Library
Nominal Fee | Very Long Run NCC and NSS Wings | Encouragement for Sports and Games

VIJAYANAGAR JUNIOR COLLEGE

(Govt. Aided) (Recognized by B.I.E., Government of Telangana) (Estd: 1984)

Sponsored by Vijayanagar Vidya Samithi

Vijayanagar Colony, Hyderabad - 57. Tel: 040-23342927/040-23340129 and 040-35864861

COURSES OFFERED : Intermediate (MPC, MEC and CEC)

Prof. G. GOPAL REDDY
President
Vijayanagar Vidya Samithi

Scholarship and Bus Pass as per TS Government Rules
Close Supervision and Nominal Fee
Best Qualified Faculty and Well Equipped Library

Sri M. RAJAMAHENDER REDDY
Secretary
Vijayanagar Vidya Samithi

VNCC & VNJC - THE RIGHT CHOICE FOR A BRIGHT CAREER

NEHA JEWELLERS

916 Hall marked Gold & Certified Daimond Jewellery



శ్రీ పరాభవ నామ
సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు

D. NAGASEKHAR GUPTA
9848982127

#1-8-702/35, Windsor Plaza,
Veg-Market, Nallakunta, Hyderabad-44,
Phone : 8330942127 email : sekhardn@yahoo.com

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.80/-



వెల : ₹.135/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.135/-

వెల : ₹.800/900 : 999/1200



వెల : ₹.250/-

వెల : ₹.150/-

వెల : ₹.99/-



వెల:₹.999/- సెట్



వెల:₹.450/-



వెల :₹.699/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 22

33 సంవత్సరాలుగా
విలువలలో, విధానాలలో సనాతనం !
విద్యా బోధనలో, విజ్ఞానంలో అధునాతనం !!

ఈ వైవిధ్యభరిత సమ్మేళనం
ఒక్క 'కేశవరెడ్డి' లోనే సాధ్యం !

Estd. 1993

కేశవరెడ్డి విద్యాసంస్థలు

డే, సెమి రెసిడెన్షియల్ & రెసిడెన్షియల్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

యన్.కేశవ రెడ్డి
వ్యవస్థాపక అధ్యక్షులు

ట్రెడిషన్ + టెక్నాలజీ కోసం ఒకే ఒక ఆప్షన్ 'కేశవరెడ్డి'

'కేశవరెడ్డి' లో తప్ప ఇంకెక్కడా కనిపించని అపురూప విద్యాదృశ్యం !!

పందల ఎకరాలలో సువిశాల స్కూల్ క్యాంపస్‌లు

అత్యున్నత విద్యా ప్రమాణాలు

కంప్లీట్ ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్

పటిష్టమైన IIT, మెడిసిన్ ఫౌండేషన్

ప్రీప్రైమరీ, ప్రైమరీ చిన్నారుల కోసం 'టెండర్ స్ట్రెల్ఫ్'

SSC-25 లో 598, 597 లాంటి మార్కులతో టాప్ 10 లో 44 మంది విద్యార్థులు

స్టేట్ బెస్ట్ రెసిడెన్షియల్ సిస్టం

తెలుగు రాష్ట్రాలలో 30 అద్భుతమైన స్కూల్ క్యాంపస్‌లు

ఆంధ్రప్రదేశ్ : కర్నూలు : వెంకటరమణ కాలని - 9100032842, 9000978699, సంకల్‌బాగ్ - 9618605123, చిత్తారి స్ట్రీట్ - 9100032810, మేడమ్ స్ట్రీట్ - 9849590406, ఓల్డ్ కృష్ణానగర్ - 9652709444, న్యూ కృష్ణానగర్ - 9652709666, శ్రీ లక్ష్మీనగర్ - 9100032806.
నంద్యాల : బాలాజీ కాంప్లెక్స్ - 9959234449, టెక్కె - 7893790606, పాణ్యం - 9000202999.
అనంతపురం : మారుతినగర్ - 7702999049, సాయినగర్ - 9989850099, వడియం పేట - 9618573444.
తిరుపతి : మామండూరు - 7893070222, యం.ఆర్.పల్లి - 7893688823, జయానగర్ - 9618619345, చంద్రగిరి - 7893977723.
చిత్తూరు : న్యూ బాలాజీ కాలనీ - 9100032807, మురుగాని పల్లి - 9100032808. అన్నమయ్య : మదనపల్లి - 7893079444.
కడప : చెమ్ముమియా పేట - 9100766688. ప్రొద్దుటూరు : వై.యం.ఆర్. కాలనీ - 9618514234. రాజమండ్రి : ధవళేశ్వరం - 7893098883.
శ్రీకాకుళం : ఎచ్చెర్ల - 9618994345, అరసవల్లి - 7893092111, అంపోలు - 9701344952.
తెలంగాణ : హైదరాబాద్ : బాచుపల్లి - 9100032844. మహబూబ్‌నగర్ : రాజాపూర్ - 9618605345.
వికారాబాద్ : మన్నెగూడ - 7893074111. సంగారెడ్డి : కంది - 9100032843.

అడ్మిషన్ల వివరాలకు - 91003 30121, 91000 65505

www.keshavareddy.edu.in